


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:62:- బుధవారం 15 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు18:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



### విశాఖలో గూగుల్ డాటా సెంటర్

# దేశానికే తలమానికం



**ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు**

**విశాఖను ఐటీ హబ్‌గా చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు**

**గూగుల్ పెట్టుబడుల వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర**

**ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్యం, వ్యసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు**

**గూగుల్ ఇన్వెస్టిమెంట్‌పై శుభాకాంక్షలు తెలిపిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు**

**అమరావతి (మనసులో మాట), అక్టోబరు 14:** నవ్యాంధ్ర ప్రదేశ్‌లో గూగుల్ క్లౌడ్‌తో సాంకేతిక రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడితో, 2 లక్షల మంది యువ తకు ఉపాధి అవకాశాలు కల్పించబోతోంది, ఇది కేవలం పెట్టుబడి కాదు, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఫలితంగా ఈ అద్భుతమైన గ్లోబల్ పెట్టుబడి సాధ్యమైందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 12 నెలల నిరంతర శ్రమ, జాతీయ విధానాల్లో మార్పులు చేర్పించి రాష్ట్రానికి ఈ అవకాశాన్ని తీసుకురావడం ఐటీ మంత్రిగా లోకేష్ నాయకత్వం, సమర్ధతకు నిదర్శనం. అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద, దేశంలో తొలి ఏఐ హబ్ విశాఖలో స్థాపన ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ టెక్ మ్యాప్‌పై నిలబెట్టబోతోంది. విశాఖలో ఏర్పడబోయే సబ్ సీ కేబుల్

మిగతా 2

# ప్రొటోకాల్ పేరుతో కలెక్షన్!




**పాలకుల పర్యటనలకు ఖర్చు పెట్టేదెవరు ?**

**ప్రోటోకాల్ అవసరాలకు నామమాత్రపు నిధులు**

**ప్రజా ప్రతినిధుల బహిరంగ సభలు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు ఖర్చుభారం తడిపి మోపెడు**

**ఖర్చును సర్దుబాటు చేసేందుకు కలెక్షన్లు చేస్తున్న ప్రభుత్వ అధికారులు!**

**- ఆదేశాలిచ్చేందుకే పరిమితమైన జిల్లా అధికారులు**

ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయింపు జరుపుతుంది. అయితే అన్నిటికంటే కీలకమైన ప్రోటోకాల్ అవసరాలకు ఏటా ఎంత నిధులు కేటాయిస్తున్నదీ పాలకులు ఎన్నడూ వెల్లడించలేదు. దాంతో ప్రజాప్రతినిధుల బహిరంగ సభలు, శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాల ఖర్చు తడిపి మోపెడు అవుతున్నా పట్టించుకొనే నాథుడే లేడు. వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతికి "ప్రోటోకాల్ ఖర్చు" ప్రధాన కారణమవుతుంది. రాష్ట్రంలోని లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీలు ఎమ్.ఎల్.ఏలు,ఎమ్.ఎల్.సి.లు, జిల్లాలో మంత్రులు, ముఖ్యమంత్రి జరిపే పర్యటనలు, వివిధ పథకాలకు ప్రారంభోత్సవాలు ,శంఖుస్థాపనలు దరిమిలా జరిగే బహిరంగ సభలకు ఖర్చు లక్షల్లో ఉంటున్నది. శిలఫలకాల తయారీ, బహిరంగ సభలకు వేదిక ఏర్పాటు, జనసమీకరణ, పోలీసు, బందోబస్తు, రాకపోకలకు కార్లు, పూలదండలు, భోజనాలు, విశ్రాంతి తీసుకునేందుకు ఖరీదైన హెటళ్ళలో సూట్ రూమ్ లు వంటి ఏర్పాట్లు చేయడానికి ఖర్చు ఎవరు పెడుతున్నారనేది అనేది ఎవరూ బయటకు చెప్పకోలేకపోతున్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, అపశృతులు జరగకుండా,వివిపీలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయండంటూ జిల్లా అధికారులు సంబంధిత శాఖలకు అదేశాలు ఇవ్వడం మేరకే పరిమితం

**అమరావతి ప్రధాన ప్రతినిధి (మన సులో మాట) :** అమరావతి నుంచి తరచుగా విశాఖపట్టణం, తిరుపతి, విజయ వాడ, గుంటూరు వంటి నగరాలకు ప్రము ఖులు, ఏదో ఒక శాఖ మం త్రి, లేదా ఉన్నతాధికారి వారి వెంట దిగువస్థాయి అధికా రులు, సిబ్బంది, భద్రతా సిబ్బంది వస్తుంటారు. ఉత్తరాంధ్రలోని మిగిలిన జిల్లాల్లో పర్యటిం చేందుకు వచ్చే వారు కూడా విశాఖ లోనే ఉంటున్నారు. మంత్రులు, ఉన్నతాధికారుల పర్యటనల కో సం ప్రోటోకాల్ ఖర్చుల కింద ప్రభుత్వం నిధులు కేటాయి స్తుంది. అయితే అవి ఏ మూల కూ సరిపోవు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా ఒకసారి ముఖ్య మంత్రి వచ్చి వెడితే ఏర్పాట్లుకు పాతిక లక్షల రూపా యలకు పైగా ఖర్చు

మిగతా 2

### ప్రొటోకాల్ కు ప్రత్యేక బడ్జెట్ అవసరం

ప్రోటోకాల్ నిమిత్తం జిల్లాలకు ప్రభుత్వం ఎంత నిధులు కేటాయిస్తున్నదనేది స్పష్టం కానప్పటికీ ఒక ఏడాది కాలానికి ఇచ్చే నిధులు కనీసం ఒక నెలకు కూడా సరిపోవటం లేదని ప్రోటోకాల్ ఇన్చార్జ్ అధికారులు అంటున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తమ స్వీయ అవసరాలకంటే జిల్లా అధికారులు ఇచ్చే ప్రోటోకాల్ ఇండెంట్లు కోసమే ఎక్కువగా అనధికారిక కలెక్షనులు చేస్తున్న దాఖలాలు ఎక్కువగా ఉన్నాయి. జిల్లాల్లో వి.ఐ.పి.ల పర్యటనలు, ఇతర ప్రోటోకాల్ అవసరాలకు ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో తగినన్ని నిధులు అధికారికంగా కేటాయింపులు జరిపితే తప్పా, వివిధ ప్రభుత్వ శాఖల్లో అనధికారిక కలెక్షన్లు బెడద తగ్గదు. ప్రోటోకాల్ ఖర్చులు కోసం అంటూ వివిధ ప్రభుత్వ శాఖల్లో కొనసాగుతున్న కలక్షన్ల గురించి తెలిసినా, జిల్లా కలెక్టరులు సైతం ఎటువంటి క్రమ శిక్షణా చర్యలు తీసుకోలేని దుస్తితిలో వున్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు ప్రోటోకాల్ ఖర్చు ఒక ప్రధాన ప్రేరకంగా కొనసాగుతుంది.

(ప్రోటోకాల్ ఖర్చులో విశాఖ టాప్... రేపటి భాగంలో)

# మల్లోజుల సరెండర్

- ముగిసిన మావోయిస్టు పార్టీ ఉద్యమ ప్రస్థానం
- మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగుబాటు
- తనతో సహా మరో 60 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు
- ఆయుధాలు అప్పగింత

అధికారికంగా ధ్రువీకరించిన ఆ రాష్ట్ర అధికారవర్గాలు

- వేణుగోపాల్ తలపై అన్ని రాష్ట్రాలు కలిపి రూ.6 కోట్ల వరకు రివార్డు
- విద్యార్థి దశలోనే ఆర్ఎస్‌యూలో చేరిక
- పెద్దపల్లి నుంచి గడ్చిరౌలి వరకు ప్రస్థానం



**గడ్చిరోలి/హైదరాబాద్,(మనసులో మాట), అక్టోబరు 14:** మావోయిస్టు పా ర్టీ పొలిట్‌బ్యూరో సభ్యు డు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను మహారాష్ట్రలోని గడ్చిరో లిలో 60 మంది మావోయిస్టు పార్టీ సభ్యులతో కలిసి మంగళవారం ఆయుధాలు అప్పగించి అక్కడి పోలీసుల ఎదుట లొంగిపోయారు. వేణుగోపాల్‌పై అన్ని రాష్ట్రాలు కలిపి రూ.6 కోట్ల వరకు రివార్డు ఉంది. వారి లొంగిబాటును ఇప్ప టికే ఆ రాష్ట్ర అధికార వర్గాలు ధ్రువీకరించాయి

మిగతా 2

### కదులుతున్న

# బస్సులో అగ్నికీలలు

**20 మంది ప్రయాణికుల సజీవ దహనం**

**పలువురికి తీవ్రగాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

**రాజస్థాన్‌లోని థాయ్యత్‌లో ఘటన**

**బస్సు ఇంజిన్‌లో మంటలు చేలరేగి ప్రమాదం**




2

### విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుపై

# ప్రధాని మోదీ హర్షం

**గూగుల్ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తోంది:**



**న్యూఢిల్లీ,(మనసులో మాట), అక్టోబరు 14:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు పట్ల ప్రధాని నరేంద్ర మోదీన్నారు. ప్రజలందరికీ ఏఐ అందుబాటులోకి వస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుందని

మిగతా 2

### శ్రీశైలం రహదారి

# రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు

**ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

**శ్రీశైలం వచ్చే భక్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసిన కలెక్టర్, ఎస్పీ**





### గ్రామీణ ముఖచిత్రం మారేలా

# పల్లె పండగ 2.0

**పల్లెల్లో పట్టణ స్థాయి అభివృద్ధికి బాటలు వేసేలా ప్రణాళికలు**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**అమరావతి (మనసులో మాట), అక్టోబరు 14:** పల్లె పండగ విజయం తాలూకు స్ఫూర్తిని కొనసాగించేలా.., ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖ చిత్రం సంపూర్ణంగా మారే లా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉం డాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులకు దిశానిర్దేశం

మిగతా 2

మత్స్యకారుల బోట్లకు

**రూ. 72 లక్షల పరిహారం**

ఉప్పాడ మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



2

### ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్

# ఏఐ హబ్ కీలకపాత్ర

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యుత్తమ ప్రాజెక్టు**

**కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ముందున్నాం**

**కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు**

**-విశాఖ గూగుల్ ఏఐ హబ్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి లోకేష్**

**న్యూఢిల్లీ (మనసులో మాట), అక్టోబరు 14:** విశాఖ ఏఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్ కే కాదు... యావత్ భారతదేశానికి చరిత్రాత్మకమైంది. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోంది. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించడం గర్వకారణంగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. న్యూ డిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హెూటల్ లో విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం -% గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో ఏర్పాటు

మిగతా 2



DR.K.ATCHUTA RAO
MANAGING DIRECTOR

KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్‌లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

# ప్రోటోకాల్ పేరుతో కలెక్షన్లు !

మొదటి పేజీ తరువాయి

అవు తుంది. ఇక జిల్లా మంత్రులు, ఎంపీలు ,ఎమ్.ఎల్.ఏలు. చేసే హంగామాలు, ఆర్భాటం అందరికీ తెలిసిందే. ప్రోటోకాల్తో పాటు భద్రతా నిబంధనలు ప్రకారం బహిరంగ సభ వేదిక, బారికేడ్లు నిర్మాణ బాధ్యతను ఆర్ అండ్ బి శాఖ చేపడు తుంది. దాంతో ఈ పనులకు ఆ శాఖకు చెందిన సీనియర్ కాంట్రాక్టర్ అప్పగిస్తు న్నారు. సదరు ఖర్చును ఏదో ఒక వర్కులో అడ్జెస్ట్ చేస్తామంటూ ఆ శాఖ అధికారులు ముందే హామీ ఇచ్చి పని పూర్తి చేయిస్తున్నారు. అదే విధంగా రవాణా, భోజనాలు, ఇతర ఖర్చు లను సాంఘిక సంక్షేమ, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, డి.ఆర్. డి.ఎ. వంటి పరోక్ష ఆధాయ మార్గాలు గల ప్రభుత్వ శాఖలకు అప్పగిస్తున్నారు. దాంతో ఆయా శాఖల అధికారులు ప్రోటోకాల్ ఖర్చులుకోసం అంటూ ప్రతీనెలా జిల్లా వ్యాప్తంగా క్రింది స్థాయి సిబ్బంది, ఉద్యోగుల నుంచి వసూళ్ళు చేస్తూ ఖర్చును సర్దుబాటు చేయవలసి వస్తుంది. ప్రోటోకాల్ ఖర్చువున్నా లేక పోయినా ప్రతీనెలా కొన్ని శాఖల్లో నిర్బంధ వసూళ్ళు కూడా జరుగుతున్నాయంటూ ఆయా శాఖల క్రింది స్థాయి ఉద్యోగులు వాపోతున్నారు. ఏ శాఖ కార్యక్రమానికి ముఖ్యమంతి లేదా మంత్రులు లేదా ఎమ్.ఎల్.సి.లు హాజరవుతారో ఆయా శాఖ అధికారులే అధిక శాతం ఖర్చును భరించవలసి వస్తుంది. మిగతా ఖర్చును జిల్లా అధికారులు వివిధ శాఖలకు అప్పగిస్తున్నారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులు వెంట వచ్చే కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అధికారులు, రాజకీయ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులకు కూడా రవాణా, భోజన, వసతి ఖర్చులకు కూడా భారీ స్థాయిలో నిధులు అవసరమవుతున్నాయని విఐపీల పర్యటనలకు ఏర్పాట్లును పర్యవేక్షించే అధికారులు వాపోతున్నారు. ముఖ్య మంత్రి పర్యటనకు అయితే నాలుగైదు రోజుల ముందునుంచే వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ఏర్పాట్లలో తలమునకలవుతున్నారు. కార్యక్రమం జరిగే నాటి ఖర్చుకంటే ముందస్తు ఏర్పాట్లుకయ్యే ఖర్చుకూడా భారీగా వుంటున్నది. జిల్లాల పర్యటనలకు వచ్చే పాలకులకు విమాన, రైలు ప్రయాణ ఖర్చుల భారాన్నీ కూడా వివిధ శాఖల అధికారులు భరించవలసి వస్తున్నది. ప్రభుత్వ పరంగా వివిధ శాఖలకు పథకాల అమలుకు నిధులు సక్రమంగా మంజూరు అయితే ప్రోటోకాల్ ఖర్చును ఏదోక విధంగా భరించవచ్చునని, ప్రస్తుతం సాధారణ నిధులు కేటాయింపు.

# విశాఖలో గూగుల్ డాటా సెంటర్ దేశానికే తలమానికం

మొదటి పేజీ తరువాయి

నెట్వర్క్ అంతర్జాతీయ కనెక్టివిటీకి నూతన గమ్యం! వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలపై దీని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దారితీయబోతోంది. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ వచ్చినప్పుడు దేశం టెక్ హబ్గా మారినట్లే, విశాఖలో గూగుల్ క్లౌడ్ రాకతో ఆంధ్రప్రదేశ్ భారత టెక్నాలజీ శక్తి కేంద్రంగా నిలవబోతుంది. ఇది కేవలం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశానికి గర్వకారణమైన మైలురాయి. ప్రపంచం నేడు "సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం" వైపు చూడటానికి ఇదే కారణం. ఈ చారిత్రాత్మక అడుగు.. భవిష్యత్ తరాలకు ఆశ, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం నింపే

డిజిటల్ ఆంధ్రప్రదేశ్ వైపు తొలి అడుగు.

ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా...దేశ ఐటీ చరిత్రలోనే ఇదొక పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్తో మారిందని....నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించి...నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారుఏఐ డాటా సెంటర్తో విద్య, వైద్య, వ్యవసాయంలో కీలక మార్పులఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి సంస్థల రాకతో కలిగే మేలును ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. సామాన్యులకు సైతం డేటా సెంటర్ ప్రయోజనాలేంటో తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. '30 ఏళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించినప్పుడు నాడు సమాజంలో ఆ రంగంపై ఇంత అవగాహన, చర్చ, పోటీ లేదు. కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉన్న అవకాశాలను నాడు ఊహించి ప్రణాళికలు అమలు చేశాం. దీనికోసం అనేక విమర్శలను కూడా ఎదుర్కొన్నాం. నాడు ముఖ్యమంత్రులు కంపెనీల కోసం విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందర్భాలు లేవు. అయితే విదేశాల్లో తిరిగి, దావోస్ పెట్టుబడుల సదస్సులకు వెళ్లి పరిశ్రమలు తెచ్చేందుకు పయత్నాలు చేశాం. అనేక ప్రయత్నాలతోనే హైదరాబాద్కు మైక్రోసాఫ్ట్ సహా అనేక కంపెనీలను తెచ్చి ఐటీకి పునాది వేశాం. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేసింది. అనేక కంపెనీలు రావడానికి నాడు మైక్రోసాఫ్ట్ కారణం అయ్యింది. నేడు విశాఖకు వస్తున్న గూగుల్ ఏఐ డాటా సెంటర్ పెట్టుబడి కూడా అంతే ప్రభావాన్ని చూపుతుంది. విశాఖను ఐటీ హబ్గా చేసేందుకు మనం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుపై ప్రధానిమోదీహర్షం

మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోదీ తెలిపారు. గ్లోబల్ టెక్నాలజీ లీడర్ గా భారత్ స్థానం మరింత సుస్థిరమని స్పష్టం చేశారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ పోస్టుపై ప్రధాని మోదీ స్పందించారు.విశాఖపట్నంలో కంపెనీ మొట్టమొదటి గూగుల్ ఏఐ హబ్ గురించి వివరాలను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మంగళవారం పంచుకున్నారు. ఈ ప్రాజెక్టు గురించి తాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో చర్చించానని, ఇది ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో, భారత్ అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఎలా సహాయపడుతుందో హైలైట్ చేశానని పిచాయ్ చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్, భారతదేశానికి అతిపెద్ద సాంకేతిక మైలురాళ్లలో ఒకటి నిలుస్తోందని

గూగుల్ సీఈఓ పేర్కొన్నారు. విశాఖపట్నంలో రూ. 87,520 కోట్ల 15 బిలియన్లు) పెట్టుబడితో ప్రపంచ స్థాయి ఏఐ-ఆధారిత డేటా సెంటర్ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం న్యూఢిల్లీలో గూగుల్తో ఒప్పందంపై సంతకం చేసింది.

# ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర

మొదటి పేజీ తరువాయి

కానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్ కు సేవలు అందించడం మాత్రమే కాదు... ప్రపంచ వేదికపై భారత్ కీలక పాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. డేటా ఇంధనం అయితే, డేటా సెంటర్లు రిఫైనరీల లాంటివి. 12 నెలల్లో పూర్తవుతుందనకున్న ఏఐ హబ్ ఎంఓయూ ఒక నెల ఆలస్యమైంది. ఇది ఒక ఉత్సాహభరితమైన ప్రయాణం. ఈ మజిలీలో ఎందరో కనిపించని హీరోలు ఉన్నారు. గూగుల్ ఉన్నతాధికారులు వికాస్ కోలే, అలెక్స్, ఆశిష్ తదితరులంతా ఇందుకోసం ఎంతో కృషి చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల విజనరీ లీడర్ షిప్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది. సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్ ఈ ప్రాజెక్టు రప్పించడానికి అద్భుతమైన సహకారం అందించారు. అందరి సమష్టి కృషితో భారత దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టు ఆవిష్కృత మైంది. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, కృత్రిమ మేధస్సును (ఏఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. గతంలో ఐటీ విప్లవం వల్ల భారత్ లాభపడింది. వై2కే విప్లవం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల రూపురేఖలు మార్చింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏఐ)తో కొత్త తరం నగరాలు అభివృద్ధి చెందబోతున్నాయి. అందుకే విద్యకు అంతటి ప్రాధాన్యమైన పాత్ర ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయన్ని గ్రహించారు. అందుకే విద్య, ఐటీని ఒకే మంత్రిత్వ శాఖ కిందకు తెచ్చి, ఆ బాధ్యతలను నాకు అప్పగించారు. ఈ రెండు రంగాల్లో క్షేత్ర స్థాయి అత్యుత్తమ ఫలితాలను తేవడమే నా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీ). దీని ద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త అన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన నినాదానికి కార్యరూపం ఇవ్వడమే మా ధ్యేయం. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేస్తుంది. అటువంటి నిర్ణయం భారతదేశం, ప్రపంచానికి కూడా నమూనాగా మారుతుంది. మా లక్ష్యాలను అధిగమించేందుకు గూగుల్ మార్గదర్శకత్వం వహించి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. విశాఖ ఏఐ హబ్ మన యువతను తర్వాత తరం సాంకేతిక విప్లవానికి సిద్ధం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మేం ఎల్లప్పుడూ ముందుంటాం, ఇప్పుడు మేం అదే చేస్తున్నాం. ఈ సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పుడు 13 నెలల్లో మేము సాధించింది, వచ్చేసారి 12 నెలల్లోనే సాధిస్తాం. ఇది ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని మంత్రి నారా లోకేష్ అన్నారు

# గ్రామీణ ముఖచిత్రం మారేలా పల్లె పండగ 2.0

మొదటి పేజీ తరువాయి

చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఒ.ఎస్.డి. వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ బాలు నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల బోట్లకు రూ. 72 లక్షల పరిహారం

అమరావతి **(మనసులో మాట), అక్టోబరు 14:**

ఉప్పాడ హార్బర్ వద్ద దెబ్బ తిన్న మత్స్యకారుల బోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 72 లక్షల పరిహారం మంజూరు చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఐ అండ్ ఐ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి కాకినాడ పర్యటన సందర్భంగా ఉప్పాడ హార్బర్ డిజైన్ లోపం కారణంగా తమ బోట్లు దెబ్బ తిన్న విషయాన్ని మత్స్యకారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. విహంగ వీక్షణం ద్వారా హార్బర్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన పవన్ కళ్యాణ్, బోట్లు నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి చొరవతో ఉప్పాడ హార్బర్ లో దెబ్బ తిన్న మత్స్యకారుల బోట్లకు రూ. 72 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కదులుతున్న బస్సులో అగ్నికీలలు

జైపూర్, అక్టోబర్ 14: కదులుతున్న బస్సులో అగ్ని ప్రమాదం సంభవించి, మంటలు వ్యాపించి 20 మంది సజీవ దహనమయ్యారు. పలువురు అగ్ని కీలల్లో చిక్కుకుని క్షతగాత్రులయ్యారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. ఈ ఘటన రాజస్థాన్లోని జైసల్మేర్లో మంగళవారం చోటుచేసుకున్నది. జైసల్మేర్ మంగళవారం నుంచి జోధ్పూర్కు 57 మంది ప్రయాణికులతో ఓ ప్రైవేటు బస్సు బయల్దేరిందిబస్సు మార్గంమధ్యలోని థాయ్యత్ గ్రామం గుండా వెళ్తుండగా బస్సు ఇంజిన్లో మంటలు చెలరేగాయి. దీంతో బస్సులో మంటలు ఎగసిపడ్డాయి. క్రమంగా బస్సు మొత్తం వ్యాపించాయి. మంటల్లో 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. కొందరు క్షతగాత్రులయ్యారు. మరికొందరు ప్రయాణికులు తమ ప్రాణాల్ని కాపాడుకునేందుకు బస్సు నుంచి బయటకు దూకారు. వారు కూడా గాయలపాలయ్యారబస్సు ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. సమీప ఆసుపత్రులకు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు జైసల్మేర్ కలెక్టర్ ప్రతాప్సింగ్ తోటి సిబ్బందితో కలసి ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపడుతున్నారు. బస్సు యాజమాన్యం నిర్వహణలో లోపం ఉందా? మంటలు చెలరేగానికి గల కారణాలేంటి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్లాల్ విచారం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు

నంద్యాల, అక్టోబర్ 14 (మనసులో మాట) :

ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# మల్లోజుల సరెండర్

మొదటి పేజీ తరువాయి

మావోయిస్టు పార్టీకి ఈ పరిణా మం పెద్ద ఎదురుదెబ్బ. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించేందుకు బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరోమార్గం లేదంటూ వేణుగోపాల్ గత నెలలో అభ య్ పేరిట లేఖ రాయడం కలకలం రేపిం ది. ఆయుధాలు వదిలేసి శాంతి చర్చలకు వెళ్లాలని అభయ్ రాసిన లేఖను పార్టీ అగ్రనేతలు హిడ్మా, దేవ్జీ వ్యతిరేకించారు. అందుకు ప్రతిగా వేణుగోపాల్ 22 పేజీల సుదీర్ఘ లేఖను ఈ మధ్యే విడుదల చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారిం ది. 1956 మే 10వ తేదీన పెద్దపల్లిలో వేణుగోపాల్ జన్మించారుతల్లిదండ్రులు మల్లోజుల వెంకటయ్య మధురమ్మ దంపతులు. వారికి కోటేశ్వరరావు, అంజన్న, వేణుగోపాల్రావు కుమారులు. 1977లో జగిత్యాల జైత్రయాత్ర ఒరవడిలో కోటేశ్వరరావు ఉద్య మంలోకి వచ్చారు. అన్నను ఆదర్శంగా తీసుకుని వేణుగోపాల్ కూడా ఉద్యమంలోకి ప్రవేశించారు. మరో సోదరుడు అంజన్న ఇప్పటికీ పౌరోహిత్యం చేసుకుంటున్నారు.ఉద్యమ ప్రస్థానం.వేణుగోపాల్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ చదువుతున్న సమయంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్యూ) ఆయన్ను ఆకర్షించింది. ఆ స్ఫూర్తి తో ఆయన పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ)లో చేరారు. 1981లో ఏటూరునాగారం దళ సభ్యుడిగా ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1982లో మహదేవపూర్ పోలీ సులు మల్లోజులను అరెస్టు చేశారు. 1983 లో విడుదలయ్యారు. మళ్లీ ఆయన తిరిగి దళంలోకి వెళ్లారు1993లో డీకేఎస్ఆర్సీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో పొలిట్ బ్యూరో మెంబర్గా ఎదిగారు. తర్వాత మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీ కమాండర్గా బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిణ భారతంలోని పశ్చిమ కనుమల్లో మావోయిస్టు పార్టీ గెరిల్లా జోన్ నెలకొల్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 2010లో మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి చెరుకూరి రాజ్కుమార్ (అజాద్) మరణం తర్వాత వేణుగోపాల్ ఆ బాధ్యతలు తీసుకున్నారుపార్టీ ప్రచురణ విభాగం ఆయన కీలక బాధ్యతలు పోషించారు. ఇదే ఏడాది దంతెవాడలో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను మావోయిస్టులు మట్టుపెట్టడం వెనుక మాస్టర్ బ్రెయిన్ వేణుగోపాల్దేనని ఇప్పటికీ పోలీస్వర్గాలు భావిస్తాయి. ప్రస్తుతం వేణుగోపాల్ వయస్సు 69 సంవత్సరాలు. ఆపరేషన్స్ వ్యూహకర్త, పార్టీ సిద్ధాంతకర్త పోలీసులకు లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి సిద్ధాంతపరమైన, సైనికపరమైన, కమ్యూనికేషన్ పరంగా తీరని నష్టంగా ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నా యిపార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత కూడా వేణుగోపాల్ తన మార్గమే సరైందని నిరూపించుకుంటూ పోలీసుల ఎదుట లొంగిపోవడం మిగిలిన పార్టీలో క్యాడర్కూ హెచ్చరిక పంపినట్లయింది. వేణుగోపాల్ లొంగుబాటు తర్వాత ఇక మావోయిస్టు పార్టీ ఉద్యమం ఏ దిశగా పయనిస్తోందనే చర్చ దేశవ్యాప్తంగా మొదలైందిఅమిత్షా ప్రకటనతో మారిన పరిణామాల'ఆపరేషన్ కగార్'పై ఈ ఏడాది జూన్ 22న కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది మార్చి 31లోపే భారత మావోయిస్టు విముక్త భారత్ అవతుందని ప్రకటించారు. ఛత్తీస్గఢ్లోని రాజధాని రాయపూర్లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ కు శంకుస్థాపన చేసి ఈ వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో మావోయిస్టు పార్టీతో చర్చలు ఉండవని తేల్చిచెప్పారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి వస్తే స్వాగతిస్తామని స్పష్టం చేశారుతర్వాత కొన్నాళ్లకు ఛత్తీస్గఢ్లోని అబుజ్మాడ్ అడవుల్లో జరిగిన 50 గంటల ఆపరేషన్లో పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా దాదాపు 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆపరేషన్ కగార్లో భాగంగా ఇప్పటివరకు 264 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ తన లేఖ ద్వారా ఆయుధాల తాత్కాలిక విరమణ ప్రతిపాదన తీసుకొచ్చినట్లు దేశవ్యాప్తంగా చర్చ జరిగింది.

జీవిత భాగస్వామిగా తారక్క

వేణుగోపాల్కు 90వ దశకం ఆరంభంలో తారక్క పరిచయమైంది. ఆమె స్వస్థలం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా. అమె అసలు పేరు సిడాం విమలచంద్ర అలియాస్ తారక్క అలియాస్ వత్సల. 1986 నుంచి ఆమె నక్సల్స్ ఉద్యమంలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే వేణుగోపాల్, తారక్కకు పార్టీపరమైన వివాహం జరిగింది. తారక్క సుమారు 38 ఏళ్ల పాటు పార్టీలో పనిచేశారు. సుమారు 35 ఎన్కౌంటర్ల నుంచి తప్పించుకున్నారుఆమె గడ్చిరోలి జిల్లా అహేరి మెంబర్గా, పెరిమెలి, భామ్రఘడ్ ఏరియా కమాండర్గా, ఏరియా కమిటీ సెక్రటరీగా, సౌత్ గడ్చిరోలి డివిజన్ కమిటీ సభ్యురాలిగా పార్టీలో సేవలందించారు. ఆమె గడ్చిరోలి రీజియన్లో మోస్ట్ వాంటెడ్ నక్సల్స్ లిస్టులో ఉన్నారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్గా బాధ్యతలు నిర్వహిస్తూ 2024 డిసెంబర్ 31న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారఆమెపై పలు రాష్ట్రాల్లోని పోలీస్స్టేషన్లలో దాదాపు 170 కేసులు ఉన్నాయి. ఆమెపై రూ.కోటికి పైగా రివార్డు ఉంది. లొంగిపోయిన వారిలో ఆమెతోపాటు ఎనిమిది మంది మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పునరావాస పథకాలు అందాయి. భార్య పోలీసుల ఎదుట లొంగిపోయినప్పటికీ వేణుగోపాల్ మాత్రం మావోయిస్టు పార్టీలోనే కొనసాగారుకిషన్జీ ఈయన సోదరుడే2010 ప్రాంతంలో పశ్చిమ బెంగాల్లో'ఆపరేషన్ గ్రీన్ హంట్'కు వ్యతిరేకంగా జరిగిన 'లాల్గర్' ఉద్యమ నాయకుడిగా మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్జీ వ్యవహరించారు. ఈయన 2011 నవంబర్ 24న జరిగిన ఎన్కౌంటర్లో మృతిచెందాడు. కోటేశ్వరరావు 1970 చివరలో కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో, మావోయిస్టు భావజాలంతో సంబంధం ఉన్న రాడికల్ స్టూడెంట్స్ యూనియన్లో చేరారు. అప్పటి నుంచి ఆయన అండర్ గ్రౌండ్లోకి వెళ్లిపోయారుముప్పాల లక్ష్మణరావుతో సమకాలికుడిగా ఉద్యమంలో పనిచేశారు. సుమారు 50 ఏళు ,,గా మావోయిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 1977 ప్రాంతంలో పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యదర్శిగా ప్రహ్లాద పేరుతో కిషన్ జీ పనిచేశారు. 1977లో జగిత్యాల జైత్రయాత్రలో భాగంగా అనేక బహిరంగ సభల్లో ప్రసంగించారు. 1980 నుంచి ఆదిలాబాద్, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉద్యమ వ్యాప్తికి కిషన్ జీ కృషి చేశారు. తర్వాత పార్టీ ఉద్యమం దండకారణ్యానికి పాకింది. అన్న కోటేశ్వరరావు స్ఫూర్తితోనే వేణుగోపాల్ పీపుల్స్వార్లో చేరారు.

**అమ్మా.. నీకు వందనం!**

**పార్టీ కోసం అన్నను, నన్ను కన్నావు..**

**తల్లి మరణం సందర్భంగా వేణుగోపాల్**

హృదయాలను కదిలించిన 'అమ్మా.. నీ అంత్యక్రియలకు రాలేనందుకు చింతిస్తున్నా.. పెద్దపల్లి పెద్దవ్వలేదని ఇప్పుడు మావోయిస్టు పార్టీ కన్నీరు పెడుతున్నది.. నీ మరణం నాకే కాదు యావత్ మావోస్టు పార్టీ కుటుంబసభ్యులకూ తీరని లోటు. నువ్వు మల్లోజుల కోటేశ్వరరావు, వేణుగోపాల్రావుని పార్టీ కోసం కన్నావు. మా జీవితాలను ప్రజలకు అంకితం చేశావుఅమ్మా.. అందుకు నీకు వందనం' అంటూ తల్లి మధురమ్మ కాలం చేసినప్పుడు వేణుగోపాల్ విడుదల చేసిన లేఖ నాడు హృదయాలను కదిలించింది. మధురమ్మ 2022 నవంబర్ 2న కన్నుమూశారు. మరణించే నాటికి ఆమె వయస్సు 96 ఏళ్లు. అలాగే తండ్రి మల్లోజుల వెంకటయ్య 1997లో కన్నుమూశారు. అప్పుడు కూడా కోటేశ్వరరావు, వేణుగోపాల్రావు కడసారిచూపు చూసేందుకు రాలేకపోయారబాబాయిని చూడాలి. మల్లోజుల అంజన్న కుమారుడు దిలీప్ శరబాబాయి వేణుగోపాల్ అడవి బాట్టిన కొంత కాలానికి నేను పుట్టాను. ఇప్పటివరకు నేను ఒక్కసారైనా బాబాయిని చూడలేదు. పెదనాన్న కిషన్జీ, బాబాయి వేణుగోపాల్ ఎంతో చదువుకున్నవారు. జ్ఞానవంతులు. వారు పీడిత ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. పెద్దనాన్న ఉద్యమంలో ప్రాణాలు సైతం అర్పించారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులు సాయుధ పోరాటానికి అనుకూలం కాదు కాలంతో పాటు అందరూ మారాలి. నానమ్మ మధురమ్మ చనిపోయే ముందు ఆయన్ను చూడాలనుకున్నది. కానీ, ఆ కోరిక తీరకుండానే కన్నుమూసింది. బాబాయి లొంగుబాటును మా కుటుంబం స్వాగతిస్తుంది. బాబాయిని ఇకనైనా చూస్తామనే ఆనందం మా కుటుంబంలో ఉంవేణుగోపాల్కు మారుపేర్లెన్నో వేణుగోపాల్కు మావోయిస్టు పార్టీలో భూపతి, సోను, మాస్టర్,అభయ్, లచ్చన్న, రుసి అనే మారుపేర్లున్నాయిఆయుధాలను పక్కన పెడతాం.. అభయ్ పేరిట లవేణుగోపాల్ కొద్దిరోజుల క్రితం అభయ్ పేరుతో విడుదల చేసిన 22 పేజీల లేఖ సంచలనం సృష్టించింది. పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఎన్కౌంటర్ తర్వా త మావోయిస్టు పార్టీ తాత్కాలికంగా ఆయుధాలను పక్కనపెట్టేందుకు సిద్ధంగా ఉందని, తాము శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని వేణుగోపాల్ తన లేఖలో పేర్కొన్నారు.

# చెరకు రైతులను కాపాడుకుంటాం

**చోడవరం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు ప్రయత్నిస్తాం**

**నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులు అడుగుతాం**

**చెరకు రైతులతో ఎమ్మెల్సీ నాగబాబు**

భీమిలి (మనసులో మాట), అక్టోబరు 14:

చెరుకు రైతులను కాపాడుకుంటామని, చోడవరం చక్కెర పరిశ్రమకు పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు కే నాగబాబు స్పష్టం చేశారు. మంగళవారం భీమిలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో చెరుకు రైతులతో ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడారు. ఇటీవల జరిగిన శాసన మండలి సమావేశాల్లో చెరకు రైతుల సమస్యలను ప్రస్తావించినందుకు గానూ ఎమ్మెల్సీ నాగబాబుకి చోడవరం రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెరుకు రైతులు తమ సమస్యలన్నింటినీ నాగబాబు దృష్టికి తీసుకువచ్చారు. గతంలో వేలాది ఎకరాల్లో పంటలు పండించి, లాభాలు పొందిన తాము నేడు పండించిన పంటకు ఆదాయం రాక, కనీసం పెట్టుబడికి పైసా లేకుండా అగమ్యగోచరంలో అల్లాడిపోతున్నామని రైతులు వాపోయారు. చెరుకు పంటకు తగిన గిట్టుబాటుధర లభించక అప్పుల పాలవుతున్నామని, చోడవరం చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తే వేలాది మంది రైతుల కడుపు నిండుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి చెరకు రైతులను ఆదుకోవాలని రైతులు కోరగా.. ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని హామీనిచ్చారు. అదే విధంగా నేషనల్ కో



ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) సంస్థ ద్వారా సహకార సంఘాలకు నిధులు అందించే విధంగా కృషి చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని తప్పని సరిగా సంబంధిత మంత్రిత్వ శాఖల దృష్టికి తీసుకు వెళ్తామని ఎమ్మెల్సీ కే నాగబాబు చెప్పారు. చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పీవీఎస్ఎన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ సందీప్, ఏఎంసీ చైర్మన్ అల్లం రామ అప్పారావు, రైతులు గంటా అప్పలనాయుడు, పీలా మహేష్, అదారి నాయుడు, అడపా నరసింహరావు, గుండు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరియాకు నోబెల్.. నార్వేలో దౌత్య కార్యాలయం మూసివేసిన వెనుజువెలా



కొరినా ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి ని వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదో దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎంపికపై భగ్గుమన్న వెనుజువెలా ) ప్రభుత్వం ప్రతీకార చర్యలు చేపట్టింది. అందులోభాగంగా నార్వేలోని తమ దౌత్య కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు వెనెజువెలా విదేశాంగ మంత్రిత్వశాఖ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. తమ దౌత్య కార్యకలాపాల అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరోవైపు.. జింబాబ్వే, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకునేందుకు గాను ఆస్ట్రేలియాలోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు పేర్కొంది. వెనెజువెలా ప్రభుత్వ నిర్ణయంపై నార్వే విదేశాంగ మంత్రిత్వశాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక విషయాల్లో తమ మధ్య విభేధాలు ఉన్నప్పటికీ.. వెనెజువెలాతో తాము చర్చలు కోరుకుంటున్నామని తెలిపింది. ఆ దిశగా పనిచేస్తుందని వివరించింది. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి ప్రకటించడం అనేది నార్వే ప్రభుత్వానికి చెందిన స్వతంత్ర నిర్ణయమని స్పష్టం చేసింది. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మచాదో. దేశ ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను ఆమెకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. వెనెజువెలాకు ప్రస్తుతం నికోలస్ మదురో అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, మదురో ఎన్నికను యూఎస్‌తో సహా పలు దేశాలు గుర్తించలేదు. మచాదోకు నోబెల్ ప్రకటించడంపై అక్కడి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. ఈ క్రమంలోనే దౌత్య కార్యాలయం మూసివేయడం గమనార్హం. ఇక, తనకు దక్కిన ఈ అవార్డును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితమిస్తున్నట్లు మచాదో పేర్కొన్నారు.

## గాజా శాంతి ప్రణాళిక.. ట్రంప్‌ను పొగిడిన బైడెన్



అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా రెండేళ్లు హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు స్వదేశానికి చేరుకున్నారుఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణకు చొరవ చూపిన ట్రంప్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు దక్కుతున్నాయి. చివరకు ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శించే మాజీ అధ్యక్షుడు జోబైడెన్ కూడా అభినందించారు. గాజా డీల్‌ను స్వాగతించారు. ఆ ఒప్పందం కుదిరేలా మార్గం సుగమం చేయడం సామాన్యమైన విషయం కాదని పేర్కొన్న ఆయన.. బందీల విడుదలపై హర్షం వ్యక్తంచేశారు. అమెరికాతో పాటు ఈ ప్రపంచం మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి మార్గంలో ఉందని బైడెన్ వ్యాఖ్యానించారు.మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ట్రంప్‌ను ప్రశంసించారు. "హమాస్ దాడితో మొదలైన ఘర్షణ వల్ల కలిగిన మానవ నష్టాన్ని చూడటం ఎంతగానో బాధించింది. ఇప్పుడు కాల్పుల విరమణ కుదరడం, 20 మంది బందీలు విడుదల కావడం, గాజాలోకి మానవతా సహాయం వెళ్తుండటం గొప్ప విషయం. ఒప్పందం కుదిరేవరకు చొరవ చూపిన ట్రంప్, ఆయన యంత్రాంగం, ఖతార్, వివిధ దేశాలకు ఈ క్రెడిట్ దక్కుతుంది" అని ప్రశంసించారు. ఈ పొగడ్తలపై అధ్యక్షుడు సంతోషం వ్యక్తంచేశారు. "ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారు" అని పేర్కొన్నారు.కాగా.. గాజా శాంతి ఒప్పందానికి అధికార ముద్ర పడింది. ప్రపంచ దేశాల నేతల సాక్షిగా ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. ఆ తరువాత ఈజిప్టు, ఖతార్, తుర్కియేల అధినేతలు సంతకాలు చేశారు. డజన్ల మంది వివిధ దేశాల అగ్ర నేతల సమక్షంలో ఈ సంతకాలు జరగడం విశేషం. ఈజిప్టులోని షర్మ్ ఎల్-షేక్‌లో ఈ కార్యక్రమం జరిగింది.

## అవేం పొగడ్తలు.. మాటలతో ట్రంప్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన పాక్ ప్రధాని




**పాక్ (మనసులో మాట) అక్టోబర్ 14:** ఇజ్రాయెల్-హమాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్- షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్లు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరికి తాను మాట్లాడాల్సింది ఏమీ లేదంటూ చేతులెత్తేసి.. ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ.. 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్- పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. 'భారత్- పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతో పాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్- పాక్ రెండూ అణ్వాస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదుఇందుకుగాను నోబెల్ శాంతి బహుమతి కి పాక్ ఆయన్ను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది ఎనిమిదవది' అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం అనంతరం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. షరీఫ్ ప్రశంసలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్.. ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ.. ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

## సంద్రంలోనూ అమెరికా-చైనా ట్రేడ్ వార్.. నౌకలపై ప్రత్యేక ఫీజులు

**అమెరికా(మనసులో మాట) అక్టోబర్ 14:**చైనా మధ్య ఇటీవల వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్న సంగతి తెలిసిందే. బీజింగ్‌పై అదనంగా 100శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో ఇరుదేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకుంది. తాజాగా ఇరుదేశాలు నౌకలపై పరస్పర ప్రత్యేక ఫీజులు ప్రకటించాయిఅమెరికా యాజమాన్యం నిర్వహణలో ఉన్న నౌకలు, యూఎస్ నిర్వహించే లేదా ఆ దేశ జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు చైనా మంగళవారం ప్రకటించింది. అయితే, చైన నిర్మించిన నౌకలకు ఈ ఫీజుల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అటు అమెరికా కూడా నేటినుంచి ఈ ఫీజుల వసూలు ప్రారంభించింది.చివరివరకూ పోరాడతాం: చైమరోవైపు, అమెరికా అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ స్పందించింది. "వాణిజ్య యుద్ధం . టారిఫ్‌ల అంశంపై మా వైఖరి స్థిరంగా ఉంది. మీరు(అమెరికాను ఉద్దేశిస్తూ) యుద్ధం కోరుకుంటే మేం చివరివరకూ పోరాడతాం. అదే చర్చలు కావాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉన్నాయి" అని వాణిజ్య మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. ఇది ట్రంప్ నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. తేదీ నుంచి గానీ, అంతకుముందు నుంచి గానీ అమల్లోకి వస్తాయని తెలిపారు

## అఫ్గానిస్థాన్‌తో సంబంధాలు నిలిపేశాం: పాక్



**అఫ్గానిస్థాన్,(మనసులో మాట) అక్టోబర్ 14:** పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. ఈక్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్గాన్‌తో ఉన్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు'ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొంది. శత్రుత్వాలు లేవని మీరు చెప్పొచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితులు దానికి ప్రతికూలంగా ఉన్నాయి. నేటికి దానితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య ఉన్న శత్రుత్వం తిరిగి ప్రారంభమవు తుంద న్నారు. ఈ సందర్భంగా చర్చలకు అవకాశం ఉంటుందా అనే ప్రశ్నకు.. బెదిరింపులతో కూడిన చర్చలు సరికావన్నారు. బెదిరింపులపై చర్యల అనంతరం చర్చలకు అంగీకరిస్తామ న్నారు. ఈసందర్భంగా పాక్ సైనిక ప్రతిస్పందనకు ఆసిఫ్ మద్దతిచ్చారు. దాడికి ప్రతిదాడి సహజమన్నారు. పౌరులను, వారు ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదన్నారు. కేవలం వారి రహస్య స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. అఫ్గాన్ పలు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. అక్కడ అంతర్జాతీయ ఉగ్రవాదం ఉందని ప్రపంచానికి తెలుసన్నారు. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్‌చీఫ్ నూర్ వలీ మోహ్సూద్ గురించి అడగ్గా.. తాము లక్ష్యం గా చేసుకున్న వ్యక్తి వారి భూభాగంలోనే ఉన్నారని ఆసిఫ్ బదులిచ్చారు. ఈ సందర్భంగా దౌత్య ప్రయత్నాలలో నిజాయతీ అవసరమన్నారు.

**పొరుగు దేశాలు మాతో సంతోషంగానే ఉన్నాయి..**

తాజా ఉద్రిక్తతలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ మాట్లాడారు. పాక్ తప్ప.. పొరుగు దేశాలన్నీ తమతో సంతోషంగానే ఉన్నాయన్నారు. తమకు ఎవరితోనూ గొడవలు అక్కర్లేదన్నారు. అఫ్గాన్‌లో శాంతి ఉందన్నారు. పాక్ మాత్రమే మా పొరుగుదేశం కాదని, మరో ఐదు దేశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అవన్నీ తమతో సంతోషంగానే ఉన్నాయన్నారు.

**సిగ్గుతో తల దించుకుంటున్నా: జావేద్ అక్తర్**

అఫ్గాన్ విదేశాంగ మంత్రి ముత్తాఖీ భారత్‌లో పర్యటించడంపై రచయిత జావేద్ అక్తర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్ చర్య వల్ల తాను సిగ్గుతో తల దించుకుంటున్నా అంటూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. బాలికల విద్యను పూర్తిగా నిషేధించిన వారిలో ఒకరికి.. ఇలాంటి గౌరవప్రదమైన స్వాగతం పలకడం సిగ్గు చేటన్నారు.

## దుర్గాపుర్ అత్యాచార ఘటన.. నిందితుడిని పట్టించిన సోదరి



**పశ్చిమబెంగాల్ (మనసులో మాట) అక్టోబర్ 14:** ఒడిశాకు చెందిన ఓ వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులతో పాటు వారికి సహకరించిన మరో యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు పారిపోయేందుకు సహకరించిన మరో యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. నిందితుడి సోదరి ఇచ్చిన సమాచారంతోనే పరారీలో ఉన్న అతడిని గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఐదో నిందితుడు సఫీక్ దుర్గాపుర్‌లోని అందాల్ వంతెన కింద దాక్కున్నట్లు అతడి సోదరి రోజినా తమకు సమాచారం ఇవ్వడంతో అతడిని పట్టుకున్నట్లు తెలిపారు. తన సోదరుడు చేసిన తప్పునకు తగిన శిక్ష అనుభవించాలనే ఉద్దేశంతోనే పోలీ సులకు సమాచారం ఇచ్చినట్లు రోజినా మీడియాకు తెలిపింది అడవిలోకి లాక్కెళ్లి.. భయానక క్షణాలను గుర్తు చేసుకున్న బాధితురాలఅత్యాచార ఘటనపై బాధితురాలు మాట్లాడుతూ భయానక క్షణాలను గుర్తు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లినప్పుడు పలువురు దుండగులు తమను వెంబడించినట్లు తెలిపింది. వెంటనే తాము అడవి వైపు పరిగెత్తుతున్న సమయంలో తన స్నేహి తుడు మరో వైపునకు వెళ్లగా.. నిందితులు తనను బలవంతంగా అటవీప్రాంతంలోకి లాక్కెళ్లినట్లు పేర్కొంది. ఫోన్‌ను లాక్కొని తన స్నేహితుడికి కాల్ చేయాలని బెదిరించారని.. తాను ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తుండగా..అరిస్తే మరికొంతమందిని పిలుస్తామని నిందితులు బెదిరించారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ఐదుగురు నిందితులను కస్టడీలోకి తీసుకొని..విచారిస్తున్నట్లు వెల్లడించారు. నిందితులను ఘటనా స్థలానికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

## తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**(మనసులో మాట) అక్టోబర్ 14:** తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలి చ్చింది.తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించడానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకోసం ఒక పోర్టల్ రూపొందించి... దానిలో అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది. పోర్టల్‌లో అదృశ్యమైన పిల్లల గురించి ఫిర్యాదు అందిన వెంటనే నోడల్ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. పోర్టల్‌లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా పిల్లలను కిడ్నాప్ చేసే నేరస్థులపై కేసులు నమోదు చేసి..తగిన చర్యలు తీసుకోవచ్చని సూచించింది.

## పహల్గాం తరహాలో మరోదాడి జరగొచ్చు: లెఫ్టినెంట్ జనరల్ కటియార్




**పాకిస్థాన్,(మనసులో మాట) అక్టోబర్ 14:** పహల్గాం తరహాలో పాకిస్థాన్ మరోసారి దాడికి యత్నించవచ్చని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. అలాంటి ప్రయత్నాలే కనుక జరిగితే.. భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందని అన్నారు జమ్మూకశ్మీర్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు"ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చాం. కానీ దాయాది ఎప్పటికీ తన బుద్ధి మార్చుకోదు. పహల్గాం తరహాలో మరోదాడికి యత్నించవచ్చు. అందుకే దాని ప్రతి కదలికపై మేం దృష్టిసారించాం. ఈసారి అలాంటి దుశ్చర్యలకు పాల్పడితే.. మనం ఇచ్చే సమాధానం మామూలుగా ఉండదు" అని లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ స్పష్టం చేశారుఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు.

## భారతీయ బ్యాంకుల తీరు సిగ్గుచేటు: విజయ్ మాల్యా విమర్శలు



**ఢిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 14:** : బ్యాంకులకు రూ.వేల కోట్లు ఎగవేసిన విజయ్ మాల్యాదేశం నుంచి పారిపోయి బ్రిటన్‌లో తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా భారత ప్రభుత్వ రంగ బ్యాంకులపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. తన ఆస్తుల రికవరీల వివరాలను పలు బ్యాంకులు దాచిపెట్టాయని ఆరోపించారు. రికవరీ చేసుకున్న నిధుల వివరాలను అధికారికంగా వెల్లడించలేదన్నారు. రూ.14,100 కోట్ల మేర బ్యాంకులు రికవరీ చేసినట్లు భారత కేంద్ర ఆర్థిక మంత్రి స్పష్టంచేసినా.. బ్యాంకులు మాత్రం ఆ వివరాలు బయటపెట్టకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారరికవరీ చేసుకున్న సొమ్ముపై భారత బ్యాంకులు పూర్తి రికవరీ వివరాలను వెల్లడించేవరకు తాను యూకేలో ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోనని విజయ్ మాల్యా (%ఎఱయిఖఎ మీఖ్రీశ్రీఝు%) పేర్కొన్నారు. కాగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలుచేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని విజయ్ మాల్యా పలుమార్లు భారత్‌లోని కోర్టులకు తెలియజేశారు. ఆయన తీసుకున్న రుణంలో దాదాపు రూ.10,200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి సైతం తెలిపారు. అయితే తాను పూర్తి రుణం చెల్లించినప్పటికీ.. ఇంకా రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉందని ఆరోపిస్తూ మాల్యా ఆగ్రహం వ్యక్తంచేశారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచి బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విధితమే. తాను తీసుకున్న రుణాలకు పలు రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలుచేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

## టికెట్ల పంచాయతీ.. సీఎం నివాసం వద్ద భారీ భద్రత



**బిహార్ (మనసులో మాట) అక్టోబర్ 14:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతోన్న కొద్దీ అక్కడి రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈ తరుణంలో అధికార, విపక్ష పార్టీల్లో టికెట్ల పంచాయితీ మొదలైంది. ఎట్టిపరిస్థితుల్లో తమకు టికెట్ దక్కాలని భావిస్తోన్న కొందరు ఏకంగా సీఎం నీతీశ్ కుమార్ నివాసం వద్ద ధర్నాకు దిగారు. ఈ తరుణంలో రాజధాని నగరం పట్నాలోని ఆయన నివాసం వద్ద భద్రత మరింత కట్టుదిట్టం చేశారుపార్టీ టికెట్ కోసం నీతీశ్ ఇంటివద్ద జేడీయూపార్టీకి చెందిన గోపాల్‌పుర్ ఎమ్మెల్యే గోపాల్ మండల్ ధర్నాకు దిగారు. ఈసారి టికెట్ లభించే అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న అంచనాల నేపథ్యంలో ఆందోళన చేపట్టారు. ఆయన ఇప్పటికే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మంగళవారం ఉదయం తన మద్దతుదారులతో కలిసి సీఎం నివాస ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. ముందస్తు అపాయింట్ మెంట్ లేదని భద్రతా సిబ్బంది వారిని అడ్డుకున్నారు. "సీఎం నుంచి పార్టీ గుర్తు వచ్చేవరకు నేను వెనక్కి తగ్గను. ఆయన మా పార్టీకి సుప్రీం. ఆయన్ను కలిసేవరకు ఇక్కడి నుంచి వెళ్లను. నాపై లాఠీఛార్జి చేస్తానంటే చేసుకోండి" అని మీడియాతో మాట్లాడారఈ తరుణంలో భద్రతను పెంచారు. ఎవరూ సీఎం నివాసంలోకి ప్రవేశించకుండా భద్రతా సిబ్బంది చర్యలు చేపట్టారు. అయినా సరే, పలువురు నేతలు, పార్టీ కార్యకర్తలు అక్కడికి రావడం మాత్రం ఆగలేదు. ఇంటిబయట వారు బైఠాయించారు. కాగా.. 243మంది సభ్యులు ఉన్న బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11న ఎన్నికలు జరగనున్నాయి 14న కౌంటింగ్ జరగనుంది. ఇప్పటికే ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారైంది. భాజపా, జేడీయూలు చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయిఆర్జేడీలో అర్ధరాత్రి హైడ్రామా.సోమవారం సీట్ల షేరింగ్‌పై తేజస్వీయాదవ్ కాంగ్రెస్‌తో దిల్లీలో చర్చలు జరుపుతోన్న సమయంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కొందరు నేతలకు పార్టీ గుర్తులు ఇచ్చారు. టికెట్ ఆశించి తన నివాసం బయట ఉన్న కొందరు నేతలను లాలూ లోపలికి పిలిచారు. తర్వాత వారంతా ఎల్లో కవర్లతో బయటకువచ్చారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. దాంతో తేజస్వి రంగంలోకి దిగారు. ఆ కవర్లు తీసుకున్నవారికి ఫోన్ చేసి, వాటిని వెనక్కి ఇచ్చేయాలని సూచించారని తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ.. లాలూ ఇంటిముందు అర్ధరాత్రి భారీగా జనాలు ఉన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.రాహుల్ గాంధీ, తేజస్వికి కోర్టు సమన్లు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్‌కు బిహార్‌లో షేక్‌పుర జిల్లా కోర్టు సమన్లు ఇచ్చింది. కాంగ్రెస్ నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ సమన్లు ఇచ్చినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## ఉపన్యాసం ఆపి అద్దంలో చూసుకోండి.. పాక్‌పై భారత్ ఎంపీ సెటైర్లు




**ఢిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 14:** అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు ఎదురైంది. సాయుధ సంఘర్షణల్లో చిన్నారులకు సంబంధించి ఐరాసఅజెండాను ఉల్లంఘించిన దాయాదికి భారత్ గట్టిగా చురకలంటించింది. చిన్నారుల రక్షణ విష యంలో పాక్‌ఉపన్యాసాలు ఆపి.. ముందు అద్దంలో చూసుకోవాలని భాజపా ఎంపీ నిషికాంత్ దూబే దుయ్యబట్టారు.ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో చిన్నారుల హక్కుల రక్షణపై జరిగిన చర్చలో భారత్ తరఫున నిషికాంత్ దూబే మాట్లాడారు. ఈ సందర్భంగా దాయాది తీరుపై విరుచుకుపడ్డారు. "ఐరాస అజెండాను పాక్ తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ సొంత దేశంతో పాటు పొరుగు ప్రాంతాల్లోని చిన్నారుల పైనా దాడులకు పాల్పడుతోంది. అఫ్గానిస్థాన్, భారత్‌లో స్కూళ్లు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని పాక్ దాడులు చేస్తోంది. ఆ దేశ సీమాంతర ఉగ్రవాదం వల్ల ఎంతోమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతు న్నారు. అనేకమంది వికలాంగులుగా మారుతున్నారు" అని దూబే మండిపడ్డారు"అలాంటి హీనమైన చర్యలకు పాల్పడుతూ చిన్నారుల రక్షణ గురించి పాక్ అంతర్జాతీయ వేదికలపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. ఇకనైనా ఉపన్యాసాలు ఆపి పాకిస్థాన్ ముందు అద్దంలో చూసుకొని తామేంటో తెలుసుకోవాలి. సొంత దేశంలో మహిళలు, చిన్నారులపై దాడులు ఆపాలి" అని భాజపా ఎంపీ చురకలంటించారు.ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా నిషికాంత్ దూబే మాట్లాడారు. భారత్‌లోని పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు మతం పేరుతో జరిపిన మారణహోమాన్ని అంతర్జాతీయ సమాజం ఎన్నటికీ మర్చిపోదన్నారు. ఆ దారుణానికి పాల్పడిన వారికి బుద్ధి చెప్పేందుకే ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టామన్నారు. "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా దేశ ప్రజలను రక్షించుకునేందుకు మాకున్న చట్టబద్ధ హక్కును వినియోగించుకున్నాం" అని భాజపా ఎంపీ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## ఏకీకరణే లక్ష్యంగా బిజేపి వ్యూహం

2029లో కూడా అధికారమే లక్ష్యంగా బిజేపి పావులు కదుపుతోంది. ఇప్పటికే రాష్ట్ర అధ్యక్షుని మార్చిన బిజేపి అధిష్టానం రానున్న రోజుల్లో స్వంతంగా బలాన్ని సమకూర్చుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. ఇప్పటి వరకు పట్టణాలప్కెనే దృష్టి కేంద్రీకరించిన కమలనాధులు ఇక నుంచి పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి పట్టు పెంచుకునేందుకు వ్యూహరచన చేస్తోంది. పక్కనే ఉన్న తెలంగాణాలో అధికారాన్ని కైవశం చేసుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంత పటిష్టంగా ఉన్నాయో.. అంతే బీజేపి కూడా బలమైన శక్తిగా ఎదుగుతుంది. ఇదే సమయంలో ఆంధ్రలో ఏం చేయాలన్న దానిపై సుధీర్ఘంగా యోచించిన బీజేపి అధిష్టానం అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటుంది. పార్టీ కేంద్ర అధిష్టాన పెద్దల నుంచి వచ్చిన సంకేతాలకు అనుగుణంగా కొన్ని సామాజిక వర్గాలను లక్ష్యంగా చేసుకుని అడుగులు వేస్తున్నారు. చిన్న చిన్న కాలువలన్నీ కలిస్తే పెద్ద కాలువగా మారినట్లు చిన్న చిన్న సామాజిక వర్గాల ఏకీకరణే లక్ష్యంగా బిజేపి వ్యూహారచన చేస్తోంది. రాష్ట్రంలో రెండు లేదా మూడు సామాజిక వర్గాలే రాజకీయంగా బలోపేతం అయ్యాయన్న భావనలో కొన్ని బడుగు బలహీన సామాజిక వర్గాలు ఉన్నాయి. వారందరిని ఏకం చేసి వారికి రాజకీయ అవకాశాలను ఇచ్చి, మీ వెనుక మేమున్నామన్న ధ్కెర్యాన్ని ఇస్తోంది. ఆ విధంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ చీఫ్ మాధవ్ శ్రేణులకు దిశానిర్ధేశం చేస్తున్నారు. ముఖ్యంగా యువతను రాజకీయంగా ప్రోత్సహించాలని ప్రధాని సూచిస్తున్న తరుణంలో యువతపై బీజేపి రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించింది. ఏపీలో కూటమి భాగస్వామ్యంకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంతంగా ఎదగాలని బిజేపి ప్రయత్నిస్తుంది. ఇప్పటికే అనేక సామాజిక సమీకరణలను బేరీజు వేసుకుని రాష్ట్రంలో పార్టీ పటిష్టత కోసం నిర్ణయాలు తీసుకుంటోంది.

ఇటీవల కాలంలో బడుగు, బలహీన వర్గాలలో రాజకీయ చ్కెతన్యం పెరుగుతోంది. రాష్ట్ర రాజకీయాలలో మూడు సామాజిక వర్గాలకే ప్రాధాన్యత లభిస్తోందన్న భావన బీసీలలో రాజకీయ చ్కెతన్యానికి దారి తీసింది. దీంతో రాజకీయ ప్రాధాన్యత కోసం రాజకీయ ప్లాట్‌ఫాం కోసం ఎదురు చూస్తోంది. ఈనేపథ్యంలో దేశ వ్యాప్తంగా బీసీలలో రగులుతోన్న రాజకీయ చ్కెతన్యాన్ని పసిగట్టిన బీజేపి వారిని ఆకర్షించేందుకు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా చిన్న..చిన్న సామాజిక కులాలను దగ్గరకు తీసి వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తే వారు బిజేపికి దగ్గరయ్యే అవకాశాలు ఉంటాయని భావిస్తోంది. ఇందుకోసం కేంద్ర పార్టీ ఆయా రాష్ట్రాలలో బీజేపి సారధులకు బాధ్యతలను అప్పజెప్పింది. రాష్ట్రంలో రాష్ట్ర బీజేపి సారధి మాధవ్ ఆధ్వర్యంలో సామాజిక సమతుల్యతను పాటించి నిర్ణయాలు తీసుకునే విధంగా అధిష్టానం ఆదేశాలు ఇచ్చారు. ఇదిలావుండగా, కాలం మారుతోంది. అందుకునుగుణంగా సమాజంలో కూడా మార్పు వస్తుంది. శాస్త్ర, సాంకేతికంగా అభివృద్ధి చెందుతోన్న నేపథ్యంలో యువత ఆలోచనలో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సమాజ అభివృద్ధితోపాటు తాము కూడా అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలన్న భావన అన్నీ సామాజిక వర్గాలలో కన్పిస్తుంది. ముఖ్యంగా బీసీలలో వస్తోన్న చ్కెతన్యం కారణంగా ప్రధాన పార్టీలు బీసీ జపం చేస్తున్నాయి. దీంతో జయహో బీసీ అంటూ టిడిపి, సామాజిక సాధికారత అంటూ వైసిపి బీసీల జపం చేస్తున్నాయి.

బీసి కులాలకు సంబంధించి రాజకీయ ప్రధాన్యత రెండు లేదా మూడు కులాలకే అధిక ప్రాధాన్యత లభిస్తుందన్న భావన బీసీ వర్గాలలోనే ఉంది. బీసీలలో ఆర్ధికంగా ఉండటంతో పాటుగా ఓట్ల పరంగా ఎక్కువగా ఉన్న రెండు మూడు కులాలకే ప్రధాన పార్టీలు ప్రాధాన్యత కల్పిస్తున్నాయి. ముఖ్యంగా యాదవ, గౌడ కులాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. ఇక తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో మున్నూరు కాపు తదితర కాపు వర్గాలను పరిగణలోకి తీసుకుని రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్నారన్న భావన కూడా వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా బీసీల ఓటు బ్యాంకు లేకుంటే పార్టీలు మనుగడ సాధించలేమన్న భావనకు వచ్చాయి. దీంతో ప్రతి పార్టీ బీసిలను దువ్వే పనిలో ఉన్నాయి. ముఖ్యంగా బీజేపి ముందుగానే బీసీలపై నిర్ణయాలు తీసుకుని అన్నీ బిసీ కులాలను, ముఖ్యంగా చేతివృత్తుల వారిని ఆకర్షించేందుకు వ్యూహాత్మక వ్యవహరిస్తోందని చెప్పకతప్పదు



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఆధ్యాత్మిక శీర్షిక....

## బీజాక్షరాల విశిష్టత



మీకు తెలుసా...!?

అయితే ఇది మీ కోసమే కాస్త సమయం పాటించి ఓపికతో చదవండి.... మీ జీవితం మారిపోతుంది....

మొట్ట మొదట శూన్యంలోంచి శబ్దం పుట్టింది. ఆ శబ్దం ఓంకారం. ఓంకారం లోంచి ప్రకంపణలవలన శూన్యమంతా ఆవరించిన శక్తిలో చలనం మొదలైంది. ఆ చలనం ఈ బ్రహ్మాండ విశ్వాన్ని, గ్రహ,నక్షత్రాల్ని సృష్టించింది. శబ్దమే శక్తి యొక్క తొలి వ్యక్త రూపం. ఓంకారం లో అ ,ఉ, మ అనే అక్షరాలున్నాయి. అంటే మనం ఏ శబ్దం పలకాలన్నా నోరు తెరిచి (అ)....నోరు మూయాల్సి ఉంటుంది(మ). అంటే....లోకంలో ప్రతి శబ్దం అ-మ ల మద్యే జనిస్తుంఇలా అన్ని శబ్దాలూ ఓమ్ లోంచే పుడుతాయి కనుక ఓం మూల బీజంఅ, ఉ, మ శబ్దాలను కల్గిఉన్న అక్షరాలను బీజాక్షరాలని అంటారు. ఉదాహరణకు ...శ్రీ అనేది మ తో కలిసి శ్రీమ్ గా ఏర్పడినప్పుడు అది బీజాక్షరం అవుతుంది. గ అనేది మ తో కలిసి గం అనే బీజాక్షరం అవుతుంది. ఇలా మనకు బీజాక్షరాలు ఉద్భవిస్తాయి. ఓం అంటే శబ్దం. అదే మూల శక్తి. ఓం అనే శబ్దంలోంచి పుట్టిన ప్రతి శబ్దమూ శక్తి కలిగి ఉంటుంది. అందుకే ఆ,ఉ, మ లతో కలసిన ప్రతి బీజాక్షరానికీ శక్తి ఉంటుంది. ఎందుకంటే....శక్తి అంటే శబ్దమే. శబ్దం ఎలా పుడుతుంది? ఓం లోంచి. అంటే ఓం లోంచి పుట్టిన బీజాక్షరానికీ శక్తి ఉంటుంది కదా. అక్షరం అంటే క్షరము(నాశనం)కానిది అని అర్థం. అక్షరం అంటే మనం అనుకునే లెటర్స్ (అ-క్ష) కాదు. లెటర్స్ అక్షరాలైతే.....ఎన్నో లెటర్స్ ఇప్పుడు కనిపించకుండా, వాడుకలో లేకుండా పోయాయి. అక్షరం అంటే శబ్దము అని అర్థం. శబ్దం ఎన్నటికీ నశించదు. ఆ శబ్దాలకు ఒక్కో స్థలంలో ఒక్కో విధంగా మానవులు గుర్తులు ఉంచుకున్నారు సింబల్స్ నే మనం ఆల్ఫాబెట్స్ అంటాము. ఈవిధంగా ఓం లోంచి పుట్టిన అనేక శబ్దాలు బీజాక్షరాలుగా ఉద్భవించి ఆ అక్షరాలను మనం ఉచ్చరించి నప్పుడు మన శరీరంలో శక్తి జనిస్తుంది. ఇలా జనించిన శక్తితో మన సంకల్పాలు నెరవేరుతాయి. బీజం అంటే విత్తనం. బీజాక్షరం అంటే అక్షరమే శక్తి విత్తనంగా ఉంటుంది. ఆ శక్తి విత్తనాన్ని మనం మనలో నాటి నట్లైతే.....రోజూ...ఆ బీజాక్షరాని జపిస్తూ...ఆ నాటిన విత్తనాని కి శక్తినందిస్తూ ...పోషిస్తే, ఆ విత్తనం మొలకెత్తి, వృక్షమై, ఫలాన్నిస్తుంది. అందుకే ఒక్కో బీజాక్షరానికీ కొన్ని జప సంఖ్యలుంటాయి. అన్నిసార్లు జపిస్తే తప్పా...ఆ చెట్టు ఫలాన్ని ఇవ్వలేదు. ఇలా ఒక్కో బీజాక్షరం ఒక్కో రకమైన ఫలితాలను ఇస్తాయి. బీజాక్షరాలని పలికిన ప్రతిసారీ మనలో శక్తి జనిస్తుంది. ఈ శక్తిని మనం గమనించగల్గాలి. ఇలా బీజాక్షరాలని సమ్మిళితం చేసిన దేవతా నామాలను మంత్రాలని అంటాం. లోకంలో ఏ దేవుని నామంలో ఐనా బీజాక్షరాలు ఉంటాయి. అన్ని మతాల దేవుళ్ళ పేర్లలోనూ ఈ బీజాక్షరాలు ఉన్నాయి. అందుకే దేవుడి నామం పలకడంతోటే శక్తి పుట్టి....ఆ శక్తి మనలోని పాప రాశి ఐన నెగెటివ్ శక్తిని నిర్మూలించి పుణ్యాన్ని ప్రసాదిస్తుంది.

**ఇప్పుడు మంత్రోపదేశం అంటే ఏమిటి?**

మనం అన్నం తింటే శక్తి వస్తుంది. అలాగే మంత్రం జపిస్తే శక్తి వస్తుంది. కానీ....అన్నం తినడానికైనా శక్తి కావాలి కదా....ఈ శక్తి ఉంటేనే అన్నం తిని మరింత శక్తిని సంపాదించుకుంటాం. భగవంతుని నామాన్ని పలికితే చాలు....అందులో బీజాక్షరాలు ఉంటాయి. అందుకే విష్ణు, శివ, లలిత సహస్ర, శత నామాలు ఉన్నాయి. మనకు భగవంతుని నామాన్ని పలకడానికి ఏ ఉపదేశం అవసరం లేదు. నామం పలికితే ...అందులోని బీజాక్షరాలను పలికే ఆ ఆకాశం ఉండి... ఆ ఫలితం కూడా దక్కుతుంది. ఉదాహరణకు... విష్ణు సహస్ర నామాల్లో మొదటి నామంవిశ్వాయనమః....... ఇందు లో...విశ్వా అనే దానిలో ' అ' ఉంది. ....నమః లో ....అ, మ లు ఉన్నాయి. లలితా సహస్రంలో.....మొదటి నామం శ్రీమాతా. ఇందులో

**శ్రీం...అనే బీజం....**

**మా ....అనే బీజం**

**తా.....లో ఆ అనే బీజాక్షరాలు ఉన్నాయి.**

**దేవతా నామాలు పలికితే చాలు బీజాక్షరాలు పలికిన ఫలితం వస్తుంది.**

**....మీ నామాన్ని ఓం మీ పేరు...**

**ఆ నమః ఓం మీ పేరు ఊ నమః ఓం మీ పేరు ఆం నమః తీసుకుని జపిస్తూ ఉంటే చాలు.**

**మీ లోపల ఆత్మను పట్టు కుంటారు.**



**మీ ...**
**హరి హర నాధ రాజు**
**శంభాల 360 సొల్యూషన్స్**

# 'నమ్మి..' వమ్మవకుండా..



హైదరాబాద్:నమ్మకాలు బలాన్ని పెంచాలి... పూజలు, ప్రార్థనలు కొత్త శక్తినివ్వాలి... కానీ కొన్ని సామాజిక మాధ్యమాలు వంచనకు, వాస్తవానికి మధ్య అడ్డుగోడలను చెరిపేస్తున్నాయి. చూసేవారిని గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఇలాంటి మాధ్యమాల విషయంలో తస్మాత్ జాగ్రత్త! ప్రణయ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఆఫీసుకు వెళ్లడానికి హడావుడిగా రెడీ అవుతున్నారు. అంతలో ఆయన భార్య 'ఈ రోజు ఎర్ర చొక్కా వేసుకున్నారేంటి, మీరీ రోజు ఈ రంగువి వేసుకోకూడదు. అర్జంటుగా విప్పేసి తెల్లచొక్కా వేసుకోండి' అనగానే ప్రణయ్‌కి కళ్లు తిరిగినంత పనయింది. ఈ విషయం నీకెవరు చెప్పారంటే 'ఆ యూట్యూబ్ ఛానల్లో చెప్పారు. అందులో ఏది చెప్పినా అక్షరాలా జరుగుతుందంటే నమ్మండి' అనగానే విషయం అర్థమైన ప్రణయ్ ఆమె చెప్పినట్లే చొక్కా మార్చుకొని బయలు దేరారు కేంద్ర ప్రభుత్వ సంస్థలో పనిచేసే ఆనంద్‌కు పెరుగు లేనిదే ముద్ద దిగదు. కానీ శుక్రవారం మాత్రం ఆయన భార్య పెరుగు వడ్డించదు. అదేమంటే 'మీ జాతకం ప్రకారం శుక్రవారం పెరుగు తినడం అరిష్టం' అంటుంది. నీకెలా తెలుసంటే 'ఫలానా వ్యక్తి చేసే రీల్స్ చూశానని, ఏ జాతకం ప్రకారం ఎవరెవరు, ఏరోజు ఏది తినకూడదో చెబుతారని, ఆయన చెప్పినట్లు వినకపోతే కీడు జరుగుతుంది' అనడంతో కిమ్మనకుండా పెరుగు లేకుండానే భోజనం కానిచ్చేశారు ఆనంద ఈ మధ్య గోళ్లు కత్తిరించుకునే విషయంలో భార్యాభర్తల మధ్య పెద్ద ఘర్షణ జరిగింది. ఏవో లెక్కలు చెప్పి ఫలానా రోజు గోళ్లు తీసుకుంటే ఇంటికి అరిష్టమని భార్య చెప్పినా భర్త వినలేదు. ఇది ఇద్దరి మధ్యా ఘర్షణకు దారితీసి చివరకు పెద్దవాళ్లు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఆరా తీస్తే ఏదో ఛానల్‌లో కార్యక్రమ ప్రభావం అని తేలింది. ఇవన్నీ వినడానికి విడ్డూరంగా అనిపించవచ్చు. కానీ వాస్తవంలో ఇంతకంటే విచిత్రాలు చాలా జరుగుతున్నాయి. ఇలాంటి కొన్ని నమ్మకాలు గతంలోనూ ఉండేవి. కానీ డిజిటల్ మీడియా ప్రభావం వల్ల ఇప్పుడు అందరికీ సులభంగా, ప్రభావవంతంగా చేరుతున్నాయి. కేవలం ఇలాంటి వాటిపై ఆధారపడే యూట్యూబ్ ఛానల్స్ కుప్పలుతెప్పలుగా పుట్టుకొచ్చాయి. కాలు బయటపెట్టాలంటే ముహూర్తం..నచ్చింది తినాలంటే నమ్మకం.. చివరకు వారాల వారీగా ఏ రోజు ఏ రంగు దుస్తులు వేసుకోవాలో కూడా ముందే నిర్ణయానికి వస్తున్నారు. మనుషుల నమ్మకాలను ఆసరాగా చేసుకొని డిజిటల్ మీడియా వేదికగా రూ.వందల కోట్ల వ్యాపారం జరుగుతోంది. రంగు రాళ్లు, తాయెత్తులు, కొబ్బరి నూనె వంటివి సులువుగా అమ్మేస్తున్నారు. ఈ వస్తువు ఫలానా ప్రార్థనా మందిరం నుంచి తెచ్చిందని, దీన్ని ఇంట్లో ఉంచుకుంటే కనకవర్షం కురుస్తుందని, రోగాలు రావని ప్రకటనలు వస్తున్నాయి ఒకటి రెండుసార్లు వీటిని చూస్తే చాలు, ఆ తర్వాత తెలీకుండానే వాటిలో లీనమైపోయి చివరకు దాన్ని నిజమని నమ్మే స్థితికి ప్రజలు వస్తున్నారు. రూ.వేలు ఖర్చు పెడుతున్నారు. కొంతమంది సామాజిక మాధ%్యమాల్లో ప్రముఖులతో పూజలు చేయిస్తున్న వీడియోలు పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వారి వద్దకు చాలామంది క్యూ కడుతున్నారు. డిజిటల్ మీడియా పుణ్యమాని గతంలో ఎవరికీ తెలియని గుళ్లు, గోపురాలకు ఎనలేని ప్రాచుర్యం వచ్చింది. ఫలానా గుడికి వెళితే ఉద్యోగం వస్తుందని, ప్రమోషన్ వస్తుందని, విచ్చలవిడిగా డబ్బు సమకూరుతుందని, ఆరోగ్యం కుదుటపడుతుందని వస్తున్న ప్రకటనలకు లెక్కేలేదుఅతి అనర్థదాయకం.. నమ్మకానికీ, మూఢ నమ్మకానికీ మధ్య తేడాను విచక్షణతో అర్థం చేసుకోవా చిన్నచిన్న నమ్మకాలే కొంపలు ముంచుతుంటాయి. కుటుంబసభ్యుల మధ్య అపార్థాలకు దారి తీస్తుంటాయి. ఇటువంటి వాటిని ఆదిలోనే తుంచేయాలి. ఒక విషయాన్ని పదేపదే చూడటం వల్ల దానిపై తెలీకుండానే ఆసక్తిపెరుగుతుందని, అది గుడ్డి నమ్మకంగా మారుతుందని మానసిక శాస్త్రవేత్తలు చెబుతుంటారు. ఏమాత్రం శాస్త్రీయత లేని కార్యక్రమాలను చూడకపోవడం మేలు చేస్తుందిడా. విశాల్ ఆకుల, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ సభ్యులు.

# పెళ్లివేదిక ఖాళీగా.. బాజాబజంత్రీలు మోగగా..



పెళ్లి అంటే ఇద్దరు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టే శుభకార్యం. మరోవైపు కుటుంబసభ్యులు, స్నేహితులకు సంబరాలు చేసుకునే వేడుక. సంగీత్, హల్దీ, పెళ్లిలో సందడి.. ఆ తర్వాత నిర్వహించే బరాత్‌లో నృత్యాలు.. యువతకు బాగా నచ్చుతాయి. ఇవన్నీ ఆస్వాదించాలంటే కుటుంబం/బంధువులు/స్నేహితుల్లో ఎవరికైనా పెళ్లి కుదిరే వరకు వేచిచూడాలి. ఈ తరం యువతకు అంత సమయం లేదు.. అందుకే 'ఫేక్ వెడ్డింగ్' ట్రెండ్‌తో ఆ సరదాలు తీర్చుకుంటున్నారు. వధూవరులు లేకుండా నిర్వహించే ఈ పెళ్లికి సంప్రదాయ, ట్రెండీ దుస్తుల్లో వెళ్లి సందడి చేస్తున్నారు. ఇంతకీ ఏంటీ 'ఫేక్ వెడ్డింగ్' ట్రెండ్ అంటారా.. చదివేయండి..బర్త్‌డే పార్టీ.. కిట్టీ పార్టీలాంటిదే 'ఫేక్ వెడ్డింగ్' పార్టీ. దిల్లీ, ముంబయి, పుణె, హైదరాబాద్ ఇలా పెద్ద పెద్ద నగరాల్లో మొదలైన ఈ ట్రెండ్.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. 'సాడీ గల్లి', 'జుమ్మా కి రాత్' వంటి పలు ఈవెంట్ ఆర్గనైజింగ్ సంస్థలు వీటిని నిర్వహిస్తున్నాయి. ఎంట్రీ టికెట్ కొనుగోలు చేసిన యువతీయువకులు ఈ పార్టీలో పాల్గొనచ్చు. పెళ్లి వేడుకలో చేసే కార్యక్రమాలన్నీ ఇక్కడ నిర్వహిస్తారు.. కానీ, వధూవరులుండరు. సంగీత్‌లో హుషారైన డీజే పాటలకు డ్యాన్సులు వేయొచ్చు. హల్ది వేడుకలో పసుపు రంగు దుస్తులు ధరించి, రంగు చల్లుకుంటూ సందడి చేయొచ్చు. పెళ్లి థీమ్ పార్టీలో పాల్గొన్న యువతీయు వకులు వధువు, వరుడు వారి సోదరులు, స్నేహితుల పాత్రలు పోషిస్తారు. మరికొందరు పెళ్లి వేడుకలకు వచ్చిన అతిథులవుతారు. యువతులంతా పట్టు చీరలు, లెహంగాలు, ట్రెండీ దుస్తులు ధరిస్తే.. యువకులు కుర్తా-పైజామా వంటివి ధరిస్తారు. దీంతో ఆ పార్టీ.. నిజమైన వివాహ వేడుకలా మారిపోతుంది. ఇక బరాత్ సమయంలో డీజే పాటలకు యువతీయువకులంతా డ్యాన్సులేస్తూ సంబరాల్లో మునిగితేలుతారు. పార్టీ ముగియగానే ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతారు. సరదాగానే మొదలైందిసరదాగా స్నేహితుల మధ్య జరిగిన సంభాషణే ఈ ట్రెండ్‌ను తీసుకొచ్చేలా చేసిందని అలీషా చౌరీ తెలిపారు. ఆమె నవీ ముంబయికి చెందిన 'సాడీ గల్లి ' సంస్థ సహా వ్యవస్థాపకురాలు. "మా సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన నా స్నేహితురాలు తన సోదరుడి సంగీత్ వేడుక గొప్పగా జరిగిందని తరచూ చెబుతూ ఉండేది. దీంతో మేమంతా కలిసి సరదాగా ఒక నకిలీ సంగీత్ పార్టీని నిర్వహించాం. చాలా మందికి నచ్చడంతో.. అలాంటి థీమ్‌లో పార్టీలు నిర్వహించడం మొదలుపెట్టాం"అని ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. పార్టీని పంథా మార్చాలసాహిబ్ గుజ్రాల్.. దిల్లీకి చెందిన 'జుమ్మా కి రాత్' సంస్థకు సహా వ్యవస్థాపకులుగా వ్యవహరిస్తున్నారు. లేట్‌నైట్ పార్టీలు అన్ని ఒకేలా జరుగుతున్నాయని, కొత్తగా ప్రయత్నించాలనే ఈ 'ఫేక్ వెడ్డింగ్' థీమ్ పార్టీ ఆలోచన చేసినట్లు చెప్పారు. కొవిడ్ సమయంలో వివాహం చేసుకున్న చాలా జంటలకు వేడుక చేసుకునే అవకాశం లేకుండా పోయింది. అలాంటి వాళ్లు కూడా వారి బంధువులు, స్నేహితుల కోసం 'వెడ్డింగ్' థీమ్ పార్టీ నిర్వహించమని కోరుతున్నారని గుజ్రాల్ చెప్పారు. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్, ఫొటోల కోసం యువత ఏం చేయడానికైనా సిద్ధపడుతోంది.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం




# అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ను వ్యతిరేకించండి

**ఎం.ఎల్. ఏ ద్వంద వైఖరి విడనాడాలి - సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ను వ్యతిరేకిస్తూ సిపిఐ కరపత్రాల పంపిణీ**

**గాజువాక,అక్టోబర్ 14 (మనసులోమాట)** : పోరాటాలతోనే అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు ను అడ్డుకుంటామని భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సిపిఐ) స్పష్టం చేసింది . పెద గంట్యాడ శివారులో 23. 3 ఎకరాల విస్తీర్ణం లో ఏడాదికి 4 మిలియన్ టన్నుల సామర్థ్యం తో ఏర్పాటయ్యే అదానీ అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి గంగవరం పోర్టు యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం పట్ల సిపిఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది . అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు ను నిరసిస్తూ సిపిఐ గాజువాక నియోజక వర్గ సమితి మంగళవారం పెద గంట్యాడ ప్రధాన రహదారితో పాటు ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారాన్ని నిర్వహించింది .ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి



సత్యనారాయణ మాట్లాడుతూ అదానీ అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఈ ప్రాంతం లో ఏర్పాటు చేస్తే పెద గంట్యాడ ,గాజువాక , గంగవరం అంతా కాలుష్య మయంగా మారుతుందని అన్నారు . ఇప్పటికే గంగవరం పోర్టు వల్ల ఈ ప్రాంతం కాలుష్యంగా మారిందని , గంగవరం పోర్టు కాలుష్యం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని అన్నారు . స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రజామోదం లేకుండా ఇలాంటి పరిశ్రమలు రావని , సన్నాయినొక్కులు నొక్కుతూ అదానీ అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు జరగదని చెప్పక పోవడం ఆయన ద్వంద వైఖరి కి నిదర్శన మని అన్నారు. ఇంకా ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి , సీనియర్ నాయకులు టి.సాంబ మూర్తి , కె.పోతయ్య , పిల్లా పద్మ , శివ , ఈశ్వర్ రావు , కృష్ణ , భాస్కరరావు ,తిరుపతి రావు పాల్గొన్నారు

# పిడిఎస్ఓ విశాఖ జిల్లా మహాసభను విజయవంతం చేయండి



**పెందుర్తి,అక్టోబర్ 14 (మనసులోమాట)** : విశాఖ పౌర గ్రంథాలయంలో అక్టోబరు 15న జరిగే పిడిఎస్ఓ విశాఖ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా, పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు పి విశ్వనాధ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెందుర్తి బిసీ హాస్టల్ లో మహాసభ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ...పెందుర్తి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు సరిపడా గదులు లేవని, అదనపు గదులు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే పెందుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా ప్రభుత్వ వసతి గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సుబ్బయ్య, పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ తదితరులు ప్రసంగిస్తారని, విద్యార్థి, మేధావులు, ప్రజాతంత్ర వాదులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ సభ్యులు వసంత్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత కోసం ప్రత్యేక తనిఖీలు

**-పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన ఆటోలపై చర్యలు -జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్**

**అనకాపల్లి రూరల్ , అక్టోబర్ 14 (మనసులోమాట)** :జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాలు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి పర్యవేక్షణలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం అనకాపల్లి శారదా బ్రిడ్జ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారుతనిఖీల సమయంలో రెండు ఆటోలు పరిమితికి మించి స్కూల్ విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా ఆపి చెక్ చేశారుఒక ఆటోలో 11 మంది విద్యార్థులు, రెండో ఆటోలో 13 మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తిం పోలీసులు సెక్షన్ 125 ప్రకారం రెండు ఆటోలపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా, జిల్లా ఎస్పీ సూచనల మేరకు సంబంధిత ఆటో డ్రైవర్ల లైసెన్సులను రద్దు



చేయుటకు అనకాపల్లి ఆర్టీఓ కార్యాలయానికి పంపార విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్లక్ష్యాలకు భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, హెచ్చరించారు.

# వైభవంగా అమ్మవారి తెప్పోత్సవం



**విజయనగరం (మనసులో మాట) అక్టోబర్ 14::** ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్యదైవం శ్రీపైడితల్లిఅమ్మవారి తెప్పోత్సవం మంగళవారం సాయంత్రం పెద్ద చెరువులో దేవస్థానం ఇఓ.కె.శిరీష పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వనంగుడిలో అమ్మవారికి ఆలయకార్య నిర్వాహణాధికారిణి శిరీష దీపం వెలిగించారు. ఆలయవేదపండితులు అమ్మవారికి స్నపనం ,ఉత్సవమూర్తికి ప్రతేక అలకరణ, పూజలు నిర్వహించి ఆలయంచుట్టూ ముమ్మారు ప్రదక్షిణగా వించారు. అనంతరం మంగళవాద్యాలనడుమ పెద్దచెరువులో హంసవాహనంపై నిలిపి తెప్పపోత్సవం నిర్వహించారు. ఆలయవేదపండితులు వేదగానాలు పఠించారు, ఆలయపూ జారి బంటుపల్లి వెంకటరావు,ఎంఎల్ పాల్గొన్నారు.దీపకాంతుల అలంకరణలు మిరుమిట్లు గొలుపుతుండగా పయనించిన పైడిమాంబను పశ్చిమ,ఉత్తర గట్టులనుండి భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవానంతరం వనంగుడికి మంగళవాద్యాల నడుమ వేంచేసిన అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీ యసం ఘటనలు జరుగకుండా ఉత్సవం నిర్వహించారు.

# గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నానికి రాక

**విశాఖ లో విఎంఆర్ డిఎ ఛైర్మెన్**

**ఎంవి ప్రణవ్ గోపాల్ అధ్వర్యాన మిన్నంటిన సంబరాలు**

విశాఖపట్నం, అక్టోబర్ 14 (మనసులో మాట):

గూగుల్ డేటా సెంటర్ విశాఖ కి రావటంతో నగరంలో మంగళవారం విఎంఆర్ డిఎ ఛైర్మెన్ ఎం. వి ప్రణవ్ గోపాల్ అధ్వర్యంలో సంబరాలు మిన్నంటాయి. గూగుల్ డేటా సెంటర్ తో విశాఖపట్నం మరింత అభివృద్ధి పదం లో పయనిస్తుందని, భవిష్యత్తు లో విశాఖ రూపురేఖలు మారిపోతాయని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. ఢిల్లీ లో రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్న సందర్భంగా విశాఖ సత్యం కూడలి వద్ద వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధ్వర్యం లో ఆనందం తో సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూగుల్ డేటా సెంటర్ పేరిట భారీ కేక్ కట్ చేసారు. అనంతరం ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేయటం శుభ పరిణామమని, ఈ ఒప్పందం ద్వారా ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలవనుందని అన్నారు. అలానే దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ సిటీగా విశాఖపట్నం మారుతుందని అన్నారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయటంతో సుమారు 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో పలు కంపెనీలు, సంస్థ లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ లకు ఉత్తరాంధ్ర యువత, ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.యువత కు బంగారు భవిష్యత్తు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని , విశాఖ కు పూర్వ వైభవం వచ్చిందని, ఉత్తరాంధ్రలో నిరుద్యోగ సమస్య



ఉండదని ఆశాభవం వ్యక్తం చేసారు. అంతకుముందు కేక్ కట్ చేసి కూటమి నాయకులు అబిమానులు, యువకులు ఆనందం తో నినదిస్తూ స్వీట్ లు పంచారు. అనంతరం పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ బీజేపీ నాయకులు శ్యామల దీపికా, సునీల్ అగ్రవాల్, టీడీపీ 24 వ వార్డ్ అధ్యక్షరాలు బర్ల పద్మలతా బాలకృష్ణ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, కూటమి నాయకులు గొంప ధర్మారావు, నమ్మి రవి కుమార్, బొడ్డేటి మోహన్, కొయిలాడ వెంకటేష్, అక్కిరెడ్డి జగదీశ్, టి ఎన్ ఎస్ ఎఫ్ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు రతన్ కాంత్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు రవి, అవినాష్, వంశీ, అధికసంఖ్యలో యువత పాల్గొన్నారు

# ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో స్కాలర్షిప్స్, జిఎస్టీ పై అవగాహన సదస్సు

**పెందుర్తి(మనసులోమా)అక్టోబర్ 14 :** పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో స్కాలర్షిప్స్, జిఎస్టీపై అవగాహన సదస్సు జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ సదస్సుకు కళాశాల కరస్పాండెంట్ టీ.థియోఫిలస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ కే.రామారావు, శ్యామల పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న 170 మంది విద్యార్థులు పాల్గొని, విద్యార్థులకు స్కాలర్షిప్స్ కోసం 6 స్టెప్ వెరిఫికేషన్, అర్హతలు, సమస్య పరిష్కరాలు, ఎస్సీ,ఎస్టీ, బిసీ విద్యార్థులకు హాస్టల్ వసతి మొదలగు విషయాలు గురించి వివరించారు. 75 శాతం హాజరు లేని విద్యార్థులకు ఉపకార వేతనాలు గవర్నమెంట్ ఇవ్వదని వారు వెల్లడించారు. సూపర్ జిఎస్టీ సేవింగ్స్ ద్వారా ప్రతి కుటుంబానికి 15 వేలు వరకు ఆదా అవుతుందని, వ్యాపారస్తులకు అమ్మకాలు పెరుగుతాయని, 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితంగా ఉన్నాయని డిప్యూటీ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ కే.రామారావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా కళాశాల సెక్రటరీ టి.థియోఫిలస్ మాటాడుతూ ప్రతి విద్యార్థికి 85 శాతం హాజరు ఉండాలని, ప్రతినెల 7 తారీకు లోపల ఆంధ్ర యూనివర్సిటీ కి, జ్ఞానభూమి సైట్లో హాజరు పంపిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ 3 యూనిట్లు పీఓలు మంజుల, ప్రదీప్, సంధ్యారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ఏఓ రవిబాబు, సింహాచలం, కే. కరుణ, నాగరాజు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్బుర పరిచిన వేద సభ

**విజయనగరం: (మనసులో మాట): అక్టోబర్ 14::** ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్యదైవం శ్రీపైడితల్లిఅమ్మవారి సిరి మాను ఉత్సవం అనంతరం అమ్మవారి పుట్టిల్లు వనంగుడిలో మంగళవారం సాయంత్రం దేవస్థానం ఇఓ .కె.శిరీష ఆధ్వర్యంలో వేదపండితసభ జరిగింది. దీనికి సాహితీవేత్త డా.ఏ.గోపాలరావు సంచాలకులుగా వ్యవహరించారు. రాజాం ప్రభుత్వ డిగ్రీకళా శాల ప్రాచార్యులు డా.పెన్నేటి స్వప్నహైందవి స్తుతించిచారు. వేదమంత్రాల ద్వారా అమ్మవారు ప్రసన్నులవుతుందని అన్నారు. వేద మహత్తు, వేదంలలోగల ఉదాత్త,



అనుదాత్త స్వరాలు గురించి తెలిపారు. ఆలయవేదపండితులు తాతారాజేష్ శర్మ పర్యవేక్షణలో 20మంది వేదపండితులు చతుర్వేదాలను పఠనం చేసారు .వేదపండితులను ,ఆలయ అర్చకులు,సిబ్బందిని ఇఓ .శిరీష శాలువాలతో సన్మానించి, తాంబూలాది సత్కారాలు చేసారు.ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సి.గాదె శ్రీనివాసులునాయుడు ,పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

**జీవీఎంసీ వార్డుల్లో రూ. 100 కోట్లతో**

## మౌలిక సదుపాయాలు: ఎమ్మెల్యే గంటా

**భీమిలి,(మనసులోమాట) అక్టోబర్ 14** : విశాఖ జీవీఎంసీ 3వ వార్డులో రూ. 81 లక్షలతో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ. 100 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. భీమిలిలోని ప్రధాన రోడ్ల విస్తరణ పనులను తొందర్లోనే ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వార్డుల్లో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద 10 ఔట్ బోట్ మోటార్స్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీనివాసరావు అందజేశారు.

# సమానత్వ నినాదంతో అవగాహనా ర్యాలీ

**విజయనగరం: (మనసులో మాట): అక్టోబర్ 14:** మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ జీవన్ రాణి ఆధ్వర్యంలో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విజయనగరం కేజీబీవీ స్కూల్ నందు 190 మంది బాలికలకు ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను, భవిష్యత్ ప్రణాళికను గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదుపరి విద్య, ఐ.సి.డి.ఎస్ మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో పబ్లిక్ లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించి వారికి ఆడ, మగ మధ్య సమానత్వం ఉండాలనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా టీకా నియంత్రణ అధికారి డా.ఆర్. అచ్చుతకుమారి పి.ఓ.యన్.



సి. డి వి. వి. బి సుబ్రమణ్యం డెమో వి. చిన్నతల్లి గారు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యం. చాముండేశ్వరి మోనిటరింగ్ కన్సల్టెంట్ ఏ పవన్ ఆశిష్ కుమార్ ఆశాకార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు విద్యాశాఖ, ఐ.సి.డి.ఎస్ ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలి

**జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి**

**విజయనగరం: (మనసులో మాట): అక్టోబర్ 14::** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి తెలిపారు. బి.ఎల్.ఏ ల ఫోటోలను, మొబైల్ నెంబర్లను సంబంధిత ఈ.ఆర్.ఓ కు అందజేయాలని అన్నారు. మంగళవారం డి.ఆర్.ఓ ఆయన ఛాంబర్లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల సవరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు, మార్పులను వెబ్సైట్ నందు తనిఖీ చేయవచ్చునని తెలిపారు. అలాగే క్లెయిమ్స్, అభ్యంతరాలను కూడా తనిఖీ చేయవచ్చునని స్పష్టం చేశారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం (6.01.2025 నాటికి ) జిల్లాలో 7 నియోజకవర్గా లలో 15,66,438 మంది ఓటర్లు ఉండగా 7913 మంది చేర్పులు, 2924 మంది తొలగింపులు , 4920 మంది మార్పులు చేసిన తర్వాత నేడు



15,71,427 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8 ద్వారా ఇప్పుడు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునని, చేర్పులు, మార్పులకు, తొలగింపులకు అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో బి.జె.పి, బి.ఎస్.పి, ఐ.ఎన్.సి వై.సి.పి పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు భాస్కర రావు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం 12 వార్షికోత్సవ వేడుకలు

**గాజువాక (మనసులోమాట) అక్టోబర్ 14** :జీవీఎంసీ 75 వ వార్డు కండిపిల్లి వారి వీధిలో కొలువుతీరిన విజయ దుర్గా దేవి ఆలయం 12 వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంచామృత సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకములు నిర్వహించి అమ్మవారిని సుందర ముగా అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, అరుణ థియేటర్ ప్రొప్రైటర్ తిప్పల నితీష్ రెడ్డి పాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు.ఈ సందర్భంగా దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ కండిపిల్లి వారి వీధి ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉన్నాయని నేటికీ ఆలయం నిర్మించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకు నేందుకు కమిటీ సభ్యులు ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు వారన్నారు. అనంతరం అన్న సమారాధన వితరణ వారి చేతుల మీదుగా ప్రారం భించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ,ఈశ్వర్ శర్మ, పూజా అర్థము చండి హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్యోధన లక్ష్మి, లావణ్య,వాసంశెట్టి వెంకటేశ్వరరావు,పాటోజీ త్రినాధరావు, సిహెచ్ తమ్మాయిొండ్డి,కడవల రమణ, కండిపిల్లి వెంకటరమణ, సప్పరాంబాబు, కండిపిల్లి సత్యనారాయణ, కండిపిల్లి జోగారావు,బసరమాని శంకర్రావు, మాలకొండయ్య చౌదరి, ,కండిపిల్లి అప్పారావు, కరిట్ల శివ,,కండిపిల్లి రమణ, కండిపిల్లి గురుమూర్తి,కండిపిల్లి సత్యారావు,మణికంఠ, తదితర గ్రామ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పూసపాటి



**విజయనగరం(మనసులోమా)అక్టోబర్ 14 :** విజయ నగరం పట్టణంలో గల ప్రభుత్వ ఐ. టి. ఐ. కళాశాలలో నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకలో విజయ నగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అంద జేశారు. అనంతరం ఆద్విక్ ఫౌండేషన్ వారు సి.ఎస్.ఆర్. నిధులు కింద మంజూరు చేసిన సుమారు 7 లక్షలు విలువగల సోలార్ లేబ్ ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు ప్రారంభించడం జరిగింది.

# 86,87 వార్డు మంచినీటి సమస్య పరిష్కారం



**గాజువాక, (మనసులో మాట)అక్టోబర్ 14:**సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్)గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో 12ఎమ్ ఎల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద డి ఈ శ్రీనివాసరావు మరియు ఏ ఈ కేదార్నాథ్ తో సమావేశం ఎర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం జగన్ పాల్గొని ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ 86,87 వార్డ్ కి గతంలో మంచినిరు సరఫరా ఒకే పైపలైన్ ద్వారా నీరు సరఫరా చేయడం జరిగేది ఇప్పుడు రెండు వార్డులకు వేరు వేరుగా చెరో మూడు మోటర్లు అమర్చి ఏ వార్డుకి అవార్డుకి వేరు వేరు చేయుటకు సుమారు పది లక్షల రూపాయలు వెచ్చించడం జరిగింది అమర్చిన మోటార్లతో నీటి సరఫరా చేయడం జరుగుతుందని మన 87వ వార్డ్ కి గతంలో కేటాయించిన సమయాల్లోని మంచినీటి సరఫరా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, రాజన్ రాజు, బొట్టా ప్రకాష్, కనకసత్యం,జాన్ రమేష్,సునీల్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు పరమానందం, విశ్వేశ్వరరావు, సన్యాసిరావు, సింహాద్రి, వెంకటేష్,సారిపల్లి రాజు,జీవీఎంసీ వాటర్ ప్లాంట్ ఔట్ సోర్సింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్‌తో ప్రపంచ ఐటీ హబ్ గా మారనున్న విశాఖ

**అనకాపల్లి, (మనసులో మాట)అక్టోబర్ 14:**

గూగుల్ డేటా సెంటర్ రాకతో ప్రపంచ ఐటీ హబ్ గా విశాఖపట్నం మారుతుందని అనకాపల్లి నాల్గు రోడ్డు ల కూడలి లో శనివారం పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నాయి. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే, నేడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తీసుకువస్తున్నారని, వెల్ కం గూగుల్ అంటూ ప్లే కార్డు లతో పెద్ద ఎత్తున నినదించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితోనే విశాఖపట్నం కు 1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో ఐటి పరిశ్రమలు , గూగుల్ డేటా




## అనకాపల్లి లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు




సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర యువతకు రెండు లక్షల ఉద్యోగావకాశాలు ఏర్పడ నున్నాయని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర తదితరులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరరపు గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, పోలవరపు త్రినాథ్, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రిక ఆవిష్కరణ..

**అనకాపల్లి రూరల్(మనసులో మాట)అక్టోబర్ 14:**

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలు 2025 గోడ పత్రికను మంగళవారం జిల్లాఉప విద్యాశాఖ అధికారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డిఇఓ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలు సందర్భంగా నిర్వహించు టెస్ట్, ఇతర కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు బాధ్యత పడాలన్నారు. కార్యక్రమాలు విద్యార్థుల్లో సైన్స్ ఆసక్తిని పెంపొందిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచు కోవడంలో సంబరాలు ఎంతో ఉపయోగపడతా యాన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.వి.ఎస్. పి. వర్మ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము రాష్ట్రంలోని పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులకు ఈ చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా



పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18వ తేదీన, మండల స్థాయిలో నవంబర్ 1వ తేదీన, జిల్లాస్థాయిలో నవంబర్ 23వ తేదీన, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సంబరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది విద్యార్థులు వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులు, జిల్లా నాయకులు, ఉమామహేశ్వర రావు, వెంకట అప్పారావు ఇతర అధికారులు పాల్గొన్నారు

# డైట్ కళాశాల ప్రొఫెసర్ కి అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం

**అనకాపల్లి, అక్టోబర్ 14 (మనసులో మాట):**

అనకాపల్లి దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్)- అటానమస్ కళాశాలకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వి. వెంకట ఫణిబాబు కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు %-% 2025 అందుకున్నారు. డైట్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ వి. వెంకట ఫణిబాబు డీన్ అకాడెమిక్స్ గా భాద్యతలు నిర్వహిస్తున్నారు. విజయవాడ లోని హొటల్ మినర్వా గ్రాండ్ లో సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ అధ్వర్యంలో ఈ అవార్డు ను ప్రదానం చేశారు. భారతదేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి మరియు పలు దేశాల నుంచి సుమారు 2000 మంది ప్రొఫెసర్ను పాల్గొన్నారు.అభ్యర్థులలో ఫైనలిస్టులు గా ఎంపికైన వారిలో డాక్టర్ వి. వెంకట ఫణిబాబు మొదటి స్థానం సాధించి ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డునుఅందుకున్నారుఈ అవార్డును భారత ప్రభుత్వ ఎఐసిటిఇ యొక్క చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ మరియు




విద్యామంత్రిత్వ శాఖ అనువంది ఏఐ సిఇఓ డాక్టర్ బుద్ధా చంద్ర శేఖర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కరరావు నుంచి అందుకున్నారు. ఈ విశిష్ట విజయంపై దాడి విద్యాసంస్థల ఛైర్మన్ దాడి రత్నాకర్ డాక్టర్ ఫణి బాబు ని అభినందిస్తూ తమ కళాశాల ఆచార్యులకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఎంతో గర్వ కారణమని ఇది కళాశాలలో పాటిస్తున్న ప్రమాణాలకు ప్రతీక అని తెలియజేసారు. అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు , డైట్ ప్రధాన మండలి సభ్యులు, అధ్యాపక బృందం తదితరులు ప్రొఫెసర్ వెంకట ఫణిబాబు కు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు

# అధ్వాన స్థితిలో ఉన్న చోడవరం-మాడుగుల రహదారి

**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**
**కొణతాల హరనాథ్ బాబు నిరహరదీక్ష కు సన్నద్ధం**



**అనకాపల్లి, (మనసులో మాట)అక్టోబర్ 14:**అనకాపల్లి జిల్లా లోని వెంకన్న పాలెం నుంచి చోడవరం, మాడుగుల రహదారి గుంతలు తో అధ్వనంగా తయారయ్యింది. ఈ రహదారి లో ప్రయాణం నరకయాతన పడవలసి వస్తోంది. అంతేకాదు ఈ రహదారి లో ప్రయణించే ద్విచక్ర వాహనదారులుతరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితి లలో ఇటు ప్రజాప్రతినిధులకు గాని, అటు ఆదికారులకు గాని పట్టనట్టు ఉంది. ఇదిలావుంటే ఇదే రహదారి లో వడ్డాది సమీపంలో ని రెండు వంతెనలు నిర్మాణం చేపట్టవలసి వుంది. వీటి సాధన కోసమే చోడవరం తహశీల్దార్ కార్యాలయ సమీపంలో సర్వేజనా సుఖినోభవంతు మేధా అభ్యుదయ సమితి అధ్యక్షులు పెంటకోట జగదీశ్ సౌజన్య%శీ% తో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణతాల హరినాథ్ బాబు నిరహరదీక్ష చేపట్టనున్నట్టు వెల్లడించారు

# బిజెపి అధ్వర్యాన ఇంటింటా స్వదేశీ కార్యక్రమం



**బిజెపి నేత పూడి తిరుపతిరావు పిలుపు**

**అనకాపల్లి, అక్టోబర్ 14 (మనసులో మాట):**భారతీయ జనతా పార్టీ ( బిజెపి) అధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించాలని ఆ పార్టీ నేత పూడి తిరుపతిరావు పిలుపు నిచ్చారు.అనకాపల్లి లో పార్లమెంటు సభ్యులు సిఎం రమేశ్ కార్యాలయం లో మంగళవారం ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమ నేపథ్యంలో బిజెపి జిల్లా అద్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అద్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథి పూడి తిరుపతిరావు మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ లో బాగంగా ప్రధాని నరేంద్రమోడీ ఆశయాలకు అనుగుణంగా స్వదేశీ వస్తువులను వినియోగించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్ పాకలపాటి రవిరాజు, కన్వీనర్లు ఉడా రమేశ్, పైలా అమ్మాజీ, చిన్నారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, జిల్లా ప్రదాన కార్యదర్శులు బొడ్డేడ నాగేశ్వరరావు, గొర్లె రామునాయుడు, బి రత్నభరత్ , జిల్లా కోశాధికారి ఎం ఎం నాయుడు, అధికసంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ తీరుపై ఎక్సైజ్ శాఖ ఖండన

**విజయనగరం, (మనసులో మాట)అక్టోబర్ 14:**

:రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయం వద్ద చేసిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పత్రికల్లో ప్రచురితమైన కొన్ని అంశాలపై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ విజయనగరం జిల్లా తరఫున ఖండిస్తుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ 2024 అక్టోబర్ 16 నుంచి అమలులోకి తీసుకురావడం జరిగింది అప్పటినుంచి ప్రభుత్వ మరియు ఎక్సైజ్ శాఖ కీ పరామ్మెన్స్ ఇండికేటర్స్ కింద నవోదయం, అనధికార మద్యాన్ని నిర్మూలించడం, నాణ్యమైన మద్యాన్ని అందించడం మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే అందించడం వంటి నాలుగు ప్రధాన లక్ష్యాలను అమలు చేసే దిశగా అహర్నిశలు నిబద్ధతతో పనిచేస్తుంది ఇందులో భాగంగా విజయనగరం జిల్లా లో గల అన్ని నాటు సారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మే 31 నే సారా రహిత జిల్లాగా ప్రకటించడం జరిగింది. నవోదయం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరకాలం 84కేసులు నమోదు చేసి 84 మందిని అరెస్టు చేసి 1330 లీటర్ల.బెల్లం ఊట ధ్వంసం చేసి 214 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకుని రెండు.వాహానాలను జప్తు చేయడం జరిగిందిఅలాగే అనధికార మద్యం దుకాణాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తూ ఈ సంవత్సర కాలంలో 1055.కేసులు నమోదు చేసి .1056 వ్యక్తులను అరెస్టు చేసి1977 లీటర్ల.అనధికార మద్యమును స్వాధీనం చేసుకుని రెండు వాహనాలు సీజ్ చేయడం జరిగింది. ఈ కేసులలో దొరికిన మద్యం నమూనాలు1055.కూడా రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నం లో గల ఎక్సైజ్ లాబరేటరీ కి పంపించి నివేదికలను తెప్పించడం జరిగింది. ఏ ఒక్క కేసు నందు కూడా కల్తీ మద్యం ఆనవాళ్లే గుర్తించబడలేదు అలాగే ల్కెసెన్సుడు మద్యం దుకాణాలు మరియు బార్ల నందు క్రమం తప్పకుండా శాంపిల్స్ సేకరించి .1766 నమూనాలు ల్యాబ్ టెస్ట్ చేయడం జరుగింది ఈ సందరరేలో కూడా ఎక్కడ కల్తీ మద్యం ఉన్నట్టు గుర్తించబడలేదు అంతేకాకుండా మద్యం అమ్మకాల్లో గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 17 శాతం పెరుగుదల కనిపించింది దీనిని బట్టి జిల్లాలో కల్తీ మద్యం ఆనవాలు ఎక్కడా లేదని తెలిపారు. మరియును వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చి రిట్కెలర్స్ వివరాలు, మద్యం ధర మరియు మద్యం నాణ్యత ను తెలుసుకొనే అవకాశం కల్పించి బడిరది

# ప్రకృతి వ్యవసాయం బయో రిసోర్స్ పర్సన్లకు శిక్షణ

**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 14 (, మనసులో మాట):** కశింకోట మండలంలోని సుందరయ్య పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయం బయో రిసోర్స్ పర్సన్ లకు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రకృతి వ్యవసాయం వనరుల కేంద్రం నిర్వాహకురాలు అరుణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే కషాయాలు, ద్రావణాలు తయారీ పై అవగాహన కలిగించారు. ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం పని తీరుపై కూడా అవగాహన కలిగించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయం అధికారి సిహెచ్ లచ్చన్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను రైతులకు



క్షేత్రస్థాయిలో తెలియజేసి ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తిరాజు, సిబ్బంది డి రమణ, గంటా వెంకట అప్పారావు, రామ గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ఓ విశాఖ జిల్లా మహాసభను విజయవంతం చేయండి

**పెందురి (మనసులో మాట)అక్టోబర్ 14:**

విశాఖ పౌర గ్రంథాలయంలో అక్టోబరు 15న జరిగే పిడిఎస్ఓ విశాఖ జిల్లా మహాసభను విజయవంతం చే యాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి షేక్ షఫీ ఉల్లా, పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు పి విశ్వనాధ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెందుర్తి బీసీ హాస్టల్ లో మహాసభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మీడియాతో మాట్లాడుతూ...పెందుర్తి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు సరిపడా గదులు లేవని, అదనపు గదులు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే పెందుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా ప్రభుత్వ వసతి గృహాలను అందుబాటులోకి




తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సుబ్బయ్య, పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ తదితరులు ప్రసంగిస్తారని, విద్యార్థి, మేధావులు, ప్రజాతంత్ర వాదులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ సభ్యులు వసంత్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## కల్తీమద్యం ప్రధాన సూత్ర దారి వై.ఎస్. జగన్ పాత్రధారి జోగి రమేష్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి

**డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ 67 వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస రావు డిమాండ్.**



**గాజువాక(మనసులో మాట)అక్టోబర్ 14:**కల్తీ మద్యా న్ని ప్రోత్సహిస్తూ తదర్వా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలలో అస్థిర పాలు చేయాలని కుట్రలు పన్నిన పులివెందుల ఏ మ్మెలేజగన్ మోహన్ రెడ్డి పైన ఆయన చెంచా పాత్రధారి జోగి రమేష్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు 67 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గాజువాక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పలువురి టీ డి పి నాయకులు సమావేశమై వై.సి.పి చేస్తున్న కుట్రలు కుంత త్రాలు నీచమైన రాజకీయాలు ఎండగట్టాలని తీర్మానించారు.. రాజకీయాలలో కొనసాగే నైతిక అర్హత జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో వైస్సార్సీపీ పార్టీ కోల్పోయింది అని అన్నారుఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు తమిరి శివప్ర సాద్ రావు , వార్డ్ అధ్యక్షులు సింగూరు అనంత్, అక్కిన లక్ష్మణరావు, గాజువాక నియోజక వర్గ టీడీపీ ప్రతినిధులు బొడ్డ వెంకటరమణ,దొడ్డి సత్యారావు, బైపిల్లి గాంధీ,సింగంపల్లి దేవుడు, గుర్రం నూకరాజు, మాతా సంతోషి, రాష్ట్ర అగ్నికులక్షత్రియ డైరెక్టర్ అంగ కృష్ణ, టీడీపీ బి.సి. నాయకులు పోతిన వెంకటేశ్వర రావు, అజయ్ చౌదరి, పచ్చికూర్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## విఓఎ ల కాల పరిమితి సర్కులర్ నిలిపివేతపై విజయోత్సవం

**అనకాపల్లి రూరల్, (మనసులో మాట)అక్టోబర్ 14:**

డ్వాక్రా వెలుగు వివోఏ (విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్) లు మూడు సంవత్సరాల పూర్తయిన వారిని తొలగించాలనే గత ప్రభుత్వం 27 నవంబర్ 2019 లో తీసుకొచ్చిన సర్కులర్ నెంబర్ 1021616 ను నిలుపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఏపీ వెలుగు వివోఏ యానిమేటర్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం సిఐటియు కార్యాలయంలో విజయోత్సవ సభ జరిగింది. కేక్ కటింగ్ చేసుకుని స్వీట్లు పంపించేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపా దేవి, జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని గత ఆరేళ్లుగా సుదీర్ఘ పోరాటాల నేపథ్యంలో కూటమీ ప్రభుత్వం హామీ మేరకు సర్క్యులర్ నిలుపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజకీయ వేధింపులు, తొలగింపులు జరక్కుండా నిలవరించవచ్చని వారు తెలియజేశారు. అనకాపల్లి జిల్లాలో ప్రస్తుతం 1292 మంది వివోఏలు 39,579 స్వయం సహాయక సంఘాలను ఆర్గనైజ్ చేస్తున్నారని, వీటన్నిటికీ నిరంతరం గత 20 ఏళ్లుగా అన్ని రకాల సేవలను అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకొని వెళ్తున్నారని అన్నారు. మిగిలిన సమస్యల పట్ల కూడా ప్రభుత్వ



సానుకూలంగా స్పందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆన్లైన్ వర్క్ లకు 5జి మొబైల్ తో పాటు డేటాను ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు, ప్రతినెల 5వ తేదీ నాటికి గౌరవ వేతనం చెల్లింపు, గ్రూప్ ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు, హెచ్ ఆర్ పాలసీ అమలు వంటి సమస్యలు పై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కె- ర్యాంప్’.. ఆ విషయంలో నాది గ్యారెంటీ: కిరణ్ అబ్బవరం

**భీమిలి,(మనసులో మాట)అక్టోబర్ 14:**

కిరణ్ అబ్బవరం హీరోగా నూతన దర్శకుడు జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రం ‘కె- ర్యాంప్’ యుక్తీ తరేజా హీరోయిన్. ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా.. విశాఖ పట్నం లోని గ్రీన్ పార్క్ హొటల్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కిరణ్ పాల్గొన్నారుఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. “కె- ర్యాంప్’ మూవీని మేమంతా ఇప్పటికే చూశాం. సినిమా చూస్తూ అన్ని వయసుల వారు చాలా ఎంజాయ్ చేశారు. సినిమా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. కథలో ఉన్న వినోదాన్ని సెట్స్‌లోనూ ఫీల్ అయ్యాం. మళ్లీ కాలేజ్‌కు వెళ్లినట్టుగా అనిపించింది. హీరోయిన్ యుక్తి పెర్ఫామెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. సినిమాలో మా ఇద్దరి క్యారెక్టర్లు ఎలా ఉంటాయో.. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలతో మీకు అర్థమై ఉంటుంది“జైన్స్ నాని.. మహేశ్ బాబు అభిమాని, నేను పవన్ కల్యాణ్ ఫ్యాన్. ఈ ఇద్దరి హీరోల ఫ్యాన్స్ మధ్య ఉండే వార్ స్పెషల్. మళ్లీ వాళ్లే మంచి స్నేహితులవుతారు. జైన్స్, నేను అలాగే మిత్రులుగా మారాం. ఈ మూవీ ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది. అది నా గ్యారెంటీ. ఎక్కడా ఇబ్బంది పడరు. ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’, ‘వెంకీ’, ‘రెడీ’.. ఈ సినిమాల్లాగే మా ‘కె ర్యాంప్’నూ మళ్లీ మళ్లీ చూస్తారని అనుకుంటున్నా” అని అన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 15 అక్టోబర్ 2025


# అంబరాన్నంటిన 'కోకనాడ షాపింగ్' సంబరాలు

**- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా..**



**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 14:** తగ్గిన జీఎస్టీ ధరలపై అవగాహన కల్పించే లక్ష్యంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా అధికారి యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 19 వరకు కాకినాడ పైడా చలమయ్య కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న కోకనాడ షాపింగ్ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. గృహోపకరణాలు, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ వస్తువులు, సోలార్ ప్యానల్స్, చేనేత వస్త్రాలు, హస్తకళా వస్తువులు, ఆరోగ్యానికి సంబంధించిన మందులు ఇతర అంశాలలో జీఎస్టీ కి సంబంధించి తగ్గిన ధరలపై ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జీఎస్టీ ధరలపై అవగాహన పెంపొందించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో భాగంగా నేత్రాలయ నాట్య కళ అకాడెమీ చిన్నారుల బృందం నిర్వహించిన కూచిపూడి నృత్యం, జలగడ్డల తిరుమలరావు (తబలా), ఉప్పల నానాజీ (ఫ్లూట్), రామచంద్రాపురం ప్రేమానందం బుర్రకథ కళాబృందం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ పట్టణ బీజేపీ సీనియర్ నాయకుడు ఎన్ మాలకొండయ్య, విశ్రాంత తహసీల్దార్ కే గౌరినాయుడు, కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయ అధికారి సుబ్బారావు తదితరులు చేతుల మీదుగా కళాకారుల బృందాలకు మెమొంటోలు అందజేశారు.












# ఇంకా అందుబాటులో 8.19 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక

**- మాన్సూన్ సీజన్ నేపథ్యంలో..**

**- ఇసుక లభ్యతపై ప్రజల అభిప్రాయాలపై నివేదిక ఇవ్వాలి**

**- జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు**




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** ఇసుక ఆపరేషన్లలో పారదర్శకత, చట్టబద్ధత తప్పనిసరి అని, ప్రజల సంతృప్తి కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక లభ్యతకు ఎటువంటి ఇబ్బందులు లేవని, నిర్మాణ పనుల కోసం అవసరమైన ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సమృద్ధిగా అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లా పరిధిలో 29 స్టాక్ పాయింట్లలో మొత్తం 9,96,736 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉండగా, ఇప్పటి వరకు 5,20,397 మెట్రిక్ టన్నులు వినియోగమైంది. ప్రస్తుతం 4,76,339 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వివరించారు. ఇతర జిల్లాలకు కేటాయించిన 8 స్టాక్ పాయింట్లలో 3,92,434 మెట్రిక్ టన్నులలో 49,914 ఎంటీ వినియోగమై, ఇంకా 3,42,520 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గోదావరి నదిలో నీటి స్థాయిలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాల వరకూ ఓపెన్ రీచ్‌లలో డీ%-%సిల్టేషన్ త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వబడవని అన్నారు. అయితే నిర్మాణ పనుల అవసరాలకు తగినంత ఇసుక లభ్యత ఉందని స్పష్టం చేశారు. జిల్లాలోని 66 రీచ్‌లలో 14 ఓపెన్ రీచ్‌లు (మాన్యువల్) ద్వారా 9,60,012 ఎంటీ అనుమతులు ఇవ్వబడ్డాయని, అందులో ఇంకా 1,68,850 ఎంటీ అందుబాటులో ఉందన్నారు. 9 ఓపెన్ సాండ్ రీచ్‌లు (సెమీ మెకనైజ్డ్) లో 53,55,540 ఎంటీలలో 39,90,893 ఎంటీ ఇంకా అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే పట్టా ల్యాండ్లలో డీకాస్టింగ్ రీచ్‌లు ద్వారా 3,73,671 ఎంటీ లలో 1,99,115 ఎంటీ ఇసుక అందుబాటులో ఉందన్నారు.

జిల్లాలో 31 డీ%-%సిల్టేషన్ పాయింట్లలో 46,19,500 ఎంటీ ఇసుక కేటాయింపులు జరగగా, అందులో 17,60,709 ఎంటీ ఇంకా అందుబాటులో ఉందన్నారు. అదనంగా మరో 9 డీ%-%సిల్టేషన్ రీచ్‌లకు 15,97,000 ఎంటీ అనుమతులు ఇచ్చామన్నారు. మాన్సూన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జూన్ 1 నుండి అక్టోబరు 15 వరకు త్రవ్వకాలు నిలిపివేయబడ్డాయని, ఆ మేరకు గతంలో ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. ప్రస్తుతం వరద నీటి స్థాయిలు తగ్గిన వెంటనే త్రవ్వకాలు తిరిగి ప్రారంభించనున్నట్లు , ఆ మేరకు మార్గదర్శకాలు అనుసరించి అనుమతులు ఇస్తామని తెలిపారు. 4 లక్షల క్యూసెక్కుల కంటే తక్కువ నీటి నిల్వ ఉన్నప్పుడు మాత్రమే త్రవ్వకాలకు అనుమతి ఇవ్వబడుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. మాన్సూన్ తర్వాత సాండ్ ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఇతర జిల్లాల అనుభవాల నుంచి ఉత్తమ పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. చట్ట బద్ధమైన అనుమతులు ప్రాసెస్‌ను వేగవంతం చేయాలని, అన్ని దశలకీ ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. పట్టా ల్యాండ్లలో డీకాస్టింగ్ త్రవ్వకాలు అధికారుల పర్యవేక్షణలో, ఎన్జీటీ మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే క్రిటికల్ పాయింట్లపై సమగ్ర నివేదిక సమర్పించాలని, ప్రజల అభిప్రాయాలపై వాస్తవ పరిస్థితులకు సంబంధించిన ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ఇసుక విక్రయ ధర నియంత్రణ, అక్రమ రవాణా కార్యకలాపాలు, అధిక లోడుతో రవాణా, స్పిల్లింగ్ వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సాండ్ ట్రాన్స్‌పోర్ట్, త్రవ్వకాలు, డ్రెడ్జింగ్ ఆపరేషన్లను కట్టడి చేయాలని ఆమె సూచించారు. ఇప్పటి వరకు 247 వాహనాలను బ్లాక్ లిస్ట్ చేసి రూ.80 లక్షల జరిమానాలు విధించగా, 1,675 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేశామని అధికారులు వివరించారు. అదే విధంగా జిల్లాలో 35 డ్రెడ్జింగ్ బోట్లు, 27 సాధారణ బోట్లు, 3 ప్రొక్లైనర్లు గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, అదనపు ఎస్పీ డీ మురళీ కృష్ణ, జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, పీసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం శంకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బీవీ గిరి, గ్రౌండ్ వాటర్ డీడీ వై శ్రీనివాస్, ఇరిగేషన్ డీఈ కే ఆనంద్ బాబు, మైన్స్ శాఖ అధికారులు విఘ్నేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తిరుపతి, విశాఖపట్నంలలను గుర్తించండి

**- మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు (మనసులో మాట), అక్టోబరు 14:** ఉదయ్ పూర్ లో జరిగిన అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరిగిన సమావేశంలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు.సముద్రతీర, మెరైన్ గమ్యస్థానం గా విశాఖ, అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏపీలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలున్నాయి దేశ పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత సహకారం అందించాలని కోరారు.అలాగే కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం అద్భుత పురోగతి సాధిస్తుందని వెల్లడించారు.ఇంకా ఆయన మాట్లాడుతూ జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ప్రకటించారు. దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 14, 15 తేదీల్లో జరుగుతున్న రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ మారియట్ హోటల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరుగుతున్న సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మిషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతి లను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాదిస్తున్నామని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబింపజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పేరా సముద్రతీర, మెరైన్ గమ్యస్థానం గా విశాఖ,అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పలు విషయాలు మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ చారిత్రాత్మక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-29 నూతన పర్యాటక విధానం ప్రకటించిందని తద్వారా సమగ్ర, పెట్టుబడి-ఆధారిత విధానాన్ని అవలంబిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గడిచిన 15 నెలల్లో దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పాటు తాజ్, ఐటీసీ, ఒబెరాయ్, హిల్టన్, లెమన్ ట్రీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లతో కూడిన 21 హోటల్ మరియు రిసార్ట్ ప్రాజెక్టులను ఏపీకి వచ్చేలా ఆకర్షించామన్నారు. రూ.4,500 కోట్లతో ఈ ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 18,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టించామన్నారు. అంతేగాక గ్రామీణ,గిరిజన పర్యాటక సర్క్యూట్‌లలో 10,000 హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీకి ప్రత్యేకమైన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్) నమూనా ద్వారా పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధిని ఏకీకృతం చేస్తున్నామని తెలిపారు. తద్వారా స్థానిక సంఘాలు, వ్యాపారవేత్తలు, అంతర్జాతీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువచ్చి కలిసి పని చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు.



# ప్రజా వంచన ప్రభుత్వం

**- మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ**

**- రాజవోలులో రచ్చబండ**

**- కల్తీ మద్యంపై కోటి సంతకాల ఉద్యమం**

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14 :** నోటికొచ్చిన హామీలు ఇచ్చి ప్రజలను వంచనకు గురి చేసిన కూటమి ప్రభుత్వ పాలకులను తూర్పుర పట్టాలని, ప్రజలకు జరిగిన మోసాన్ని వైసీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నక్కా రాజబాబు ఆధ్వర్యంలో మంగళవారం రాజవోలు గ్రామంలో వైసీపీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వ కల్తీ మద్యంపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైసీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను ఇంకా మభ్యపెడుతూనే పాలన సాగిస్తోందని ముఖ్య అతిథిగా హాజరైన చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అంతా పాలకుల దుర్నీతిని, అక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆరోపించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాకినాడ ఎస్ఈజెడ్ భూముల రైతులకు బదిలీ ప్రక్రియలో..

**- రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు..**

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 14:** కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతుల పేరున బదిలీ ప్రక్రియకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ.. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాకినాడ కేఎస్ఈజెడ్ రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుందన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కాకినాడ ఎస్ఈజెడ్ లిమిటెడ్ ద్వారా రైతులకు బదిలీ చేయాల్సిన 2,180 ఎకరాల భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయించబడ్డాయని ఆయన తెలిపారు. ఈ మినహాయింపు 1899 స్టాంపు చట్టం సెక్షన్ 9 (1)(ఏ), 1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 78 ప్రకారం అమలు చేయబడుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా తెలిపిందన్నారు. ఈ మినహాయింపు కేవలం రైతుల పక్షాన జరిగే భూమి బదిలీలకు మాత్రమే వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. డెవలపర్లు, యూనిట్లు లేదా స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ఈజెడ్) అభివృద్ధి కార్యక్రమాల కోసం జరిగే లావాదేవీలకు మాత్రం ఈ మినహాయింపు వర్తించదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం పెంచే సానుకూల చర్యగా నిలుస్తుందని, రైతులు తమ భూముల బదిలీ ప్రక్రియలో ఈ మినహాయింపు నిబంధనలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# అడపా మరణం జర్నలిజానికి తీరని లోటు

**- రాజమండ్రిలో పాత్రికేయుల సంతాపం**




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** జర్నలిజంలో నైతిక విలువలు పాటిస్తూ, ఎందర్నో జర్నలిస్టులుగా ప్రోత్సహించిన సీనియర్ పాత్రికేయుడు అడపా అప్పారావు మరణం జర్నలిజానికి తీరని లోటని పలువురు సీనియర్ పాత్రికేయులు సంతాపం తెలిపారు. జర్నలిస్టు అడపా అప్పారావు సంతాప సభ 'ది రాజమండ్రి ప్రెస్ క్లబ్' లో మంగళవారం నిర్వహించారు. అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రెండు నిముషాలు మౌనం పాటించి, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అప్పారావుతో తమకున్న అనుబంధాన్ని మిత్రులు గుర్తు చేసుకున్నారు. రాజకీయ కథనాలు అందించడంలో అప్పారావు శైలి అందరినీ ఆకట్టుకునేదని వక్తలు గుర్తు చేసుకున్నారు. నాటి జర్నలిజం విలువలు, నైతికత ఇప్పుడు ఎక్కడా కనిపించడంలేదని, సీనియర్ పాత్రికేయులు అనుభవాలను గ్రంథస్తం చేయడం ద్వారా భావితరాలకు కొన్ని జర్నలిజం మెలుకువలు తెలియజేసేందుకు అవకాశాలు ఉంటాయని పలువురు సూచించారు. ఈ సంతాప సభకు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఎం శ్రీరామమూర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారధి నేతృత్వం వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, సీనియర్ పాత్రికేయులు పీ నవీన్, జీ భూషణ్ బాబు, వీఎస్ఎస్ కృష్ణ కుమార్, శైలేంద్ర, సన్నిధానం శాస్త్రి, ఎం శ్రీనివాసరెడ్డి, ఎన్ఎన్ఎన్ సత్యనారాయణ, దేవులపల్లి రామలింగం, పాత్రికేయులు ఎనుముల విశ్వనాథం, టీవీ9 సత్య, మహా టీవీ సతీష్, ఎసిటీ రామకృష్ణ, రత్న కిషోర్, ఏబీసీ కిషోర్, సోమరాజు, కెమెరామెన్ రసూల్, ఫొటో గ్రాఫర్లు బాబి, సత్యనారాయణ తదితరులు పాల్గొని అప్పారావుకి నివాళులర్పించారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

**- భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలక మండలి వ్యవహరించాలి**

**- సత్యనారాయణ స్వామి ఆలయం నూతన కమిటీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలక మండలి వ్యవహరించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. దేవదాయ శాఖ ఆధీనంలోని స్థానిక ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన పాలక మండలి సభ్యులు స్థానిక తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా నియచబడిన సభ్యులు మళ్ల వెంకటరాజు, నక్కెళ్ల హరి ప్రసాద్, కోల రామచంద్రరావు, పెండ్యాల ఉమామహేష్, శీలం సత్యనారాయణ, కొప్పల రామేశ్వరి, తంగెళ్ళ పద్మావతి, కల్లూరి సూర్యనాగ వెంకట అన్నపూర్ణ, అరవ సువర్చల, వంజరపు శంకర్, ఉప్పులూరి సూర్య కుమారిలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు వారికి ఇబ్బంది లేకుండా కావాల్సిన సౌకర్యాలు కల్పించి, భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలన సాగించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చేతుల పరిశుభ్రతా దినోత్సవం

**- మేజిక్ బస్ ఆధ్వర్యంలో..**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** నేడు (బుధవారం) ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాధారణ ఆరోగ్యం కోసం చేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం 'మేజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ' స్థానిక లాలా చెరువు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. మ్యాజిక్ బస్ ట్రైనర్ మానిటరింగ్ ఆఫీసర్ ప్రియాంక మాట్లాడుతూ పరిశుభ్రతను ప్రోత్సహించడం..ముఖ్యంగా ఆహారం తినే ముందు, తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని యూ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మే 5, అక్టోబరు 15 న చేతుల పరిశుభ్రతా దినోత్సవం నిర్వహిస్తారని, ఈ సంవత్సరం నినాదం "మన చేతులు, మన భవిష్యత్తు!" గా నిర్ణయించారన్నారు. చేతుల పరిశుభ్రత అనేది ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, చేతులు కడుక్కోవడం ద్వారా ఫుడ్ పాయిజనింగ్ వంటి అనేక అనారోగ్యాలను నివారించవచ్చు అన్నారు. మ్యాజిక్ బస్సు వారు విద్యార్థులకు సబ్బు హ్యాండ్ వాషింగ్ లోషన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్సు ప్రతినిధి దివ్య, ఉపాధ్యాయులు మిద్దె సూర్యనారాయణ, పీవీవి రమణ, వైఎన్ శ్రీదేవి, బీ శ్రీదేవి, మోటూరి మంగారాణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కౌశల్ క్విజ్ పరీక్షలు

**- మేకా సుసత్య రేఖ**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రతిభా పాటవాలు, సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికితీ సేందుకు కౌశల్ క్విజ్ పోటీలు దోహదపడతాయని కౌశల్ క్విజ్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ మేకా సుసత్య రేఖ తెలిపారు. భారతీయ విజ్ఞాన మండలి, అప్కాస్ట్ సై న్స్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. కౌశల్ రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలు-2025 నవంబరు 1 నుంచి పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాలుగు విభాగాలుగా జరిగే పోటీల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విజేతలకు నగదు బహుమతులు అందజేస్తారు.

**పాఠశాల స్థాయి పరీక్షలు ఇలా...**

పాఠశాల స్థాయిలో క్విజ్ పోటీలను 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తారు. వారిలో ఒక్కో తరగతికి ముగ్గురు విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయాలి. రీల్ పోటీలకు పదవ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులు. పోస్టర్ కాంపిటీషన్-1 పోటీలను 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించి ఇద్దరిని మాత్రమే ఎంపిక చేయాలి. పోస్టర్ కాంపిటీషన్-2 పోటీలను 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించి ఇద్దరిని ఎంపిక చేయాలి. క్విజ్, రీల్ కాంపిటీషన్, పోస్టర్ కాంపిటీషన్లో పాల్గొనే విద్యార్థులకు స్కూల్ లెవెల్లోనే ఆన్ లైన్ పరీక్ష రాయాల్సి ఉంటుంది. క్విజ్ పోటీలకు ఎస్సీఈఆర్టీ సిలబస్ అక్టోబరు వరకు ఉంటుంది. పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షలో ప్రతి తరగతి నుంచి క్విజ్ కి 20 మంది, రీల్ కు 20 మంది, పోస్టర్-1కు 20 మంది, పోస్టర్-2కు 20 మంది చొప్పున జిల్లాస్థాయి పోటీలకు ఫైనల్ గా ఎంపిక చేస్తారు. నవంబరు 1, 3, 4 తేదీల్లో స్కూల్ లెవెల్ పరీక్షలు నిర్వహిస్తారని సుసత్య రేఖ తెలిపారు.

## రాష్ట్ర రజక మహిళా సంఘ అధ్యక్షురాలిగా స్రవంతి



**ఎటపాక (మనసులో మాట), అక్టోబరు 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు చాటపర్తి పోసిబాబు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రజక సంఘాల కమిటీల ఏర్పాటులో భాగంగా నందిగామ గ్రామం నుండి పునుగుపాటి స్రవంతిని రాష్ట్ర రజిక మహిళా అధ్యక్షురాలిగా ప్రకటించారు. దానితో విలీన మండలాల్లోని రజకులను గుర్తించి పదవి ఇవ్వడం పట్ల రజక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం (మనసులో మాట), అక్టోబరు 14 :** పాడి పరిశ్రమ అభివృద్ధికి పోషక విలువలు కలిగిన ప్రోటీన్ టోటల్ మిక్సర్ రేషన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థాని కలెక్టరేట్ నందు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు జిల్లా సహకార శాఖ సిబ్బందితో సంయుక్తంగా సమావేశం నిర్వహించి పాల దిగుబడిని పెంచే దిశ గా మిశ్రమ దానా సరఫరా కై కార్యాచరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో పాడి పరిశ్రమ అభి వృద్ధికై ప్రాథమిక వ్యవసా య సహకార పరపతి సంఘాల ద్వారా మిశ్రమ దానాను లాభాపేక్ష లేకుండా రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ముందుగా సంఘాల పరిధిలో గేదెలు యూనిట్లను గుర్తించి ముందుగా కంపెనీల ద్వారా ఎంపిక చేసిన టెండర్లకు అనుగుణంగా దానాలు ఆయా సహకార సంఘాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అక్కడినుంచి పాడి రైతులు కొనుగోలు చేసుకుని తమ పశువులకు పోషక విలువలు కలిగిన దానాను అందించి అధిక పాల దిగుబడిని పొందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు వ్యవసాయ యాంత్రీకరణ వచ్చిన తర్వాత పాడిప రిశ్రమ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ యంత్రాల కోత వల్ల ఎండు గడ్డి దొరకని పరిస్థితి ఏర్పడి పాడి రైతు లు పశు గ్రాసం కోసం ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అధిక ధరను హెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేప థ్యంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జిల్లాలో పాడి రైతులకు తక్కువ ధరలకు దాణాను అందించే దిశగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామన్నా రు. గోదావరి వరదలు, తుఫాన్ల సమయంలో పాడి రైతులు ఇబ్బందుల సమ స్యలను పశు సంవర్ధకశాఖ అధికారులతో పలు మార్లు జిల్లా యంత్రాంగం దృష్టికి తేవడం జరిగింద న్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ తక్కువ ధరకు నాణ్యమైన పశు దాణాను ఏ విధంగా అందించగలమనే దానిపై పలు మార్లు చర్చ లు జరిపారన్నారు. తాజా గా పశుదాణాను తయారు చేసే సంస్థలతో మాట్లాడి తక్కువ ధరకు నాణ్యమైన పశు దాణాను పాడి రైతుల కు అందించేలా ఒప్పందం చేసుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతాంగానికి ఆర్థిక పరమైన సేవలందించే సొసైటీల ద్వా రా ఎరువుల విక్రయాలు జరుగుతున్నా యని ఆ సొసైటీల ద్వారానే పశు దాణాను కూడా పాడి రైతులకు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. దీనిపై సహకార సంఘ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించా మన్నారు. జిల్లా లో పైలట్ ప్రాజెక్టుగా ఏడు నియోజక వర్గాల పరిధిలో తొమ్మిది ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘా లలో సంబంధిత దాణా తయారీ పరి శ్రమ లతో ఇప్పటికే సంప్రదింపులు పెరిగాయన్నారు. జిల్లావ్యా ప్తంగా ఎరువులు అధికంగా విక్రయించే 9 సొసైటీల ద్వారా దాణాను కూడా విక్రయించాలని నిర్ణయిం చామన్నారు. ఈమేరకు మొదటి దశలో ఏడు నియోజకవర్గాల్లోని 9 సొసైటీల్లో పశుదాణాను ఏర్పాటుచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. సమీకృత దాణాతో పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుం దని పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ కొత్త ఆలోచన ఫలించే విధంగా చర్చలు జరిగా యన్నారు. సమీకృత దాణాలో అన్ని రకాల మిటమిన్లతో కూడిన పదార్థాలు ఉంటాయన్నా రు. 8 లీటర్లు నుంచి 10 లీటర్ల పాలిచ్చే పశువులకు రోజుకు 2 కిలోలు చొప్పున దాణాను పెడితే సుమారు లీటరు నుంచి అరలీటరు వరకు పాలు పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు డిడి కే మూర్తి, ఏడి ఉమా మహేశ్వర్ రెడ్డి సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ



**జగ్గంపేట (మనసులోమాట), అక్టోబర్ 14** కాకినాడ జిల్లా జగ్గంపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకిలీ మద్యం విక్రయాలు మరియు ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట నరసింహం సమక్షంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ ఆదేశాల మేరకు,పార్టీ నాయకులు జగ్గంపేట పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జగ్గంపేట పోలీస్ స్టేషన్ వరకు నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన నిరసనలో పార్టీ నాయకులు తమ డిమాండ్లను సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో ఆన్ లైన్ సర్టిఫికేషన్ కోర్సులు




**గండేపల్లి (మనసులోమాట), అక్టోబర్ 14** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సోలార్ సిస్టం డిజైన్ గురించి, సూర్యరశ్మిని ఉపయోగించి సోలార్ పవర్ ని ఎలా జనరేట్ చేయాలి మరియు ఇంటెలిజెంట్ ఆల్గోరిథమ్స్ ఉపయోగించి సోలార్ పవర్ సిస్టం సామర్థ్యాన్ని ఏవిధంగా పెంచాలో అన్న అంశం పై శిక్షణ తరగతులను నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డా. బి. రజని, డా. కె.కె. పవన్ కుమార్, డా. నలాది. రాంబాబు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపకల్పన జరిగింది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు మరియు పరిశోధన నిపుణులు సోలార్ సెల్ డిజైన్ గురించి వాటి ప్రాముఖ్యత మరియు తాజా పరిణామాలను అధ్యయనం చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం 5 రోజుల వరకు ఈ నెల 13 నుంచి 17 వరకు సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు కొనసాగుతుందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సిలర్ డా. ఎం బి శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సిలర్ (అకాడెమిక్) డా. ఎం రమాశ్రీ, ప్రో .వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్స్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కో-ఆర్డినేటర్ డా. ఐ. వీరాంజనేయులు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. వి. శ్రీనివాసరావు, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ సభ్యులు డా. గంజి. రాముడు మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాకతిప్పలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు అనే అంశంపై అవగాహన**



**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 14:** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. హెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో యూ కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామం లోని రావు రామాయమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు" అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం వంటి సమస్యలపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ఉద్దేశ్యమని చెప్పారు. బాలికల హక్కులను రక్షించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని, అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వెల్ట్ పుట్టినరోజు అక్టోబర్ 11న దీనిని జరుపుకుంటున్నామని వివరించారు. 2012లో తొలిసారిగా ఈ దినోత్సవం నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 11 నుండి 18 వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయని, వ్యాసరచన మరియు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. సారమ్మ మాట్లాడు తూ ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని, వ్యామోహాలకు లోనుకా వద్దని సూచించారు. బాలికలు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. "బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం" అనే నినాదాన్ని ప్రతిఒక్క రూ గుర్తుంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాల్యవివాహాలు లేదా వేధింపులు గమనించిన వారు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో వ్యాసరచన, ఆటపాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. సారమ్మ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.వి. కృష్ణమూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు ఎం. రమణమ్మ, ఎస్. ధనలక్ష్మి, సి.హెచ్. సత్యవతి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# యానాంలో కుండపోత వర్షం

- నీట మునిగిన పల్లపు ప్రాంతాలు
- చెరువులను తలపిస్తున్న రహదారులు
- ముంపు నీటిలో ఆలయాలు



**యానాం (మనసులో మాట), అక్టోబరు 14 :** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో మంగళ వారం కుండపోత వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రహదారులు చెరువులను తలపించాయి. స్థానిక పిల్లారాయ ఆలయం నీట మునిగింది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండడంతో మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. స్థానికంగా ఒక ఇంటిపై పిడుగు పడటంతో భవనం ధ్వంసం అయింది. అయితే అదృష్టవశాత్తు ఎవరికి ఏం కాలేదు. స్థానిక అబ్దుల్ కలాం నగర్, మట్ట గార్డెన్, పెనుపోతు గార్డెన్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. నిత్యవసర వస్తువులకుగాని, స్కూల్ పిల్లలు స్కూల్కు వెళ్లడానికి కూడా లేని పరిస్థితి నెలకొంది. రెండు, మూడు అడుగుల లోతు చుట్టూ మీరు నిలిచి పోతుండడంతో కూలీలు ఉద్యోగులు వ్యాపారుల సైతం ఇబ్బందులు పడుతున్నారు. యానం ఎమ్మెల్యేగాని, ఢిల్లీ ప్రజాప్రతినిధి గాని పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**భోజన సదుపాయం కల్పించాలి**

పల్లపు ప్రాంతాలలో నీరు నిలిచిపోయి అవస్థలు పడుతున్న ప్రజలకు భోజన సదుపాయం కల్పించాలని యానం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థాని దినేష్ కోరారు. వర్షం నీరు కారణంగా బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని యానం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ స్పందించి అక్కడ ఉన్న ప్రజలకు భోజన సదుపాయం కల్పించాలని దినేష్ కోరారు.

## షెడ్యూల్ ప్రకారం తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించండి

**- డీఐ దిలీప్ కుమార్**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం నిర్దేశించిన తేదీలలో తల్లిదండ్రుల సమావేశాలు విధిగా నిర్వహించాలని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాల గురించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం గురించి, విద్యార్థుల హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, మూల్యాంకన పుస్తకాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఎస్ఎంసీ చైర్మన్ నయీముద్దీన్ మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాలలో ముగ్గురు ఉర్దూ పండిట్ లు ఉండేవారని, ఇప్పుడు ఒక్కరే ఉండటంతో ఉర్దూ నేర్చుకోవడానికి తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, కనుక మరో ఇద్దరు ఉర్దూ పండిట్ లను నియమించాలని, అలాగే ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్న ఈ పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయాలని విన్నవించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయిని స్వర్ణ మైథిలి, సీఆర్ఎంటీ జే శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐపిపిబి ప్రమాద బీమా 15 లక్షల చెక్కు అందజేసిన జ్యోతుల నవీన్




**జగ్గంపేట, (మనసులోమాట), అక్టోబర్ 14 :** భారత ప్రభుత్వం తపాల శాఖ అనుబంధ సంస్థ పాలసీ క్లైమ్ చెక్కును ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన కట్టు పద్మనాభం వారి కుటుంబ సభ్యులకు 15 లక్షల భీమ నమూనా చెక్కును. స్థానిక గోకవరం రోడ్డులోని జగ్గంపేట పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై చెక్కు నమూనాను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తపాలా శాఖ 160 సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. మంచి భీమా పథకం తపల శాఖ తీసుకురావడం 550 రూపాయలు 10 లక్షలు, 755 భీమా తీసుకుంటే 15 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అండగా అందించడం చాలా అభినందనీయమని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల అందరికీ ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకుంటామని అదేవిధంగా గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఈ బీమా పథకానికి ప్రచారం కూడా నెరవేస్తామని నవీన్ అన్నారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులకు ఉచితంగా డిజిటల్ లావాదేవీలు చేసుకునేందుకు డాక్ పే మర్చంట్ స్టాండ్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, రాష్ట్ర డైరెక్టర్లు కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబు, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు పిల్ల చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి పైడిపాల సూరిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు,ఐపిపిబి విశాఖపట్నం రీజియన్ అధికారి వి.పి సురేష్, కాకినాడ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కే. రాజ్ కుమార్, పెద్దాపురం పోస్టల్ సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం నాయక్ , మేనేజర్లు బాలాజీ రాజ్, శ్రీనిధి స్థానిక తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
బుధవారం 15 అక్టోబర్ 2025


# హంద్రీనీవాకు జగన్ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు




**కర్నూలు, 14 అక్టోబర్ (మనసులో మాట):** ఏపీ వ్యాప్తంగా రిజర్వాయర్లలో 961 టీఎంసీల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో 87.86 శాతం నీటిని నిల్వచేశామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు వాటర్ మేనేజ్‌మెంట్ వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలో చెరువులు నింపే అంశంపై కర్నూలు సీఈ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. "రూ.3,850 కోట్లు ఖర్చు చేసి 738 కి.మీ శివారు ప్రాంతానికి సైతం కృష్ణా జలాలు తీసుకెళ్లాం. రాయలసీమ బిడ్డ అని చెప్పుకొనే జగన్.. ఈ ప్రాంత జీవనాడి అయిన హంద్రీనీవాకు ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. మోటార్లకు బిల్లులు చెల్లించలేదు. తట్టమట్టి కూడా తీయలేదు. ఐదేళ్లలో జగన్ చేయలేని పనిని మొదటి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంలో పూర్తిచేసి చూపించాం. గత ఎన్నికలకు ముందు సెట్టింగులు వేసి అద్దె ట్యాంకులతో కాలువలోకి నీరు వదిలారు. చంద్రబాబు కృష్ణా జలాలను కుప్పంకు తెచ్చి పరమసముద్రం చెరువు నింపడంతో పాటు బోటు షికారు కూడా చేశారు" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

# రైతులు పత్తిని అమ్ముకోవద్దు తొందరపడి



**ఆదోని మార్కెట్ 14 అక్టోబర్ (మనసులో మాట):** ఆదోని వ్యవసాయ మార్కెట్ పరిధిలో రైతులు తొందరపడి పత్తిని అమ్ముకోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) సంస్థకు అమ్ముకొని మద్దతు ధర పొందాలని మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవిందు మంగళవారం పేర్కొన్నారు. సీసీఐ పత్తి క్వింటాకు రూ. 8,110 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. తక్కువ ధరకు పత్తిని అమ్ముకొని నష్టపోకుండా, ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి అమ్ముకొని మద్దతు ధరలు పొంది లాభపడాలన్నారు. రికార్డ్ స్థాయిలో పత్తి దిగుబడిలు రాకని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో రికార్డు స్థాయిలో పత్తి అమ్మకాలు కొనసాగుతున్నాయి. మంగళవారం పరిశ్రమల వద్ద రైతులు పత్తి వాహనాలతో బారులు తీరారు. దసరా పండగ అనంతరం సీజన్ ప్రారంభమవడంతో పత్తి అమ్ముకునేందుకు రైతులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో ఆయా పరిశ్రమల వద్ద వాహనాలు బారులుతీరడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. మరోవైపు మార్కెట్ యార్డులో రోజు 10 నుంచి 20 వేల క్వింటాల పత్తి అమ్మకాలు జరుగుతున్నాయి. దీంతో స్థలం సమస్య ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. దీంతో యార్డులో రోజు విడిచి రోజు షెడ్ల కింద పత్తి అమ్మకాల చేయాలని అధికారులు ప్రకటించారు. టెండర్ నమోదు, ప్రకటన సమయం పొడిగించారు.

# జీఎస్టీ సభ దద్దరిల్లాలి



**కర్నూలు (మనసులో మాట)14 అక్టోబర్:**, గాయత్రి ఎస్టేట్ ే: 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఈనెల 16న ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాన మంత్రి రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, పలువురు ఉన్నతాధికారులు అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు. ప్రముఖులకు భద్రత కల్పించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) అదనపు డీజీ సురేష్ సోమవారం ఓర్వకల్లు మండలం నన్నూరుకు విచ్చేశారు. ప్రధాని పర్యటించే ప్రదేశాలను పరిశీలించారు. హెలిప్యాడ్‌లు.. రోడ్లు ప్రధానమంత్రి రాక కోసం మూడు హెలిప్యాడ్‌లను సిద్ధం చేశారు. ఈ ప్రాంతంలో బీటీ రోడ్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల కోసం మరో రెండు హెలిప్యాడ్లు ఏర్పాటు చేశారు. అక్కడ చేపట్టిన బీటీ రోడ్ల పనులు కొనసాగుతున్నాయి. మొత్తం ఎనిమిది వెట్ మిక్స్ రోడ్లు వేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు ఏడు పూర్తయ్యాయి. మంత్రుల దిశానిర్దేశం మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్‌లు గత వారం రోజులుగా సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, పి.నారాయణ, మండిపల్లి రాంప్రసాద్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్‌లు సోమవారం కర్నూలు వచ్చి ఏర్పాట్లపై సమీక్షించారు. కర్నూలు కలెక్టరేట్‌తోపాటు నన్నూరులోని బహిరంగ సభ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాలను మంత్రులు పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు.
ఐఏఎస్, ఐపీఎస్‌ల పర్యవేక్షణ రాష్ట్రంలో పలుచోట్ల విధులు నిర్వర్తిస్తున్న 35 మంది ఐఏఎస్ అధికారులకు వివిధ బాధ్యతలు అప్పగించారు. వీరికి అదనంగా 200 మంది రాష్ట్రస్థాయి అధికారులు, 19 మంది డిప్యూటీ కలెక్టర్లు, 35 మంది తహసీల్దార్లతో సహా సుమారు ఐదు వేల మంది విధులు నిర్వర్తిస్తున్నారు. 8 37 మంది ఐపీఎస్‌లతో సహా మొత్తం ఎనిమిది వేల మంది పోలీసులు భద్రతా విధుల్లో నిమగ్నమయ్యారు. వివిధ ప్రాంతాలకు చెందిన 18 మంది మున్సిపల్ కమిషనర్లు పలు రకాల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రెండుపూటలా భోజనం ప్రధాని సభకొచ్చేవారికి కడుపు నిండా భోజనం పెట్టేందుకు పౌరసరఫరాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా 500 గ్రాముల వెజ్ ఫ్రైడ్ రైస్, గ్రేవీ, 250 గ్రాముల పెరుగన్నం, అరటి పండుతో కలిపి ప్యాకింగ్ చేస్తారు. రెండు అర లీటర్ల నీళ్ల సీసాలను ఒక్కొక్కరికి అందిస్తారు. సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ ముగియనుంది. సభా ప్రాంగణం నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాలోని ఆయా ప్రాంతాలకు వెళ్లేవారికి రాత్రి భోజనంగా పులిహోర లేదా జీరా రైస్, గ్రేవీతోపాటు అరటి పండు, నీళ్ల సీసాలు అందిస్తారు. ఒక్క కర్నూలు నియోజకవర్గం మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల ప్రజలకు రాత్రి భోజనం అందిస్తారు. కోడుమూరు, కె.నాగలాపురం, కిసాన్‌ఘాట్, కాల్వబుగ్గ వద్ద వంటలు వండనున్నారు. 3 లక్షల మందికి సరిపడేలా వంటకాలు తయారీ చేయించి ప్యాకింగ్ చేయించేందుకు చర్యలు చేపట్టారు. 8 ఆహారం సరఫరా చేసేందుకు నలుగురు గుత్తేదారులను క్యాటరింగ్ కోసం ఎంపిక చేసినట్లు సమాచారం. ఒక్కో భోజన ప్యాకింగ్ (వెజ్ ఫ్రైడ్ రైస్, పెరుగన్నం, అరటి పండు, నీళ్ల సీసాలు) కలిపి రూ.90కు టెండరు ఖరారు చేసినట్లు తెలిసింది. 11 చోట్ల పార్కింగ్ పార్కింగ్ ప్రదేశాలకు సంబంధించి పి1, పి6, పి7, పి8, పి11 పార్కింగ్ ప్రదేశాల్లో మార్కింగ్ పనులు పురోగతిలో ఉండగా.. పి2, పి3, పి4, పి5 పార్కింగ్ పనులు పూర్తయ్యాయి. సహాయ కేంద్రాలు సభకు వచ్చేవారు ఇబ్బందులు పడకుండా 20 చోట్ల సైట్ మ్యాప్‌లు, 1,300 సూచిక బోర్డులు, 11 చోట్ల హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేస్తున్నారు. విద్యుత్తు వెలుగులు విద్యుత్తు పనులు కొనసాగుతున్నాయి. 2,072 వీధి దీపాలను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణంలో 19 జనరేటర్లను అందుబాటులో ఉంచారు. ఆసుపత్రులు.. అంబులెన్సులు సభా ప్రాంగణంలో 104 వాహనాలు 30, 108 అంబులెన్సులు 33 సమకూర్చ నున్నారు. మూడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని కోసం నలుగురు, గవర్నర్‌కు ఇద్దరు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఇద్దరు చొప్పున వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారు. వీవీఐపీల కోసం ఐదు పడకల ఆసుపత్రి, వీఐపీల కోసం పది పడకల ఆసుపత్రులు రెండు, ప్రజల కోసం 20 పడకల తాత్కాలిక ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నారు.

# కుప్పం ప్రజల సంక్షేమమే లక్ష్యం




**కుప్పం పట్టణం అక్టోబర్ 14 ( మనసులో మాట)** 104 అంబులెన్స్‌లు కుప్పం నియోజకవర్గవాసుల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. అవేంటో ఒకసారి తెలుసుకోండి. వర్చువల్ సేవలు జూన్ 02, 2025: రాష్ట్రంలోనే తొలిసారిగా టాటా సంస్థ సహకారంతో టాటా నెర్వ్ కేంద్రం ప్రారంభం.రాష్ట్ర ప్రభుత్వం, టాటా సంస్థ సహకారంతో ప్రజల ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. నియోజకవర్గంలోని 13 ఆరోగ్య కేంద్రాలను టాటా డిజిటల్ నెర్వ్ కేంద్రంతో అనుసంధానం చేశారు. రోగి ఎక్కడున్నా సేవలు అందించడానికి వీలవుతుంది. అత్యవసర మైతే వీడియో కాల్‌లో వైద్యం అందించే ఏర్పాటు చేశారు. ఇక్కడ విజయవంతమైతే జిల్లావ్యాప్తంగా, ఆ తర్వాత రాష్ట్రం అంతటా విస్తరించనున్నారు. ఇటీవల డిజిటల్ నెర్వ్ కేంద్రానికి 'సంజీవని'గా నామకరణం చేశారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డిజిటల్ నెర్వ్ కేంద్రం క్యాన్సర్ స్క్రీనింగ్ ఆగస్టు 30, 31: బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు - సీఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరికి గత కుప్పం పర్యటనల్లో ప్రజల నుంచి అధిక శాతం క్యాన్సర్‌కు సంబంధించి వినతులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవల బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రెండు రోజులు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ప్రతి ఇంటా పరీక్షల నిర్వహణకు యోచిస్తున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రకటించారు.అందరికీ పరీక్షలు
అక్టోబరు 8: భవ్య హెల్త్ సర్వీసెస్ సహకారంతో పరీక్షలకు శ్రీకారం. నియోజకవర్గంలో 45 రోజుల పాటు భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో 47 రకాల వైద్య పరీక్షలు చేయనున్నారు. 90 వేల మందికి ఉచితంగా నిర్వహించనున్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల శిబిరాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

# విద్యుత్తు కార్మికుల ఆందోళన

**కడప,అక్టోబర్ 14 (మనసులోమాట):** ఎర్రగుంట్ల మండలం ఆర్టీపీపీ మెయిన్ గేట్ వద్ద విద్యుత్ కార్మికులు ఆందోళన చేపట్టారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2022లోని బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.
సోమవారం విజయవాడలో యాజమాన్యంతో విద్యుత్ ఉద్యోగుల చర్చలు విఫలం కావడంతో బుధవారం నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్




**పలమనేరు ,(మనసులో మాట),అక్టోబర్ 14**: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురపాలక సంఘ ప్రాంగణమునందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో బిల్డర్స్ తో సమావేశం బిల్డింగ్ మెటీరియల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వం వారు నిర్దేశించిన రేట్లను (జీఎస్టీ తగ్గుదలతో ) ధర ఆదా పట్టిక ప్రదర్శన కరపత్రములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో99 శాతం వస్తువులు సేవలు పన్ను రహితంగా ఉన్నాయని లేదా5 శాతం లేదా18 శాతం జీఎస్టీ ని కలిగి ఉన్నాయని గతంలో సిమెంట్ పై 28 శాతం ఉన్న జీఎస్టీ స్టీలు ఐరన్ ప్రొడక్ట్స్18 శాతం టైల్స్ అండ్ పెయింట్ కోటింగ్స్28 శాతం ఉన్న జిఎస్టి ఇప్పుడు 18 పివిసి పైప్స్ 18 శాతం ఉన్న జీఎస్టీ ఇప్పుడు 15 శాతం డొమెస్టిక్ స్టోర్స్ మార్బల్స్ 18 శాతం ఉన్న జిఎస్టి ఇప్పుడు15 శాతం కిరాణా సామాగ్రిపై జిఎస్టి 18 శాతం12 శాతం5 శాతం ఉండేదని ప్రస్తుతం నిల్5 శాతంగా ఉన్నదని 13 శాతం వరకు పొదవు రోజువారి నిత్యవసరాలు గతంలో18 శాతం12 శాతం ఇప్పుడు 5 శాతం13 శాతం ఇప్పుడు పొదవు ఉన్నదని ఆరోగ్యం జీవిత బీమాపై గతంలో 18 శాతం ఉండేదని నిల్(18 వరకు పొదవు) మందులు స్టేషనరీ పై గతంలో 12 శాతం5 శాతం ఉండేదని ఇప్పుడు నిల్ 5 శాతం ఉందని(7 నుండి12 శాతం వరకు పొదవు ) మొదలైన వాటిపై కూడా గరిష్ట పొదవు కలదని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ మోహిద్దీన్, ఆర్వో అనిల్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టి.పి.ఓ ఇందిరా, జీఎస్టీ ఆఫీసర్ యోగేంద్ర నాయుడు, చాణిక్య, మెప్మా సి ఎం ఎం బాబా, ప్రజా ప్రతినిధులు కాఖా పీర్, బి ఆర్ సి కుమార్, ఏరియా ఆసుపత్రి కమిటీ చైర్మన్ నాగరాజ్, సి ఓ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు బట్టలు వితరణ



**పలమనేరు ,(మనసులో మాట),అక్టోబర్ 14**:స్థానిక పట్టణంలోని వృద్ధులకు మంగళవారం ఉదయం పలమనేరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబరు గా నియమితులైన సందర్భంగా యాచకులకు బట్టలు ఇవ్వడం జరిగినదన్నారు. ఇంకనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతానని ఎం. టి.ఆర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... కాశీ విశ్వేశ్వర స్వామి భక్తులకు ఇంకను మెరుగైన సేవలు చేపట్టడానికి కృషి చేస్తానన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.


# పారిశ్రామిక అవగాహన సదస్సు




**పలమనేరు,(మనసులో మాట),అక్టోబర్ 14**: ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎం ఎస్ ఎం ఈ- సి.ఐ.టి డి - హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇంటర్ ప్రైమర్ షిప్ అవేర్నెస్ ప్రోగ్రాం( పారిశ్రామిక అవగాహన సదస్సు వి. ధనంజయ మాస్టర్ ట్రైనర్- ఐ ఎల్ వో ద్వారా ఎం ఎస్ ఎం ఈ స్కూటర్ స్టాండ్ ఇండియా- స్టార్ టాప్ ఇండియా మీద విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాపార మెలుకవలు వాటి మీద తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులు భవిష్యత్తులో ఏ విధంగా వ్యాపారం మొదలు పెట్టాలని చక్కటి ఉదాహరణలతో విద్యార్థులకు తెలియజేయడమే కాకుండా ఎం ఎస్ ఎం ఈ వారు క్యూఆర్ కోడ్ ద్వారా సర్టిఫికెట్ గ్రాంటెడ్ చేసి 60 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ గదుల ఆక్రమణపై కేసు పెట్టాలి

టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి



**నెల్లూరు, ,(మనసులో మాట),అక్టోబర్ 14:** గంగాధరనెల్లూరు నియోజకవర్గం పెనుమూరులో ఆరు పంచాయతీ గదులను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కలెక్టర్ కు పంపిన లేఖలో ఒక వ్యక్తి ఆధ్వర్యంలో 18 ఏళు ్లగా గదులను ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. దీనివల్ల పంచాయతీకి రూ.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పెనుమూరు గ్రామ పంచాయతీ వారు 2007లో ఎంపీ నిధులతో సంత గేటులో ఆరు గదులు నిర్మించారని తెలిపారు. అయితే ఒక వ్యక్తి ఆధ్వర్యంలో కొందరు సదరు గదులను అక్రమంగా స్వాధీనంలో ఉంచుకుని పంచాయతీ ఆదాయానికి గండి కొట్టారని ఆరోపించారు. స్థానికుల ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు, జిల్లా పంచాయతీ అధికారి చొరవతో ఈ నెల 22వ తేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే అధికారులు ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గదులలో మూడు గదులను ఒక వ్యక్తి స్వాధీనంలో ఉంచుకుని అద్దెకు ఇచ్చారని చెప్పారు. అలాగే అతను మరో మూడు గదులను పంచాయతీ నుంచి నామ మాత్రపు ధరకు తీసుకుని అధిక ధరకు అద్దెకు ఇచ్చారు. దీని వల్ల పంచాయతీకి రూ. 50 లక్షలు పైగా నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో గదులను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి, నష్ట పరిహారం వసూలు చేయాలని కోరారు. ఇన్నాళ్లు నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ గదుల వేలం పారదర్శకంగా నిర్వహించేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు . గతంలో బస్టాండు కాంప్లెక్స్ లోని 22 గదుల వేలంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని... కొందరు హైకోర్టులో స్టే తెచ్చారని గుర్తు చేశారు. దీనివల్ల పంచాయతీకి నెలకు రూ.3 లక్షలు నష్టం వస్తోందని పేర్కొన్నారు. ఆరు గదులను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి నష్ట పరిహారం వసూలు చేయాలని సుధాకర్ రెడ్డి కోరారు.

## మోడల్ జూ.కళాశాలలో
# 'మధ్యాహ్న భోజన' పథకం



**కర్నూలు ,(మనసులో మాట),అక్టోబర్ 14::** ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాన్నిస్తున్నాయి. పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి బడికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ఇంటర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీంతో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని చెప్పవచ్చు.90 శాతం మందికి లబ్ధిప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 90 శాతం మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారు. నంద్యాల జిల్లాలోని 1,362 పాఠశాలల్లో 1.25 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో సుమారు 1.10 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తింటున్నట్లు అధికారులు లెక్కించారు.కర్నూలు జిల్లాలోని 1,430 పాఠశాలల్లో 2,48 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో 2 లక్షల మంది బడిలో భోజనం చేస్తున్నారు. కర్నూలు జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 6,500 మందికి గాను 6 వేల మంది, నంద్యాల జిల్లాలో 6 వేల మందికి గాను 5,800 మంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు.మూడు దశల్లో పర్యవేక్షణపాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉన్నతాధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. నిత్యం వండే ఆహార పదార్థాలకు సంబంధించిన ఫొటోలను ప్రధానోపాధ్యాయులు ఎండీఎం యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇందులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఎంఈవోలు పరిశీలించి జిల్లా విద్యాశాఖకు సమాచారం చేరవేస్తారు. అక్కడి నుంచి మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలయ్యే విధంగా జిల్లా మానిటరింగ్ అధికారులు పర్యవేక్షిస్తారు.

# సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యం



**శ్రీశైలం,(మనసులో మాట),అక్టోబర్ 14::**శ్రీశైల మహాక్షేత్రంలో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు చెప్పారు. స్థానిక చంద్రావతి కల్యాణ మండపంలో నూతన ధర్మకర్త మండలి సభ్యులు, ఛైర్మన్ చేత దేవస్థానం సహాయ కమిషనర్ ఇ.చంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పాల్గొన్నారు. అతిథుల సమక్షంలో ఛైర్మన్‌గా పోతుగుంట రమేష్ నాయుడు, సభ్యులుగా ఎ.వి.రమణ, బి.రవణమ్మ, జి.లక్ష్మీశ్వరి, కె.కాంతివర్ధిని, ఎస్.పిచ్చయ్య, జె.రేఖాగౌడ్, ఎ.అనిల్ కుమార్, దేవకి వెంకటేశ్వర్లు, బి.వెంకట సుబ్బారావు, సీహెచ్ కాశీనాథ్, ఎం.మురళీధర్, యు.సుబ్బలక్ష్మి, పి.యు.శివమ్మ, జిల్లెల శ్రీదేవి ప్రమాణ స్వీకారం చేశారు. పలువురు ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు. ఛైర్మన్‌తోపాటు సభ్యులను దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సత్కరించి స్వామి, అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, చిత్రపటాలు బహూకరించారు.ఛైర్మన్‌కు స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేస్తున్న సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పక్కన మంత్రి సత్యకుమార్ ప్రధాని సాయం కోరుతాం ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రమేష్ నాయుడు గత 20 ఏళ్లుగా అనేక సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆలయ ఛైర్మన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 16న శ్రీశైలం రానున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధర్మకర్తల మండలి తరఫున వినతిపత్రం అందిస్తామని చెప్పారు. శ్రీశైలం అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, భాజపా రాష్ట్ర నేత మధుకర్, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఎమ్మెల్యేను ఆహ్వానించలేదని.. ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని ఈవో ఎం.శ్రీనివాసరావు ఆహ్వానించలేదంటూ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎన్నికైన గుల్ల గంగమ్మ, చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ప్రమాణ స్వీకారానికి గైర్హాజరయ్యారు. ఎమ్మెల్యే స్థానికంగా ఉన్నప్పటికీ పిలవకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు.

# శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు



**ఒంటిమిట్ట ,(మనసులో మాట),అక్టోబర్ 14**: ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. సెప్టెంబర్ 9 నుంచి ఇప్పటి వరకు రామయ్య దర్శనం కోసం వచ్చిన భక్తులు కానుకలను సేవకులు లెక్కించారు. రూ.7,45,356 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారి నవీన్ కుమార్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# వారు మరణించారు.. రేషన్ కోసం వస్తున్నారు!



**కర్నూలు అక్టోబర్ 14 ( మనసులో మాట)** సచివాలయం కల్లూరుకు చెందిన కృష్ణవేణమ్మ రెండేళ్ల కిందట మృతి చెందారు. ఇప్పటికీ ఆమె పేరు రేషన్‌కార్డు నుంచి తొలగించలేదు. మిగిలిన కుటుంబ సభ్యుల వేలిముద్రలతో రేషన్ ఇస్తున్నారు. ఇలా ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది మృతుల పేరుతో బియ్యం, సరకులు పంపిణీ చేస్తున్నారు. తాజాగా జారీ చేసిన స్మార్ట్ కార్డుల్లో సైతం చనిపోయిన సభ్యుల పేర్లు యథావిధిగా వస్తున్నాయి. రేషన్ పక్కదారి పట్టకుండా కేంద్ర ప్రభుత్వం ఈకేవైసీని తప్పనిసరి చేసింది. జిల్లా అధికారులు మాత్రం కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీని ఏడాదిన్నరగా పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారు. లక్షలాదిమంది లబ్ధిదారులు ఈకేవైసీకి దూరంగా ఉన్నారు. దీంతో మరణించిన కుటుంబ సభ్యుల వివరాలు కార్డుల నుంచి తొలగడం లేదు. ఫలితంగా ప్రతినెలా మృతుల పేరుతో పెద్ద మొత్తంలో బియ్యం, సరకులు పంపిణీ చేస్తూ ప్రభుత్వ ఖజానాపై భారం వేస్తున్నారు.4,13,973 మంది వివరాల పెండింగ్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12,08,711 రేషన్‌కార్డులు ఉన్నాయి. వీటిలో 38,59,948 మంది సభ్యులున్నారు. ఏడాదిన్నరగా రేషన్ కార్డులోని సభ్యుల ఈకేవైసీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 34,45,975 మందికి మాత్రమే పూర్తయ్యింది. ఈకేవైసీ పూర్తి చేయించుకున్న వారందరూ బతికున్నట్లు అర్థం. ఈ ప్రక్రియ పూర్తయితే కార్డుల్లోని సభ్యుల్లో మృతుల వివరాలు తొలగించే అవకాశం ఉంటుంది. తద్వారా రేషన్ దందాకు చెక్ పెట్టవచ్చు. రెండు జిల్లాల్లో ఇంకా 4,13,973 మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. ఐదేళ్లలోపు చిన్నారులు, 80 ఏళ్లకు పైబడిన 95 వేల మందికి ఈకేవైసీ నుంచి మినహాయింపు ఇచ్చారు. వీరు కాకుండా 3.18 లక్షల మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఈకేవైసీ చేయించుకోలేదు. ప్రతినెలా 2 లక్షల కిలోల బియ్యం స్వాహా రేషన్ కార్డుల్లో పేర్లుండి మృతి చెందిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. కర్నూలు జిల్లాలో 25 వేలమంది, నంద్యాల జిల్లాలో 15 వేల మంది కలిపి ఉమ్మడి జిల్లాలో 40 వేల మందికి పైగా రేషన్ లబ్ధిదారులు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు మాత్రం ప్రతినెలా మృతుల పేర్లతో సరకులు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి. ఒక్కొక్కరికి 5 కిలోలు చొప్పున ప్రతినెలా సుమారు 2 లక్షల కిలోల బియ్యం అక్రమంగా పొందుతున్నారు.మరోవైపు పెళ్లయి అత్తారింటికి వెళ్లిన యువతుల పేర్లు కూడా కార్డుల నుంచి తొలగడం లేదు. ఇలాంటి వారు ఉమ్మడి జిల్లాలో 10 వేల మంది ఉన్నట్లు సమాచారం. వీరిలో చాలామంది ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో స్థిరపడినా ఉమ్మడి జిల్లాలో వారి పేరుతో రేషన్ పంపిణీ కొనసాగుతోంది.

## ధర్మవరం పట్టణ అభివృద్ధికి ప్రతీ అంశాన్ని పర్యవేక్షిస్తున్నాం హరీష్ బాబు



**ధర్మవరం అక్టోబర్ 14 (మనసులో మాట)** పట్టణంలోని లోనికోట ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి కార్యాలయం నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించారు. లోనికోట వార్డుకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలతో మాట్లాడుతూ, వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాప్తి వంటి సమస్యలను ప్రజలు వివరించారు. వెంటనే హరీష్ బాబు మున్సిపల్ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి, కాల్వల శుభ్రత పనులను తక్షణమే ప్రారంభించాలనీ, శానిటేషన్ విభాగం పర్యవేక్షణను నిత్యకృత్యంగా నిర్వహించాలనీ కోరారు. అలాగే వీధి దీపాలు పనిచేయకపోవడం పై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను గమనించి, విద్యుత్ విభాగం సిబ్బందికి దీపాల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలనీ, రోడ్ల మరమ్మత్తు పనులపై వివరణాత్మక ప్రణాళిక రూపొందించాలనీ మున్సిపల్ అధికారులకు సూచించారు. పాడైన రోడ్లను తక్షణమే మరమ్మతు చేసి, అవసరమున్న చోట కొత్త రోడ్లు వేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజినీర్లకు సూచించారు. శానిటేషన్ సిబ్బంది సంఖ్యను పెంచి, చెత్త సేకరణను ప్రతి రోజూ పర్యవేక్షించాలని, ప్రజా ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ధర్మవరం పట్టణ అభివృద్ధికి ప్రతి చిన్న అంశాన్నీ గమనిస్తూ చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాఘవంపల్లి మహిళా

# రైతుకు ప్రధాని సత్కారం

**రాఘవంపల్లి గంగమ్మతో మంత్రి**

**సత్యకుమార్ టెలిఫోన్ ద్వారా మాట్లాడారు**

**గంగమ్మ కృషి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి ప్రశంస**



**బత్తలపల్లి, అక్టోబర్ 14 (మనసులో మాట )** ఢిల్లీలో ఇటీవల జరిగిన ప్రధాని ధన్ ధాన్య యోజన మరియు సహజ వ్యవసాయ ధ్రువపత్రం కార్యక్రమంలో, శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రాఘవంపల్లి గ్రామానికి చెందిన సహజ వ్యవసాయ రైతు మహిళ సాకే గంగమ్మ, అన్నమయ్య జిల్లాకు చెందిన సురం శ్రీదేవి తో కలిసి దేశ గర్వకారణమైన ఘనతను సాధించారు. ఈ సందర్భంగా వారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని, భారతీయ సహజ వ్యవసాయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే సామల చిత్రకళ మరియు ఎద్దుల బండి ప్రతిరూపంతో సన్మానించారు. ఈ సత్కారం భారతదేశ సహజ వ్యవసాయ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించే క్రమంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ( ఎన్ ఎం ఎన్ ఎఫ్ ) ఆత్మను ప్రతినిధ్యం వహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గంగమ్మ ని అభినందిస్తూ ప్రకృతి ముందుకు నడిపితే రైతులు ఎదుగుతారు, భారత్ అభివృద్ధి చెందుతుంది అని పేర్కొని, సహజ వ్యవసాయం పట్ల తన మద్దతును వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, రాఘవంపల్లి గ్రామానికి వెళ్లి గంగమ్మ ని స్వగృహంలో సన్మానించి, ఆమెను, మంత్రి సత్యకుమార్ యాదవ్ తో ఫోన్ ద్వారా మాట్లాడించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్, గంగమ్మ కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ మీరు ధర్మవరం ప్రాంతానికి గర్వకారణం. మీరు చూపించిన సహజ వ్యవసాయ నిబద్ధత మరెందరికీ ప్రేరణ కావాలి. త్వరలోనే మీ ఇంటికి స్వయంగా వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం ప్రాంత రైతులు సహజ వ్యవసాయం దిశగా ముందుకు సాగడం ఆనందకర విషయం. ప్రధాన మంత్రి మోడీ స్వయంగా ప్రశంసించిన గంగమ్మ వంటి రైతులు మన ప్రాంతానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారు

# పరిరక్షణకు కదిలిన అధికార యంత్రాంగం



**ప్రొద్దుటూరు పట్టణం ,(మనసులో మాట),అక్టోబర్ 14:**:దేవాలయాలు, సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ దాతలు కేటాయించిన విలువైన భూములు వ్యక్తులపరమయ్యాయి. కొందరు వ్యక్తులు రెవెన్యూ అధికారులను మభ్య పెట్టి ఆలయాలు, సత్రాల భూములను తమ పేరుతో రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. ఈ అక్రమాలను సరిచేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. దేవాలయాల పేరుతోనే రికార్డులు ఉండాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో మూడు మాసాల నుంచి యంత్రాంగం కదిలింది. రెవెన్యూ రికార్డుల్లో భూములను ఉపయోగించుకుంటున్న వారికి రివిజన్ పిటీషన్ ద్వారా 1బి మ్యూటేషన్, ఆర్‌వోఆర్(హక్కుపత్రాలు)లలో మార్పులకు ఉపక్రమించింది. ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేసి స్వాధీనానికి చర్యలు చేపట్టింది. మొత్తం 1,700 ఎకరాలు కడప జిల్లాలో 2,600 దేవాలయాలుండగా.. 200 దేవాలయాలు, సత్రాలకు చెందిన భూములు వ్యక్తుల పేరుతో రికార్డుల్లో ఉన్నాయి. మొత్తం 25,000 ఎకరాల్లో 1,700 వరకు దేవుడికి చెందకుండా పోయినట్లు అధికారులు గుర్తించారు. ఈ పరిస్థితి వీరపునాయునిపల్లె, బద్వేలు, మైదుకూరు ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. వీటితోపాటు ముద్దనూరు మండలం, ప్రొద్దుటూరు రంగయ్యగారిసత్రం, చాపాడు మండలం పల్లవోలులోని ఆలయాలకు చెందిన భూములు వ్యక్తుల పేరుతో ఉన్నాయి. వీటన్నింటికి సంబంధించి అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసుల జారీ అన్నమయ్య జిల్లాలోని 81 దేవాలయాల్లో 9,166 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా 3,816 ఎకరాల ఆలయాల భూములు కొందరు వ్యక్తుల పేరుతో ఉన్నట్లు గుర్తించారు. కలికిరిలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, తంబళ్లపల్లెలోని మల్లికార్జునస్వామి, పెద్దమండ్యం మండలం తాసేపల్లిలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలకు సంబంధించిన భూములు వ్యక్తుల పేర్లతో ఉన్నట్లు గుర్తించి ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ విషయమై దేవాదాయ శాఖ కడప జిల్లా సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ.. ఆర్డీవోలు, తహసీల్దార్ల ద్వారా ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయిస్తున్నట్లు చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై యూనియన్ బ్యాంక్ వారు గ్రామ ప్రజలకు అవగాహన

**ఆర్బిఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్.**



**ధర్మవరం ,(మనసులో మాట),అక్టోబర్ 14:** కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు పీఎం ఎస్బి వై, పి ఎం జె జె బి వై అనే పథకాలపై మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆర్.పి.ఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఎం ఎస్ బి వై అనే పతకంలో వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే రెండు లక్షల రూపాయల ప్రమాదా బీమా లభిస్తుందని, ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. మీ తర్వాత మీ కుటుంబ సభ్యులకు భీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా పి ఎం జె జె బి వై పథకంలో వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని, ఈ పథకం 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. దుర్ఘటన సాయి వైకల్యం కూడా ఈ బీమాలో ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన (పి ఎం జె జె బి వై) 2 లక్షల రూపాయలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) రెండు లక్షల రూపాయలు, రూపే కార్డు యాక్టివేషన్ కు 450 రూపాయల చెల్లిస్తే రెండు లక్షల రూపాయలు మొత్తం వెలిసి ఆరు లక్షల రూపాయలు వచ్చే అవకాశం ఉందన్నారు. సగటున రోజుకు చెల్లించి ఆరు లక్షల రూపాయలు మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఏపీ వై లో పింఛన్ పొందాలంటే ఎంత పెట్టుబడి పెట్టాల్సి ఉందన్న వివరాలను కూడా నెలవారీగా చెల్లించాల్సిన మొత్తాన్ని వారు వివరించడం జరిగిందన్నారు. కావున యు బి ఐ ఖాతాదారుల సేవా కేంద్రం మీ సమీప బ్రాంచ్ నందు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాము, జిల్లా బీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ, బ్రాంచ్ మేనేజర్ విష్ణు, గ్రామ సర్పంచ్ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సహాయం అందించిన సందా రాఘవ



**ధర్మవరం,(మనసులో మాట),అక్టోబర్ 14:** పట్టణములోని గౌరీ శంకర్ అనే భవన నిర్మాణ కార్మికునికి అనుకోకుండా ఇటీవల కరెంటు షాక్ తో ఓ చేయి పూర్తిగా కాలిపోవడం జరిగింది. సమాచారాన్ని అందుకున్న సందా రాఘవ ఆ భవన కార్మికున్ని ఆదుకునేందుకు మరోసారి తన మానవతను చాటుకొని తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారు అందించారు. పట్టణములో కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా తన దాతృత్వాన్ని చాటుకుంటూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మంచి గుర్తింపు పొందుతున్నారు.తదుపరి బాధిత కుటుంబ సభ్యులు సందా రాఘవకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జింకా పురుషోత్తం, సాయి కృష్ణ, బేల్దారి మురళి, బిల్డర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

### కుస్తీ పోటీలలో రాష్ట్ర స్థాయికి

## ఎంపికైన రూపా రాజా పిసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు




**ధర్మవరం ,(మనసులో మాట),అక్టోబర్ 14:** కుస్తీ పోటీలలో పట్టణములోని నాగులు గ్రామం వద్ద గల రూపా రాజా పి సి ఎం ఆర్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, పాఠశాల డైరెక్టర్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరెస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో ఎన్టీఆర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారిలో అండర్ 14 విభాగంలో జి. యశ్వంత్, అండర్ 17 విభాగంలో మదన్, కార్తీక్, దిలీప్, జస్వంత్, లోహిత్, అండర్ 19 విభాగంలో అరుణ్ వశీకరణ జిల్లా స్థాయిలో జరిగిన కుస్తీ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కుస్తీ కేవలం ఒక క్రీడా మాత్రమే కాదు అని, అది శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించే ఒక కళ అని తెలిపారు. అనంతరం విద్యార్థులు అందర్నీ కూడా చైర్మన్, కరెస్పాండెంట్, డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'నిషా'రాత్రి మిగిల్చిన విషాదం



**కడప ,(మనసులో మాట),అక్టోబర్ 14:** నిషా మత్తు నిషి రాత్రి ఓ కుటుంబాన్ని బలిగొంది. క్షణికావేశం తల్లిదండ్రులు, బంధుమిత్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ ఘటన కడపలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై సుధాకర్‌రెడ్డి, మృతుల బంధువులు తెలిపి మేరకు.. కడప శంకరాపురానికి చెందిన డి.రామకృష్ణ, పద్మావతి దంపతులు. వీరికి శ్రీరాములు(27), రవళి సంతానం. శ్రీరాములు నగరంలోని ఓ ఔషధ దుకాణంలో పని చేస్తున్నాడు. మృత్యుంజయకుంటలో ఉంటున్న సమీప బంధువు కుమార్తె శిరీష(23)ను ప్రేమించి పెద్దల అంగీకారంతో పెళ్లాడాడు. శ్రీరాములు తన తల్లిదండ్రులు, నాన్నమ్మ తాతయ్యలతో ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి రిత్విక్(16 నెలలు) అనే కుమారుడు ఉన్నాడు. వెంకట సుబ్బమ్మ ఆ అలవాటే కొంపముంచింది శ్రీరాములుకు అప్పుడప్పుడు మద్యం తాగే అలవాటు ఉంది. మత్తులో కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. అనంతరం భార్యాభర్తలిద్దరు బయటికి వెళ్లి హోటల్‌లో భోజనం చేసి తిరిగి ఇంటికి వస్తుండేవారు. ఆదివారం రాత్రి శ్రీరాములు మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. అనంతరం భార్యాభర్తలిద్దరూ ఆటోలో రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. విషయం తెలుసుకున్న అతని నాన్నమ్మ వెంకట సుబ్బమ్మ(71) ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అప్పటికే ఆమె అనారోగ్యంతో బాధపడుతుండటంతో గుండెపోటుకు గురై మృతి చెందారు. కన్నీరుమున్నీరైన కుటుంబం శ్రీరాములు, శిరీష తమ ఏడాదిన్నర చిన్నారితో రాత్రి 10.30 గంటలకు కడప రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. మూడో ట్రాక్‌పై నిల్చుని అటుగా వస్తున్న గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంటి నుంచి వెళ్లినవారు ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు నగరంలో గాలించారు. అయినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం విషయం తెలుసుకుని గుండెలవిసేలా రోదించారు. రైల్వే పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలల అభివృద్ధే లక్ష్యం



**హిందూపురం ,(మనసులో మాట),అక్టోబర్ 14:** పాఠశాలలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రూ.64లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన సైన్సు, కంప్యూటర్ ప్రయోగశాల గదులు, గ్రంథాలయం భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యకు ఎనలేని ప్రాధాన్యం కల్పించాలనే దిశగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి అంచెలంచెలుగా కృషి చేస్తున్నారన్నారు. ప్రయోగశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బావిభారత పౌరులుగా తయారై దేశానికి సేవలు అందించాలన్నారు. తెదేపా మండల కన్వీనర్ హెచ్.ఎన్.రాము, ఎంఈవో గంగప్ప, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రరెడ్డి, స్థానిక నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైల పుణ్యక్షేత్రానికి మరింత ప్రాచుర్యం

శ్రీశైలం ఆలయం: శ్రీశైలం ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దర్శించుకున్నారు. దర్శనం తర్వాత శ్రీశైలంలో ప్రధానమంత్రి మోదీ పర్యటనకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భ్రమరాంబ అతిథి గృహం చేరుకొని అందులో కల్పిస్తున్న వసతి, సౌకర్యాలను మంత్రులు స్వయంగా పరిశీలించారు. ప్రధాని పర్యటనకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంత్రులకు వివరించారు. శ్రీశైలంలో ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికార యంత్రాంగం విస్తృతంగా చేపడుతున్నట్లు మంత్రులు తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రధానమంత్రి పర్యటనకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మంత్రులు వివరించారు. శ్రీశైల పుణ్యక్షేత్రం ప్రధానమంత్రి పర్యటనతో మరింత ప్రాచుర్యం పొందనున్నట్లు మంత్రి పయ్యావుల అభిప్రాయపడ్డారు. శ్రీశైలంలో భూమి సమస్యలను పరిష్కరించి మరింత విస్తృతంగా అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో చర్చించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి నిరంతరం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు.

### బత్తులపల్లి విద్యార్థులను

## సత్కరించిన హరీష్ బాబు

**విద్యార్థుల ప్రతిభకు ధర్మవరం గర్వకారణం**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడం**

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**బత్తలపల్లి ఎం.జె.పి పాఠశాల విద్యార్థులతో భోజనం**

**విద్యార్థుల వసతులు మెరుగుపరుస్తామన్న**



**బత్తలపల్లి, ,(మనసులో మాట),అక్టోబర్ 14:** ధర్మవరం బత్తలపల్లి మండలం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ ఉత్సవ్ 2025 లో భాగంగా రాష్ట్రస్థాయి ప్రతిభా ఫైనల్ పోటీలు అక్టోబర్ 12న హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో మెరిసారు. విద్యార్థి ఎం. ధరణి సేవ్ గర్ల్ చైల్డ్ మరియు చరణ్ సేవ్ బాయ్ చైల్డ్ అనే అంశాలపై ఆంగ్లంలో చేసిన ప్రేరణాత్మక ప్రసంగాలతో విజేతలుగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ విజేతలకు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్వయంగా మెడల్ ప్రదానం చేసి అభినందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన మంత్రి కార్యాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మంగళవారం బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్‌ను సందర్శించి, విజేతలైన విద్యార్థులు ఎం. ధరణి, చరణ్ మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం అభినందనీయులు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవసరమైన ప్రోత్సాహం, సహకారం లభిస్తూనే ఉంటుంది. విద్యారంగ అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో ఒక ముఖ్య అంశం అని తెలిపారు. అలాగే హరీష్ బాబు బత్తలపల్లి మండలం కేంద్రంలోని ఎం.జె.పి పాఠశాలను కూడా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మధ్యలో కూర్చుని మధ్యాహ్నం భోజనం చేసి, వారిని ఆత్మీయంగా ఉత్సాహపరిచారు. ప్రతి విద్యార్థి మన భవిష్యత్తు. వారికి అందుబాటులో ఉన్న వసతులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం అని హరీష్ బాబు హామీ ఇచ్చారు.

## రూ. కోట్ల ఆస్తి స్వాధీనానికి యత్నాలు



**కడప ,(మనసులో మాట),అక్టోబర్ 14:** వైకాపా నేతలు సాగించే అక్రమాలకు వంత పాడొద్దని.. అటువంటి వాటిని ఉపేక్షించొద్దని ఓ వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అక్రమార్కులతో అంటకాగితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. అయినా కొందరు నేతలు తమ తీరు మార్చుకోవడం లేదు. ప్రత్యర్థులతో కలిసి దండుకోవడానికే ప్రాధాన్యమిస్తున్నారు. లోపాయికారీ ఒప్పందాలతో ఇతరుల ఆస్తులు కొట్టేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. అందుకు కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువులో చోటుచేసుకుంటున్న వ్యవహారమే నిదర్శనం. వైకాపా నేతలు కన్నేసి బాల గురవయ్య అనే వ్యక్తిది కడప నగరం. రామాపురం మండలం గువ్వలచెరువు సమీపంలోని కసిరెడ్డిగారిపల్లె రెవెన్యూ సర్వే నంబరు 841లో 3.61 ఎకరాల భూమిని 2005లో ఆయన కొనుగోలు చేశారు. అందులో 13 సెంట్లలో దాబా, మరో పది సెంట్లలో దుకాణ సముదాయాన్ని నిర్మించారు. మొత్తంగా రూ. 6 కోట్ల విలువజేసే ఈ భూమిపై అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గానికి చెందిన వైకాపా కీలక నేత అనుచరుల కన్నుపడింది. అధికారంలో ఉన్నప్పటి నుంచి భూమి యజమానిని ఇబ్బందులు పెడుతూ వస్తున్నారు. ఆ పార్టీ గద్దె దిగినప్పటికీ తీరు మార్చుకోలేదు. చివరికి కూటమి నేతలతో కలిసి కొట్టేసేందుకు వ్యూహం పన్నారు.చక్రం తిప్పిన హైదరాబాద్ వాసి : ఈ వ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన రాయచోటి నియోజకవర్గానికి చెందిన తెదేపా కీలక నేత బంధువు వేణుగోపాల్ అనే వ్యక్తి జోక్యం చేసుకున్నారు. రెవెన్యూ, కోర్టు పరమైన సమస్యలు లేకుండా చేస్తానని నమ్మబలికారు. ఇందుకుగాను రూ. 2 కోట్ల విలువైన 1.60 ఎకరాలను తన పేరిట రాయాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చారు. ఆ మేరకు యజమాని నుంచి బలవంతంగా ఒప్పంద పత్రం తీసుకున్నారు.ఉచిత సలహాలతో తప్పుకొని : ఒప్పంద పత్రం రాసుకున్నాక.. వైకాపా నేతలు రంగప్రవేశం చేశారు. దాబాను, రూ.2 కోట్లు వెచ్చించి నిర్మించిన దుకాణ సముదాయాన్ని స్వాధీనం చేసుకున్నారు. సెల్లార్ భాగంలో దుకాణ సముదాయం ఉండగా మట్టి తోలి నింపేశారు. మిగిలిన భూమిని చదును చేసి ఆధీనంలో ఉంచుకున్నారు. బాధితుడు రెవెన్యూ అధికారులను సంప్రదించగా చేతులెత్తేశారు. పోలీసులను ఆశ్రయిస్తే ఫలానా వ్యక్తిని కలుసుకోండని ఉచిత సలహా ఇచ్చి పంపేయడం గమనార్హం

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
|---|---|---|---|---|
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

బుధవారం 15 అక్టోబర్ 2025


# క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం

అధికారులతో కలిసి "బస్తీ బాట" కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.



**మన్సూరాబాద్ (మనసులో మాట),అక్టోబర్ 14**: డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు.కాలనీలోని గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ లోడ్, లో–వోల్టేజ్ సమస్యలు, వీధి దీపాల లోపాలు వంటి అంశాలను కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రతిరోజు ఎదుర్కొనే విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో అధికారులు నేరుగా ప్రజల మధ్యకు రావడం ఒక మంచి ప్రయత్నం అన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసి, విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరం. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకుని తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ శాఖ నిర్వహించిన బస్తి బాట కార్యక్రమం వలన కాలనీల్లో సింగల్ ఫేస్,త్రీఫేస్ కరెంట్ సమస్యలను అదేవిధంగా పాత స్తంభాలు మార్చడం, కొత్త స్తంభాలు ఏర్పాటు మరయు వైర్లు ప్రమాదకరంగా ఉన్న సమస్యలు డివిజన్ ప్రజలందరూవెంటనే తెలియజేయడం వలన మరింత సమర్ధవంతంగా డివిజన్ లో ఉన్న విద్యుత్ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు..ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మిరాజుద్దీన్ ఖాద్రి, లైన్మెన్ యాదయ్య, దినేష్ మరయు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మార్కెట్ యార్డులో వరదకు కొట్టుకుపోయిన మక్కలు

**నర్సంపేట,(మనసులో మాట),అక్టోబర్ 14**:అన్నదాతలపై కాలం కన్నెర్ర చేసింది. చేతికొచ్చిన పంటను అమ్ముకో నివ్వకుండా ఆగం చేస్తోంది. సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి జిల్లాలోని మార్కెట్లకు వచ్చిన పత్తి, మొక్కజొన్న పంట ఉత్పత్తులు తడిసిపోయాయి. మరోవైపు పత్తి పంట పూత, కాయ దశలో కురిసిన వర్షాలతో గింజలు నల్లగా మారి దిగుబడి గణనీయంగా తగ్గినట్లు రైతులు వాపోతున్నారు. ధాన్యంలాగే కొనుగోలు కేంద్రాల్లో పంట తడిస్తే.. నిర్వాహకులే పూర్తి బాధ్యత తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఎనుమాముల మార్కెట్‌లో ఆరుగురు రైతులకు సంబంధించిన సుమారు 20 క్వింటాళ్ల వరకు మక్కలు తడిసాయని అధికారులు చెప్పారు. ఇక్కడ నల్లగా మారిన పత్తిని ఆరబెడుతున్న రైతు పేరు తాడెం సతీశ్. ఐనవోలు మండలం పున్నేలు నివాసి. ఈ ఏడాది తనకున్న రెండెకరాల్లో పత్తి పంటను సాగుచేయగా.. పూత దశకు వచ్చే సమయానికి కురిసిన వర్షంతో పత్తి గింజలు నల్లగా మారాయి. గతేడాది ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి రాగా.. ఈ ఏడాది ఎకరానికి 6 క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని వాపోయారు.రెక్కల కష్టం నీళ్లపాలు..రెండున్నర ఎకరాల్లో నానా అవస్థలు పడి మొక్కజొన్న సాగు చేశాను. 4 రోజుల క్రితం పంటను నర్సంపేట మార్కెట్కు తీసుకువచ్చా. తేమశాతం ఎక్కువగా ఉందని మార్కెట్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఆరబోశాను. భారీ వర్షానికి ప్రధాన రోడ్డుపై వరద రెండో ద్వారం కింద నుంచి పోటెత్తి కొట్టుకుపోయింది.



జెట్టబోయిన రవి, నల్లబెల్లి మండలం గొల్లపల్లిదుగ్గొండి మండలానికి చెందిన సునీత అనే మహిళా రైతు రూ.30 వేల పెట్టుబడి ఖర్చుతో.. మొక్కజొన్న సాగు చేశారు. సుమారు 20 బస్తాల వరకు దిగుబడిని ఆదివారం మార్కెట్‌కు తీసుకువచ్చారు. కొంచెం తేమ ఉందని మార్కెట్‌లోని రోడ్డుపై ఆరబోయగా.. సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి తడిసిపోయాయి. రూ.3 వేలు ఖర్చుచేసి ట్రాక్టర్‌లో మక్కలు మార్కెట్‌కు తీసుకువచ్చానని.. వ్యాపారులు కొనకపోవడంతో తిరిగి తీసుకెళుతున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలి బానోతు రాంచందర్, మూడుచెక్కలపల్లి అయిదెకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. పంట నూర్పిడి చేసి మక్కలు ఆరబోశాను. వర్షానికి మొత్తం మక్కలు కాల్వలో కొట్టుకుపోయి పెట్టుబడి, పంట కోత.. నూర్పిడి ఖర్చు మీద పడింది. ప్రభుత్వం స్పందించి సాయం చేయాలి.

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో
## భారీగా గంజాయి చాక్లెట్ల



**సికింద్రాబాద్,(మనసులో మాట),అక్టోబర్ 14**: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 10పై ఎస్టీఎఫ్ డీ టీమ్ తనిఖీలు నిర్వహించగా, 1.600 కేజీల గంజాయి చాక్లెట్లు ఉన్న సంచిని గుర్తించారు. గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చిన వ్యక్తి ఎక్సైజ్ పోలీసులను చూసి పరారీ అయ్యాడు. పట్టుకున్న గంజాయి చాక్లెట్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. తెలంగాణలో గంజాయి ఎక్కడ అమ్మిన కచ్చితంగా పట్టుకుంటామని ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని పోలీసులు గట్టిగా హెచ్చరించారు.

### నచ్చని ఓట్లను తీసేసిన
## చరిత్ర బీఆర్ఎస్ ది మంత్రి సీతక్క



**హైదరాబాద్ ,(మనసులో మాట),అక్టోబర్ 14**: మాజీ మంత్రి కేటీఆర్ గొప్ప లీడర్ కాదు, తప్పు లీడర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతక్క మీడియాతో మాట్లాడుతూ అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్ అని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ లో దొంగ ఓట్లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2023 ఎన్నికల్లో కూడా ఆ ఓట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. అవి దొంగ ఓట్లయితే దానికి కారణం మీరే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నచ్చని ఓట్లను తీసేసిన చరిత్ర బీఆర్ఎస్ ది అని ఆరోపించారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు అని విమర్శించారు. ప్రస్తుతం కారు కు పంక్చర్ అయింది. పనికి రాకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నది కాంగ్రెస్. ఇళ్లు ఇస్తామని మోసం చేసింది బీఆర్ఎస్ అని అన్నారు. బీసీ జీవో ఆగినందుకు బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోండి. మంత్రులం అందరం కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్.. ప్రజల మనోభావాలను ప్రాంత అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తుంది. పక్కా లోకల్ అయిన నవీన్ యాదవ్.. మీ కష్టసుఖాల్లో భాగం పంచుకునే వ్యక్తి. విదేశాల్లో ఉద్యోగం చేసే అవకాశం ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధి కోసం.. ప్రజాసేవ కోసం ఎన్నికల బరిలో నిలిచారు. కాంగ్రెస్ గుర్తుపై ఓటేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి. పీజేఆర్ మరణంతో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి తెచ్చుకుందాం. ఎన్నో సంక్షేమ పథకాలను రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తోంది. హైదరాబాద్ అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది అని మంత్రి సీతక్క తెలిపారు.

# వెల్‘లెస్’ వైద్య సేవలు



**నయీంనగర్ అక్టోబర్ 14 (మనసులో మాట)** హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆవరణలోని వెల్‌నెస్ కేంద్రంలో ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయులు, పింఛనర్లు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డు ఆధారంగా విస్తృతమైన వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం సాధారణ వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి. సాధారణ వైద్యులు ముగ్గురు, దంత వైద్యులు ఇద్దరు, స్త్రీ సంబంధిత వైద్యులు, రేడియాలజిస్ట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. గుండె, ఎముకల, జనరల్ ఫిజీషియన్, చిన్న పిల్లల వైద్య నిపుణులకు ఉద్యోగాలు రావడంతో వెళ్లారు. ప్రస్తుతం ఆ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఫార్మసీ ఒకే కౌంటర్ ఉండటంతో ఔషధాల పంపిణీ ఆలస్యమవుతోంది. వైద్యులను నియమించి వారంలో రెండు రోజులైనా సేవలందించాలని రోగులు విన్నవిస్తున్నారు. పర్యవేక్షణ లేక వైద్యసిబ్బంది సమయపాలన పాటించడం లేదు.ఔషధాల కొరత ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ రుగ్మతలతో వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో ఔషధాలు అందడం లేదు. బీపీ, మధుమేహం, తదితర రకాల మాత్రల కొరత తీవ్రంగా ఉందని బాధిత రోగులు వాపోతున్నారు. తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ ఫార్మసీలో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరముంది. ఉన్నతాధికారులకు నివేదించాం: –చరణ్, వెల్‌నెస్ ఇన్‌ఛార్జివిద్యుత్తు అంతరాయం కలిగినపుడు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే యూపీఎస్‌లు పాడయ్యాయి. కొన్ని జబ్బులకు సంబంధించి మాత్రల సమస్య ఉంది. ఇక్కడ నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం

## మంత్రులు తుమ్మల, పొన్నం పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపాటు

**హైదరాబాద్ (మనసులోమాట),అక్టోబర్ 14**: మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా..? అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. వాళ్లు చనిపోతే వాళ్ల భార్యలు ఏడుస్తారో లేదో మంత్రులే చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా, చిల్లరగా మాట్లాడారని తాతా మధు విమర్శించారు. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకరమన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారని, కానీ ఇలా నీచంగా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. మేయర్ విజయలక్ష్మిని, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారని



మధు మండిపడ్డారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు.. రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారని ఆరోపించారు. తెలంగాణ మహిళలకు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### పార్కు స్థలాన్ని.. అక్రమంగా
## రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను వెంటనే రద్దు చేయాలి

**ఎల్బీనగర్ (మనసులో మాట ప్రతినిధి),అక్టోబర్ 14**:ప్రతినిధి బి.యన్ రెడ్డి నగర్ పరిధిలోని శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న చత్రపతి శివాజీ పార్కునులి అక్రమంగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి కాలనీవాసులతోకలసివినతిపత్రంఅందజేయడంజరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్లో శ్రీపురం కాలనీ ఉంది. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 200 లో ఈ కాలనీ ఉంది. 1967లో కాలనీ లేఅవుటు ఏర్పాటు చేసిన సందర్భంలో సుమారు 5000 గజాల స్థలాన్ని పార్కు కోసం మరియు కొన్నిచోట్ల కమిటీ హాల్ కోసం, క్రీడా ప్రాంగణం కోసం స్థలాలను వదిలి పెట్టడం జరిగింది. అందులో భాగంగా పార్కు స్థలములో ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు వెచించి పార్కు స్థలమును అభివృద్ధి చేయడం జరిగింది.అట్టి స్థలములను కొందరు వ్యక్తులు వనస్థలిపురం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ తో కలిసి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి వనస్థలిపురం సబ్ రిజిస్టర్‌కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది కావున ఇట్టి రిజిస్ట్రేషన్ పత్రాలను వెంటనే రద్దుచేసి కాలనీ వాసులకు న్యాయం చేయాలని మరియు తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పైన మరియు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తుల పైన చట్టపరమైన మరియు న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరడం జరిగింది. స్పందించిన మంత్రిగారు త్వరలోనే సంబంధిత వ్యక్తులపై మరియు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పైన పూర్తి విచారణ జరిపించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రెడ్డి, పాశం విట్టల్ రెడ్డి, కల్లు విష్ణు వర్ధన్ రెడ్డి,కండె రాజేందర్, చిగురింత శ్రీధర్ రెడ్డి ,జెల్ల రాములు మరియు తదితరులు పాల్గొన్నారు

### మాగంటి సునీతా గోపీనాథ్ కు బీ ఫామ్ అందజేసిన కేసీఆర్



**హైదరాబాద్ ,(మనసులో మాట),అక్టోబర్ 14**:జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక లో బీఆర్ఎస్ అభ్యర్థి గా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది.

### శ్రీవారి ఆలయ సప్తాహ వార్షిక బ్రహ్మోత్సవాలు

**నాచారం.(మనసులో మాట),అక్టోబర్ 14**: నాచారం హెచ్ఎంటీ నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ముత్యాల పందిరిలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ఆర్. వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, కమిటీ ప్రతినిధులు శేషారెడ్డి, వై. జనార్దన్ రావు, లక్ష్మణ్ రాజ్ పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు

**సిరిసిల్ల పట్టణం ,(మనసులో మాట),అక్టోబర్ 14**: రహదారి భద్రతను విస్మరించే ఉల్లంఘనులకు కళ్లెం వేసేందుకు కేంద్రం నిబంధనలను కఠినతరం చేసింది. ఇష్టారీతిగా వాహనాలు నడుపుతూ జరిమానాలు చెల్లించని వారిపై చర్యలకు పలు నిబంధనలు ప్రతిపాదించింది. కేంద్ర రవాణాశాఖ మోటారు వాహన చట్టం తాజాగా సవరించింది. ఫలితంగా వాహన స్వాధీనం, వాహన విక్రయాల సమయంలో చర్యలు తీసుకునే ఆస్కారం ఉంది. నియమాలు పాటించాల్సిందే.. జిల్లాలో 1.92 లక్షల కుటుంబాలు, 5.7 లక్షల జనాభా నివసిస్తోంది. మారుతున్న కాలానికి తగ్గట్లుగా ప్రజల్లో వాహన వినియోగం పెరిగింది. జిల్లాలో అన్ని రకాల వాహనాలు కలిపి 1.46 లక్షల ఉన్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలదే సింహభాగం. ఇక్కడి వరకు భాగానే ఉన్నా రహదారి భద్రతా నియమాలు పాటించడంలో చోదకులు నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఏటా పెరుగుతున్న చలాన్ల గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. శిరస్త్రాణం ధరించకపోవడం, మైనర్ డ్రైవింగ్, చరవాణి వినియోగంతో చాలావరకు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరు నంబర్లు తొలగించి వాహనాలు నడుపుతున్నారు. నిత్యం పోలీసులు, రవాణాశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతూ అవగాహన కల్పిస్తున్నా మార్పు



కనిపించడం లేదు. ఇబ్బందులు తప్పవు కేంద్ర రవాణాశాఖ ప్రతిపాదనల ప్రకారం వాహనానికి వేసిన చలాన్లు 45 రోజుల్లోపు చెల్లించాలి. అయిదు కంటే ఎక్కువ పెండింగ్‌లో ఉండి వాహనం పట్టుబడితే పోలీసులు, రవాణాశాఖ అధికారులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. తీవ్రతను బట్టి లైసెన్సులు కూడా రద్దు చేసే అధికారం కల్పించింది. ఆలస్యంతో రవాణాశాఖ ఆ వాహనంపై ఎలాంటి లావాదేవీలకు అనుమతించదు. వాహనం విక్రయ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

# అక్రమార్కుల పంథా.. అడ్డదారుల్లో దందా




**వెంకటాపురం ,(మనసులో మాట),అక్టోబర్ 14**::అభయారణ్యంలో స్మగ్లర్లు పేట్రేగుతున్నారు. వన సంపదను కొల్లగొట్టడంతో పాటు వన్యప్రాణాలను వేటాడుతున్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ.. నిరంతరాయంగా దందా సాగిస్తున్నారు. టేకు కలపను దారి మళ్లిస్తూ.. వన్యప్రాణుల అవయవాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కుల అడ్డదారులకు అధికారులు కళ్లెం వేయలేకపోతున్నారు. తాజాగా వెలుగుచూసిన ఘటనలు అధికారుల నిఘాలోపానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో అడవులు విస్తరించి ఉన్నాయి. సహజ సిద్ధమైన వనాలు వన్యప్రాణులకు నిలయంగా మారాయి. మూగజీవాల సంఖ్య రెట్టింపైనట్లు అటవీశాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. స్మగ్లర్ల గొడ్డలివేటుతో టేకు కనుమరుగు కాగా, అక్రమార్కుల కన్ను పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ కలపపై పడింది. రాత్రివేళ రవాణా పరిపాటిగా ఉంది. అదేక్రమంలో కొందరు వేటనే జీవనోపాధిగా మార్చుకుని దుప్పులు, అడవి పందులు, జింకలు, కొండగొర్రెలు, కుందేళ్లు, అలుగులను హతమార్చుతూ సరిహద్దులు దాటిస్తుండటం కలవరానికి దారి తీస్తోంది.ములుగు జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న మదనపల్లిలోని ఓ ఇంట్లో ఈ నెల 8న నాటుబాంబు పేలింది. ఇంట్లోనే ఈ ఘటన జరగడం అటవీ, పోలీసు శాఖల నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఈ నెల 4న ములుగు జిల్లా పస్రా నుంచి గుండాల, ఇల్లందు మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు టేకు దుంగలను తరలిస్తున్న వాహనాన్ని అటవీ అధికారులు పట్టుకున్నారు.

హనుమకొండ జిల్లా ఉనికిచర్ల బైపాస్ వద్ద ఈ నెల 5న అలుగు పొలుసులను హైదరాబాద్‌కు రవాణా చేస్తున్న ముఠా ప్రత్యేక నిఘా విభాగానికి చిక్కింది. ఈ ముఠాలో వాజేడు, మంగపేట, ఏటూరునాగారం ప్రాంతాలకు చెందిన స్మగ్లర్లు ఉన్నారు. కొరవడిన ‘క్యాచ్ ద ట్రాఫ్’ వన్యప్రాణుల రక్షణకు అటవీశాఖ చేపట్టిన ‘క్యాచ్ ద ట్రాఫ్’ నిఘా కొరవడింది. అడవి జంతువులు సంచరించే ప్రాంతాలు, అక్రమార్కుల కదలికలను గుర్తించేలా తీసుకునే చర్యల్లో లోపం నెలకొందనే విమర్శలున్నాయి. స్మగ్లర్లు ఉచ్చులు, విద్యుత్తు తీగలు, నాటుబాంబులతో మూగజీవాలను బలిగొంటున్నారు. అవసరమైన సామగ్రిని గుట్టుగా రవాణా చేస్తూ రహస్య ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో తాజాగా నాటుబాంబు పేలడం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం పరిధిలో వన్యప్రాణి మాంసం పట్టుబడటం అక్రమానికి తార్కాణంగా ఉంది.‘వన్యప్రాణుల వేట, కలప అక్రమ రవాణా నియంత్రణకు నిఘాను తీవ్రం చేశాం. స్మగ్లర్లు తిరిగే అనుమానిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాం. బేస్ క్యాంపులతో పాగా వేశాం. వన్యప్రాణుల రక్షణకు సమాచార వ్యవస్థను బలోపేతం చేశామ’ని ములుగు ఎఫ్ఆర్వో డోలి శంకర్ తెలిపారు.

# సీఎం మాటలు నీటి మూటలేనా

### కమీషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..?
### మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ



**హైదరాబాద్ ,(మనసులో మాట),అక్టోబర్ 14**: గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమీషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ‘రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?’ అని ప్రశ్నించారు.‘కమీషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?’ అని హరీశ్‌రావు నిలదీశారు.

‘మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సమస్యలకు పరిష్కారం ఎలా చూపుతారు? గణితం ఉపాధ్యాయులను నియమించాలని మెదక్ జిల్లా చేగుంట గురుకులం విద్యార్థులు రోడ్డెక్కారు? పురుగులన్నం మాకొద్దు అంటూ నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు? గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు’ అని మండిపడ్డారు.

‘గ్రీన్ చానెల్లో గురుకులాలు, వసతి గృహాల బిల్లులు చెల్లిస్తామన్న మాటలు ఇంకెప్పుడు కార్యరూపం దాల్చుతాయి? ఫోటోలకు ఫోజులు ఇవ్వడం, ఏదో చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంవల్ల గురుకులాల్లో సమస్యలు తీరవు. గురుకులాల కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, గురుకులాల అద్దె బకాయిలు, నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు, మెస్, కాస్మొటిక్, స్టిచ్చింగ్ ఛార్జీలు వెంటనే చెల్లించాలి. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలి’ అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు

# వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

చేవెళ్ల ఎస్సై వనం శిరీష

షాబాద్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ శిరీష



**చేవెళ్ల (మనసులో మాట),అక్టోబర్ 14**: వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని చేవెళ్ల ఎస్సై వనం శిరీష సూచించారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో షాబాద్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శిరీష మాట్లాడుతూ... వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. బైక్ నడుపుతున్న వ్యక్తి వెనకాల కూర్చున వ్యక్తి ఇద్దరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్, లైసెన్స్ లేకుండా పట్టుబడిన వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కారు నడుపుతున్న ప్రతి ఒక్కరు సిట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరీమానాలతో పాటు జైలు శిక్షకు విధిస్తామన్నారు. అలాగే చేవెళ్ల బస్టాండ్ నుండి షాద్నగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న విషయాన్ని గమనించి బస్సును వాపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఫుట్ బోర్డు ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. బస్సు డ్రైవర్ తో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.50 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**సుజాతనగర్ (మనసులో మాట),అక్టోబర్ 14** రూ.2.50 కోట్ల విలువైన 499 కిలోల గంజాయిని కంటెయినర్‌లో తరలిస్తుండగా పోలీసులు స్వాధీనపరచుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. సుజాతనగర్ ఠాణాలో ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజస్థాన్‌కు కంటెయినర్‌లో గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో తనిఖీలు చేపట్టారు. కంటెయినర్‌ను పరిశీలించగా 96 ప్యాకెట్ల గంజాయి లభ్యమైంది. మహారాష్ట్రకు చెందిన జగదీశ్ జయరాం పాటిల్, కర్ణాటకకు చెందిన సంజు కుమార్‌ను అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు మహారాష్ట్రకు చెందిన అమిత్ రోహిదాస్, ఒడిషాకు చెందిన హరి పరారయ్యారు. గతంలోనూ నిందితులపై గంజాయి రవాణా కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. కేసుల నమోదులో దేశంలోనే ప్రథమ స్థానం.. గంజాయి రవాణాను నిరోధించడం, కేసుల



నమోదులో దేశంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఎస్పీ రోహిత్‌రాజు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో రూ.25.89 కోట్ల విలువైన 5,200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 59 కేసులు నమోదయ్యాయని, 189 మందిని అరెస్టు చేశామన్నారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదుతో పాటు వారి ఆస్తులను ఆటాచ్ చేస్తున్నామని వివరించారు.డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీసీఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన నిలిపివేత బకాయిలు చెల్లించట్లేదని




**నిజామాబాద్ (మనసులో మాట),అక్టోబర్ 14**: ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పేద విద్యార్థులకు నాణ్యమైన ప్రైవేటు విద్యనందించే లక్ష్యంతో ప్రభుత్వం 'బెస్ట్ అవైలబుల్ పాఠశాలల' పథకాన్ని అమలు చేస్తోంది. అర్హులైన విద్యార్థులను సంబంధిత అభివృద్ధి శాఖలు ఎంపిక చేస్తుండగా.. వారి ఫీజుల్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. గత మూడున్నర ఏళ్లుగా నిధులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులను యాజమాన్యాలు అనుమతించే పరిస్థితి లేకుండా పోతోంది. 11 బడుల్లో పథకం అమలు బెస్ట్ అవైలబుల్ పథకం(బీఏఎస్) అమలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు వసతి లేకుండా బోధన అందిస్తారు. ఇందుకు ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.28 వేలు చెల్లిస్తుంది. 6-10వ తరగతుల వారికి హాస్టల్ వసతి కూడా కల్పిస్తారు. వీరికి ఒక్కొక్కరికి రూ.42 వేలు మంజూరవుతున్నాయి. హాస్టల్‌లో చేరేవారికి పాఠ్య, రాత పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులు, కాస్మెటిక్ ఛార్జీలు, భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. జిల్లాలో మొత్తం 11 పాఠశాలల్లో బీఏఎస్ పథకం కొనసాగుతుండగా.. 1500 మందికి పైగా విద్యార్థులు వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఆరంభంలోనే ప్రవేశాలకు నిరాకరణ బకాయిలు విడుదల చేసేవరకు విద్యార్థులను తిరిగి చేర్చుకోబోమని ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే యాజమాన్యాలు తల్లిదండ్రులు, అధికారులకు స్పష్టం చేశాయి. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు కలుగజేసుకుని త్వరలోనే ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇది జరిగి నాలుగు నెలలు పూర్తయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్‌చేసి విద్యార్థులను బడికి పంపొద్దని చెప్పారు. అక్టోబరు 6వ తేదీ నుంచి సమ్మె ప్రారంభించాయి. మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు సైతం రోడ్డెక్కాల్సి వచ్చింది. జిల్లా కేంద్రంలో సోమవారం ధర్నా చేపట్టారు. 'బీఏఎస్ పథకం బకాయిలు పెండింగ్‌లో ఉన్నది వాస్తవమే. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి రూ.6.5 కోట్ల బకాయిలున్నాయి. వీటికి సంబంధించిన టోకెన్లను కలెక్టర్ ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించారు. నిధులు విడుదల కావాల్సి ఉంది' అని జిల్లా సాంఘిక సంక్షేమాభివృద్ధి అధికారి రజిత తెలిపారు.బకాయిలు.. రూ.3 కోట్లపైనే జయసింహ గౌడ్, 'ట్రస్మా' రాష్ట్ర కార్యదర్శి, నిజామాబాద్‌తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే పథకం నిధుల లేమితో నీరుగారిపోతోంది. నిజామాబాద్ నగరంలోని మా ఒక్క పాఠశాలకే మూడున్నర ఏళ్లలో రూ.3 కోట్లు రావాల్సి ఉంది. ఇంత మొత్తంలో బకాయిలు పేరుకుపోవడంతో పాఠశాల నిర్వహణ ప్రశ్నార్థకమవుతోంది. ప్రభుత్వ ప్రతినిధులను కలిసినా స్పందన లేదు.

# రీల్స్ యావలో లక్ష్యం స్ట్రోక్



**నాగర్‌కర్నూల్, వనపర్తి (మనసులో మాట),అక్టోబర్ 14**:సమయం ఎంతో విలువైనది. గడిచిన కాలాన్ని ఎవరూ తీసుకురాలేరు. దాన్ని సద్వినియోగం చేసుకుంటేనే బంగారు భవిష్యత్తు. యువత చాలామంది జీవితానికి లక్ష్యమంటూ లేకుండా గడిపేస్తున్నారు. చరవాణుల్లో అంతర్జాలన్ని వినియోగిస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ సమయాల్లో యువత ఏం చేస్తోంది..? ఏ విషయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అన్న అంశంపై ఉమ్మడి జిల్లాలో వంద మంది యువతీ, యువకులను సర్వే చేయగా వచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి33 మంది.. : చాలా మంది యువత ఖాళీ సమయాల్లో ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్‌ల్లో రీల్స్ చూస్తున్నారు. నచ్చిన అంశాలను అంతర్జాలంలో శోధిస్తున్నారు. చదువు, ఉద్యోగానికి సంబంధించిన అంశాల గురించి నెట్‌లో వెతుకుతున్నట్లు తక్కువ మంది సమాధానం ఇచ్చారు. ప్రతి రోజూ వార్తలు చదువుతామని చెప్పే వారూ తక్కువగానే ఉన్నారు. యూట్యూబ్‌లో వీడియోలు, కొన్ని యాప్‌ల్లో పాటలు వినడం కొందరికి నిత్యకృత్యమైంది. ఇలా ఉమ్మడి జిల్లాలో వంద మందిలో 33 మంది రీల్స్ చూసేస్తున్నారు.సామాజిక మాధ్యమాల్లో చురుకుగా.. : ఆధునిక యుగంలో ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడం, ఎక్కడి నుంచో వచ్చిన కొన్ని అసత్య ప్రచారాలను వ్యాప్తి చేయడంలో కొందరు తెలియకుండానే ఇరుక్కుపోతున్నారు. సాధ్యాసాధ్యాలను అంచనా వేయకుండా ఇతరులకు షేర్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. వీటి ఊబిలో పడి కుటుంబసభ్యులకు తగిన సమయం కేటాయించకపోవడంతో వారి మధ్య గొడవలు పెరుగుతున్నాయి. ఈ విషయమై సర్వే నిర్వహించగా వందలో 29 మంది సామాజిక మాధ్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తేలింది.పోటీ పరీక్షల కోసం అన్వేషణ.. : చరవాణులు వినియోగించుకొని కొందరు తప్పుదారిన పయనిస్తుంటే, మరికొందరు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటున్నారు. ఉద్యోగాల కోసం సమాయత్తం అవుతున్న నిరుద్యోగులు మాత్రం పోటీ పరీక్షలకు అవసరమైన సమాచారం కోసం అంతర్జాలంలో శోధిస్తున్నారు. పుస్తకాలు చదవడానికి గ్రంథాలయాలకు అతికొద్ది మంది మాత్రమే ఆసక్తి కనబరుస్తున్నారు. కొత్త విషయాల గురించి అన్వేషణ, ప్రాజెక్టు పనుల రూపకల్పనకు కొందరు చరవాణులను వాడుతున్నారు.ఆన్‌లైన్ ఆటల్లో మునిగి.. : ఉమ్మడి చాలా మంది యువత ఆన్‌లైన్ ఆటలకు బానిసలుగా మారారు. తల్లిదండ్రులు మందలిస్తే గట్టిగా అరవడం, ఇంట్లో ఏ పని చెప్పినా చేయకుండా ఎదురు సమాధానం చెబుతున్నారు. కొందరు వాటికి బానిసలుగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు అక్కడక్కడ వెలుగు చూస్తూనే ఉన్నాయి. మైదానాల్లో ఆటలు ఆడేవారు తక్కువగా ఉన్నారు.

# ఇక పర్యవేక్షణ పక్కా

**పాల్వంచ, (మనసులో మాట),అక్టోబర్ 14**:ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కారు సమాయత్తమవుతోంది. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాలల వరకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి పకడ్బందీగా పర్యవేక్షించనుంది. ప్రతి 100 పాఠశాలలకు ఒక కమిటీని నియమించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని సంకల్పించింది. ప్రాథమిక పాఠశాల స్థాయిలో సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) ప్రధానోపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), ఉన్నత పాఠశాలలకు పీజీ హెచ్‌ఎం సంబంధిత కమిటీలకు నాయకులుగా వ్యవహరిస్తారు. వీరికి ప్రభుత్వమే రవాణా భత్యం చెల్లిస్తుంది. కమిటీలో చోటుదక్కించుకున్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో పాఠాలు బోధించాల్సిన అవసరం లేదు. సర్కారు కేటాయించిన పాఠశాలలను పర్యవేక్షిస్తూ వాటి స్థితిగతులపై ఎప్పటికప్పుడు డీఈఓకు నివేదిక అందించాలి.

కమిటీల నియామకం ఇలా..పాఠశాలల తనిఖీ కమిటీలను



కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఈఓ, సీనియర్ ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయురాలు నియమిస్తారు.

ప్రాథమిక స్థాయిలో ఒక్కో కమిటీలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఇద్దరు ఎస్జీటీలు, ప్రాథమికోన్నత పాఠశాలల కమిటీలో ఎస్ఏ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, పీఈటీ, ఉన్నత పాఠశాలల కమిటీలో హైస్కూల్ హెచ్‌ఎం, ఏడుగురు సబ్జెక్టు టీచర్లు, ఒక పీఈటీ ఉంటారు.

ప్రాథమిక స్థాయిలో కమిటీ మౌలిక భాషా గణిత అభివృద్ధి(ఎఫ్ఎల్ఎన్)ని పరిశీలిస్తుంది. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల కమిటీలు ఆరోతరగతి నుంచి తొమ్మిదోతరగతి వరకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమం(ఎల్ఐపీ)ని పర్యవేక్షిస్తాయి. ఆయా కమిటీలు రోజువారీగా నివేదిక రూపొందించాలి. పాఠశాలల లోటుపాట్లను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాలి. కమిటీల నివేదిక ఆధారంగా సంబంధిత అధికారులు మార్పులు, చేర్పులు చేపట్టవచ్చు.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీ కమిటీలను నియమిస్తాం. ఇప్పటికే మండల స్థాయిలో ఎంఈఓలు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పర్యవేక్షిస్తున్నారు'

# 'కారు'కొండను తవ్వేస్తున్నారు



**కొత్తగూడెం (మనసులో మాట),అక్టోబర్ 14**: లక్ష్మీదేవిపల్లి: బౌద్ధమత ఆనవాళ్లు, ప్రకృతి అందాలకు నెలవైన కారుకొండ పెద్దగుట్టపై అక్రమార్కులు కన్నేశారు. విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరుపుతూ ప్రకృతి వనరులను విధ్వంసం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోని లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గుట్ట ఆనవాళ్లు చెరిగిపోతున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవటం గమనార్హం. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతోనే కొండలను మట్టిమాఫియా పిండి చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గుట్టను కరిగిస్తున్నారిలా..కొత్తగూడెం నుంచి ఇల్లెందు వెళ్లే బైపాస్ రోడ్డును ఆనుకొని హేమచంద్రాపురం దాటిన తరువాత కారుకొండ గుట్ట ఉంటుంది. కొందరు అక్రమార్కులు గతంలోనే ఈ గుట్టను రంపంతో కోసినట్టుగా మట్టిని తరలించారు. ఈసారి మట్టి మాఫియా మరో ఎత్తుగడ వేసింది. ఎప్పటిలాగే రోడ్డువైపు కాకుండా గుట్ట వెనుక భాగంలో తవ్వకాలు మొదలుపెట్టింది. ఆదివారం వచ్చిందంటేచాలు అధికారుల కళ్లుగప్పి భారీ యంత్రాలతో గుట్టను తొలిచేస్తోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోజుకు 400-500 ట్రాక్టర్ల మట్టి, గ్రావెల్ తరలించటంతో కొండ కరిగిపోతోంది. మట్టి తవ్వకాలకు అడ్డొచ్చిన వృక్షాలూ నేలమట్టమయ్యాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో కారుకొండ అందాలు కనుమరుగవుతాయని ప్రకృతి ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మామూళ్ల మత్తు వదిలితేనే..జిల్లాలో ప్రకృతి వనరుల విధ్వంసం యథేచ్ఛగా సాగుతున్నా అడ్డుకునేవారు కరవవుతున్నారు. కొందరు అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడుతుండటంతో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట పడటం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వనరుల దోపిడీ ఇష్టారాజ్యంగా సాగుతోంది. ఇదే అదనుగా అందినకాడికి మట్టి మింగి అక్రమార్కులు జేబులు నింపుకొంటున్నారు. ఎవరైనా అధికారులు మట్టి తవ్వకాలను నిలిపేసినా.. వాహనాలను ఆపినా స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ఫోన్లు చేయించి దర్జాగా బయటపడుతున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.ఇతర ప్రాంతాల్లోనూ..కారుకొండ గుట్టల మాదిరిగానే జిల్లాలోని అనేక ప్రకృతి వనరులు అక్రమార్కుల చెరలో చిక్కి కరిగిపోతున్నాయి. ఇల్లెందు, ములకలపల్లి, అశ్వారావుపేట, పాల్వంచ, పాండురంగాపురం, మణుగూరు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు, గుట్టలు, సీతారామ కాల్వగట్టు నుంచి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలించిన ఘటనలు ఇటీవల వెలుగుచూశాయి. కళ్లముందు జరుగుతున్న అక్రమాలను స్థానికులు ప్రశ్నిస్తే.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల కోసం మట్టి తరలిస్తున్నామనే సమాధానం వస్తుండటం గమనార్హం.ఇదే విషయంపై కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీల్దారు శిరీషను 'ఈనాడు' సంప్రదించగా అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ గుట్ట వద్ద మట్టి తవ్వకాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు.

# ఎలక్ట్రానిక్ సిగరెట్, వేపింగ్ మిషన్ల వినియోగం మత్తులో యువత

**ఇందూర్ సిటీ (మనసులో మాట),అక్టోబర్ 14**: ఓ వైపు జిల్లాలో గంజాయి వినియోగం చాపకింద నీరులా వ్యాపిస్తుంటే.. మరోవైపు టీనేజర్లు కొత్త కొత్త చెడు వ్యసనాలకు ఆకర్షితులవున్నారు. తమ జీవితాల్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో నిషేధిత ఈ-సిగరెట్లు, వేపింగ్ మిషన్లు వాడుతూ అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. జిల్లాలో 18-35 ఏళ్ల వయసు జనాభా సుమారు 4 లక్షల వరకు ఉంది. మానసిక ఒత్తిడి, ఇతర సమస్యలతో కొందరు సిగరెట్లకు అలవాటుపడుతున్నారు. ఇంకొందరు ఈ-సిగర్, వేపింగ్ మెషిన్లను మత్తు కోసం విచ్చలవిడిగా వాడుతున్నారు. చేతిలో ఇమిడిపోయే వేపింగ్ మిషన్లను వాడుతుండటం వల్ల యుక్త వయసులోనే ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వివిధ రకాల ఫ్లేవర్లలో లభించే వేప్ జ్యూస్ లేదా ఈ-లిక్విడ్‌ను మత్తు కోసం వాడే వారి సంఖ్య ఇటీవల ఎక్కువవుతోంది. ఇందులో నికోటిన్‌తో పాటు ప్రాణహాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. సోదాలు కొనసాగిస్తూ.. నిఘా పటిష్ఠం పోలీసులు స్పందించి జిల్లాలోని దుకాణాలపై తనిఖీలు చేపట్టాలి. నిషేధిత ఎలక్ట్రానిక్ మత్తు పదార్థాలను గుర్తిస్తే వ్యాపారులపై



చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి సరకు తీసుకురాకుండా నిఘా పెట్టాలి. 'ఈ-సిగరెట్ల విక్రయం, వినియోగంపై నిషేధం ఉంది. విశ్వసనీయ సమాచారంతో పాన్, టీ కొట్ల వద్ద తనిఖీలు చేస్తున్నాం. సమస్య జటిలం కాకుండా నిఘా పటిష్ఠం చేస్తాం. మత్తు అనర్థాలపై యువతకు అవగాహన కల్పిస్తాం' అని నగరానికి చెందిన పోలీస్ అధికారి స్పష్టం చేశారు.

గుట్టుగా అధిక ధరలకు విక్రయం దేశంలో ఎలక్ట్రానిక్ మత్తు ఉత్పత్తులపై 2019 నుంచి నిషేధం అమలులో ఉంది. అయినప్పటికి నిజామాబాద్ నగరంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కొందరు యువత హైదరాబాద్, ముంబయి, గోవా తదితర ప్రాంతాల నుంచి వీటిని తెప్పించుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో కొన్ని పాన్‌షాప్‌లు, బీడీ, సిగరెట్ దుకాణాల నిర్వాహకులు సైతం సరకు తెప్పించుకుని గుట్టుగా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. స్నేహితుల్లో ఒకరి నుంచి మరొకరికి 'ఈ-వ్యసనం' అంటుతోంది. ఈ-ఉత్పత్తులు వాడే వారి నుంచి పొగాకు సిగరెట్ల మాదిరిగా పొగ, వాసన అనేది రాదు. దీనివల్ల తల్లిదండ్రులు సైతం పిల్లల అలవాట్లను గుర్తించలేకపోతున్నారని నిజామాబాద్‌కు చెందిన ఓ పోలీసు అధికారి తెలిపారు. జిల్లా నుంచి ఏటా సుమారు పది వేల మందికి పైగా గల్ఫ్ తదితర దేశాలకు జీవనోపాధి వెతుక్కుంటూ వలస వెళ్తున్నారు. వీరిలో కొందరు దుబాయ్ తదితర ప్రాంతాల నుంచి గ్రామాలకు వచ్చేటప్పుడు నిషేధిత ఉత్పత్తులను తెచ్చుకుని వినియోగిస్తున్నారని తెలుస్తోంది.

# ఇందిరమ్మ' ఇళ్ల నిర్మాణ పురోగతికి చర్యలు




**కామారెడ్డి (మనసులో మాట),అక్టోబర్ 14**:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి పెంచడానికి అధికారులు ఎప్పటికప్పుడు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభమై పది నెలలు గడుస్తోంది. అయినా పురోగతి కనిపించడం లేదు. దీంతో పనుల్లో వేగం పెంచేందుకు అధికారులు.. గృహాలు కట్టుకోని వారికి తాఖీదులు ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. గృహాలు మంజూరైనా ఇప్పటివరకు చాలా మంది ముగ్గు కూడా పోసుకోలేదు. జిల్లాకు 11,623 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. వాటిలో 6,223 నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఇంకా 5,400 గృహాలకు ఇప్పటివరకు ముగ్గు పోయలేదు. వారందరిని ఒప్పించి పనులను ప్రారంభించేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా పనులను మొదలుపెట్టని వారికి గ్రామపంచాయతీ కార్యదర్శులతో నోటీసులు జారీ చేస్తున్నారు. వారం రోజుల్లోగా నిర్మాణాలు ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచిస్తున్నారు. లేనిపక్షంలో 'ఇంటి నిర్మాణానికి సుముఖంగా లేము' అని లేఖ ఇవ్వాలని వారిని కోరుతున్నారు.గతంలోనూ స్పెషల్ డ్రైవ్ గృహాలను నిర్మించుకోలేమని ఈ ఏడాది మే, జూన్ నెలల్లో జిల్లాలోని 987 మంది లబ్ధిదారులు అధికారులకు లేఖలు ఇచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క.. లబ్ధిదారుల వద్దకు వెళ్లి 'ఇందిరమ్మ' ప్రాధాన్యం గురించి వివరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ మేరకు అధికారులు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇళ్లు మంజూరైన వారు త్వరగా నిర్మించుకోవాలని సూచించారు. తాజాగా.. నిర్మాణాలకు ఆసక్తి చూపనివారికి అధికారులు మొదట నోటీసులు జారీ చేస్తున్నారు. తర్వాత వారినుంచి లేఖలు తీసుకుని ఉన్నతాధికారులకు పంపుతున్నారు. నిర్మించాలనుకునే వారికి ముగ్గు పోసేందుకు 5 రోజుల సమయం ఇస్తున్నారు. డబ్బులు లేకుంటే గ్రామాల్లోని మహిళా సంఘాల నుంచి అప్పు తీసుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తుందని వివరిస్తున్నారు. అయినా నిర్మాణాలకు ముందుకురాని వారి ఇళ్లను అధికారులు రద్దుచేసి ఇతరులకు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# త్వరలో టూరిస్టు పోలీసులు

**వరంగల్ (మనసులో మాట),అక్టోబర్ 14**:పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాల్లో ప్రజలకు సహకరించేందుకు, రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా టూరిస్టు పోలీసింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. పోలీసుశాఖలో శిక్షణ పొంది ఉద్యోగం చేస్తున్న కొందరికి పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక శిక్షణనిచ్చి సందర్శన ప్రదేశాల్లో గైడ్స్‌గా నియమిస్తున్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. అక్కడ కొంతమంది సిబ్బందికి శిక్షణ ఇవ్వగా సోమవారం నుంచి విధుల్లో చేరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక స్థలాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఎక్కువగా ఉన్నాయి. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో పోలీసుశాఖలో పనిచేస్తున్న సుమారు 20-30 మంది కానిస్టేబుల్స్‌కి టూరిస్టు గైడ్ కోసం శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలను తయారు చేస్తున్నారు. ఇక్కడ ఎంపిక పూర్తయిన సిబ్బందికి హైదరాబాద్‌లో తర్ఫీదు ఇవ్వనున్నారు. ఎంపిక ఇలా..: ప్రస్తుతం పోలీసుశాఖలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, డిగ్రీ పూర్తి చేసిన వారు ఉద్యోగాల్లోకి వస్తున్నారు. వీరిలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలపై పట్టున్న వారిని గుర్తించి ఎంపిక చేసి టూరిజం విభాగం ఆధ్వర్యంలో పలు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాల గురించి వివరిస్తారు. ఉమ్మడి వరంగల్‌లో రామప్ప, లక్నవరం, వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, బొగత జలపాతం, మరికొన్ని ప్రదేశాలున్నాయి. ఇక్కడ గైడ్స్ కూడా లేరు. త్వరలో ఎంపిక చేసిన కానిస్టేబుల్స్‌కు శిక్షణనిచ్చి నియమించనున్నారు.

## టీనేజర్ల భద్రతకు ఇన్‌స్టాగ్రామ్ కొత్త చర్యలు.. సినిమా స్థాయిలో పరిమితులు

(మనసులోమాట) అక్టోబర్ 14 : మెటాకు చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ టీనేజర్ల భద్రతను బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సినిమాల్లో అమలు చేసే పీజీ-13 రేటింగ్ మార్గదర్శకాలను ఆధారంగా చేసుకొని టీనేజ్ యూజర్లకు అందుబా టులో ఉండే కంటెంట్‌పై పరిమితులు విధించ నుంది. 18 ఏళ్లలోపు ఉన్న యూజర్లను ఆటోమే టిక్‌గా 13ం సెట్టింగ్‌లో ఉంచుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ప్రకటించింది. ఈ సెట్టింగ్‌ను తల్లిదండ్రుల అనుమతి లేకుండా టీనేజ్ యూజర్లు మార్చుకోలేరని తెలిపిందిసినిమాలు, షోలు అనుసరించే పీజీ-13 రేటింగ్ మార్గదర్శకాల తరహాలో ఈ మార్పులు ఉంటాయని ఇన్‌స్టా తన న్యూస్‌రూమ్ పోస్ట్‌లో తెలిపింది. ఇందులో అతి హింసాత్మక సన్నివేశాలు, అశ్లీల కంటెంట్, డ్రగ్స్ వాడకం, అసభ్య పదజాలం వంటి అంశాలను నియంత్రించనుంది. గతేడాది నుంచి టీన్ అకౌంట్లపై తీసుకొస్తున్న భద్రతా చర్యల్లో ఇది అత్యంత ప్రధానమైన అప్‌డేట్ అని పేర్కొంది. దీని ద్వారా ఇప్పటికే ఉన్న ఆటోమేటిక్ ప్రొటెక్షన్‌లను బలోపేతం చేస్తూ, మరింత కఠినమైన ఫిల్టరింగ్ విధానాన్ని ప్రవేశపెడుతుందని ఇన్‌స్టా తెలిపింతప్పు వయసు సమాచారంతో పెద్దవారిలా నటించే




టీనేజర్లను గుర్తించడానికి.. ఇన్‌స్టాగ్రామ్ కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత 'వయసు అంచనా టెక్నాలజీ'ని వినియోగిస్తోంది. అన్ని నియంత్రణలున్నప్పటికీ కొన్నిసార్లు అనుచితమైన కంటెంట్ కనిపించొచ్చని.. దీన్ని అధిగమించడానికి వీలైనంత త్వరగా తమ ఆల్గరిథమ్‌ను అభివృద్ధి చేస్తామని కంపెనీ తెలిపింది. టీనేజర్లకు తల్లిదండ్రులకు మరింత నియంత్రణ ఇచ్చే దిశగా తీసుకున్న ఈ నిర్ణయం కీలకమైందని కంపెనీ తెలిపింది.

## జీమెయిల్ నుంచి జోహోమెయిల్‌కి మారాలనుకుంటున్నారా? ఎలాగో చూసేయండి

(మనసులోమాట) అక్టోబర్ 14 : దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో.. కేంద్రమంత్రి అమిత్ షా జీమెయిల్ నుంచి జోహో మెయిల్‌కి మారారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు దేశీయంగా అభివృద్ధి చేసిన జోహోకు సేవలకు మారుతున్నట్లు తెలిపారు. దీంతో కంపెనీ పేరు మారుమోగుతోంది. జోహో వినియోగదారుల గోప్యతను కాపాడుతూ, ప్రకటనలు లేకుండా సేవలను అందిస్తుంది. వ్యాపారులు, నిపుణులు ఎక్కువగా ఉపయోగించే ఈ ప్లాట్‌ఫాం కస్టమ్ డొమైన్ ఇమెయిల్స్, సులభమైన ఇంటర్‌ఫేస్, గోప్యతా రక్షణలు వంటి సదుపాయాలతో ఆకట్టుకుంటోంది. తక్కువ ఖర్చుతో ప్రొఫెషనల్ స్థాయి టూల్స్ అందిస్తుంది. వ్యక్తిగత లేదా వ్యాపార డొమైన్ పేరుతో ప్రత్యేకమైన ఇమెయిల్ అడ్రెస్ సృష్టించుకునే సదుపాయం ఉంది. అంతేకాకుండా, డిస్ట్రాక్షన్-ఫ్రీ ఇన్‌బాక్స్ అనుభవం కల్పిస్తుంది. జీమెయిల్ నుంచి జోహో మెయిల్‌కి మారడం చాలా సులభం. మీ మెయిల్స్, కాంటాక్ట్స్ ఏవీ కోల్పోకుండా మారొచ్చు. అదెలాగో చూద్దాం.. గూగుల్ ప్లేస్టోర్ లేదా యాప్‌స్టోర్ నుంచి జోహో మెయిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయండి. లేదంటే జోహోమెయిల్ వెబ్‌సైట్‌లో కూడా ఖాతా సృష్టించవచ్చు. ఇప్పుడు మీ వ్యాపారం కోసం అయితే



బిజినెస్ ఇమెయిల్, వ్యక్తిగతంగా అయితే పర్సనల్ ఇమెయిల్‌పై క్లిక్ చేయండి మీ జీమెయిల్ ఖాతాలోకి వెళ్లి క్లిక్ చేయండి తర్వాత ను ఎనేబుల్ చేయండి. దీని ద్వారా జోహో మెయిల్ మీ జీమెయిల్ డేటాను యాక్సెస్ చేసి ట్రాన్స్‌ఫర్ చేస్తుంది జోహో మెయిల్‌లో ఎంపికను ఓపెన్ చేయండి అక్కడ ద్వారా జీమెయిల్ నుంచి మీ ఇమెయిల్స్, ఫోల్డర్లు, కాంటాక్ట్స్ అన్నీ ఇంపోర్ట్ చేయొచ్చు కొత్తగా వచ్చే మెయిల్స్ కూడా జోహో ఖాతాకి రావాలంటే, జీమెయిల్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఎంపికలో మీ కొత్త చిరునామాను నమోదు చేయండి.

# రూ.వెయ్యితో ఎలా బతికేదీ?



(మనసులోమాట) అక్టోబర్ 14 :నెలకు వెయ్యి రూపాయలు లేదా అంతకన్నా తక్కువ పింఛను వస్తే పరిస్థితేంటి? 1952 భవిష్య నిధి చట్టం (ఈపీఎఫ్) కిందకు వచ్చే ఉద్యోగుల పింఛన్ పథకం (1995) కింద 37 లక్షలమంది వృద్ధులు, వారి కుటుంబాలకు ఇస్తున్న మొత్తం ఇంతే! ఈ అరకొర పింఛన్‌తోనే ఆహారం, దుస్తులు, ఇంటి అద్దెలు, వైద్యం వంటి ఖర్చులన్నీ తీరిపోవాలి. ఉద్యోగ జీవితమంతా శ్రమించి, పన్నులు కట్టి, దేశ ఆర్థిక ప్రగతి యజ్ఞంలో భాగస్వాములైన వారికి న్యాయమైన పింఛన్ దక్కేదెప్పుడుదేశంలో కోట్లమందికి ఈపీఎఫ్ పింఛన్‌కన్నా ఎక్కువ మొత్తాలనే వృద్ధాప్య పింఛన్ల కింద చెల్లిస్తున్నారు. వారిలో అత్యధికులు ఉద్యోగాలు చేసి ఆదాయ పన్నులు కట్టినవారూ కాదు. ఉదాహరణకు ఈపీఎఫ్ కనీస పింఛన్ రూ.1000 అయితే, రెండు తెలుగు రాష్ట్రాలు వృద్ధాప్య పింఛన్లను ఇంతకన్నా ఎక్కువే ఇస్తున్నాయి. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛన్ వేల రూపాయల్లో ఉంటుంది. పార్లమెంటు సభ్యులు, అసెంబ్లీ సభ్యులు పూర్తికాలం పదవిలో ఉండకపోయినా పూర్తి పింఛన్ లభిస్తుంది. ఎంపీగా, ఎమ్మెల్యేగా రెండు పదవులూ నిర్వహించిన వారికి డబుల్ పింఛన్లు వస్తాయి. వీరెవరికీ ఈపీఎఫ్ పింఛన్లంత తక్కువగా లభించవు. ఈపీఎఫ్ చందాదారులకు పింఛన్ పొందడం హక్కు అనీ, ప్రభుత్వం చేసే దానం కాదని న్యాయస్థానాలు కూడా స్పష్టం చేశాంఎగవేయడానికి సాకుఈపీఎఫ్ పింఛన్ పథకంలో 5.39 కోట్లమంది సభ్యులు ఉన్నారు. వారిలో ప్రస్తుతం పింఛన్ పొందుతున్నవారి సంఖ్య 81 లక్షలకుపైగానే ఉంటుంది. ఈ కొద్దిమందికి కూడా ఎక్కువ మొత్తంలో పింఛన్లు చెల్లించడానికి కావాల్సిన సొమ్ము తమ దగ్గర లేదని ప్రభుత్వం చేతులు ఎత్తేస్తోంది. ఈపీఎఫ్ పింఛన్ నిధికి ఎంతమొత్తం జమ చేయాలి, ఉద్యోగి రిటైరయ్యాక ఎంతమొత్తం పింఛన్‌గా వస్తుందనేది ముందుగానే నిర్ణయమవుతుంది. కనుక పింఛన్ సరిపోవడం లేదనే కారణంపై తరవాత దాన్ని పెంచడం సాధ్యపడదని ప్రభుత్వం చెబుతోంది. ఇదే సర్కారు మొదటి అభ్యంతరం. యాక్చురియల్ వాల్యుయేషన్ అనేది రెండో అభ్యంతరం. ఇది భవిష్యత్తులో ఉద్యోగికి చెల్లించాల్సిన పింఛన్, గ్రాట్యుటీ మొదలైన వాటికి సంబంధించి ప్రస్తుత విలువను లెక్కించే పద్ధతి. ప్రస్తుతమున్న నిధి, భవిష్యత్తులో జమలను కలుపగా వచ్చే మొత్తం పింఛన్లను చెల్లిస్తూనే ఉండటానికి సరిపోతుందా అనేది ఈ పద్ధతిలో అంచనా వేస్తారు. 2019 మార్చి 31నాటికే ఈ నిధి లోటు ఎదుర్కొంటోందని సర్కారు చెబుతోంది. పింఛన్ విషయంలో ప్రభుత్వం చెబుతున్న మూడో అభ్యంతరం- పే యాజ్ యూ గోకు సంబంధించింది. ఈ పద్ధతిలో ప్రస్తుత ఉద్యోగులు పింఛన్ నిధికి జమ చేస్తూ ఉంటే రిటైరైన ఉద్యోగులకు ఆ నిధి నుంచి పింఛన్లు చెల్లిస్తారు. ఈ పద్ధతిలో ఉద్యోగులే తమలో తాము పింఛన్లు చెల్లించుకుంటారు. కానీ, వాస్తవంలో అలా జరగదని ప్రభుత్వం చెబుతోంది. బయటి నుంచి (అంటే ప్రభుత్వం నుంచి) నిధులు రానిదే పింఛన్ల చెల్లింపు సాధ్యం కాదంటోంది. ఈ అభ్యంతరాలు కేవలం సాకుల్లాంటివేనని తెలుస్తోంది. సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కింద వృద్ధులకు పింఛన్లు ఇచ్చి ఆదుకోవడం ప్రభుత్వ విధి. ఈపీఎఫ్ సభ్యులు ఉద్యోగ విరమణ చేసేనాటికి వస్తున్న జీతంలో కనీసం సగాన్ని పింఛన్‌గా ఇవ్వడం న్యాయం, అవసరం. ఇప్పుడిస్తున్న కనీస పింఛన్లను ఈ స్థాయికి పెంచడం అనివార్య బాధ్యతగా గుర్తించాలి.ఈ ఏడాది మార్చి 31 నాటికి ఉద్యోగుల పింఛన్ పథకంలో జమై ఉన్న మొత్తం రూ.9,92,689 కోట్ల పైచిలుకు అని కేంద్ర కార్మికశాఖ సహాయ మంత్రి శోభా కరాంద్లాజె పార్లమెంటుకు తెలిపారు. ఈ మూలనిధితో పోలిస్తే ఏటా పింఛన్ చెల్లింపులకు ఖర్చవుతున్న మొత్తం చాలా తక్కువ. ఉదాహరణకు 2023-24లో రూ.8,88,269 కోట్ల మూలనిధి ఉండగా, ఆ ఏడాది పింఛన్ల కింద చెల్లించిన మొత్తం అందులో 2.59 శాతమే- అంటే రూ.23,027 కోట్లపైచిలుకు మాత్రమే. ఆ సంవత్సరం మూలనిధిపై వచ్చిన వడ్డీ రూ.58,668.73 కోట్లు. అది ఆ ఏడాది పింఛన్ల కింద చెల్లించిన మొత్తానికి రెట్టింపుకన్నా ఎక్కువే. పైగా పింఛను పథకంలోని మొత్తం 5.39 కోట్లమంది సభ్యుల్లో ప్రస్తుతం పింఛన్ పొందుతున్నవారు కేవలం 15శాతమే. ఏటేటా ఎక్కువమంది రిటైరవుతారు కాబట్టి పింఛన్ చెల్లింపులూ ఎక్కువవుతాయి. అదే సమయంలో అంతకన్నా ఎక్కువగా కొత్త సభ్యులూ ఈపీఎఫ్‌లో సభ్యులవుతారని గమనించాలి. ఏ సంవత్సరంలో చూసినా ఈపీఎఫ్‌లో జమయ్యే మొత్తంకన్నా పింఛన్లుగా చెల్లించే మొత్తం చాలా తక్కువగా ఉంటుంది. నిరుడు పింఛన్ నిధికి రూ. 71,780.41 కోట్లు జమ కాగా, పింఛన్లుగా చెల్లించినది రూ.23,410.17 కోట్లు మాత్రమే. అలాంటప్పుడు పింఛన్లు చెల్లించడానికి డబ్బులు లేవని సర్కారు చెప్పడం సమంజసం కాదనే భావించాలిభారమేమీ కాదు...ప్రస్తుతం ఉన్న 81 లక్షలమంది పింఛన్‌దారుల్లో 78 లక్షల మందికి రూ.5,000కన్నా తక్కువ పింఛన్ వస్తోంది. 58 లక్షల మందికి రూ.2,000కన్నా తక్కువ లభిస్తోంది. వెయ్యి రూపాయల పింఛన్‌ను రూ.5,000కు పెంచా లంటే రూ.46,918 కోట్లు కావాలి.

## హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటిన పసిడి ధర



హైదరాబాద్: దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది.

హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది. మంగళవారం 24 క్యారెట్ల 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1,30,850కి చేరింది. 22 క్యారెట్ల ధర రూ. 1,17,780గా ఉంది. ఇతర తెలుగు రాష్ట్రాల్లోనూ పసిడి దాదాపు రూ.1.30లక్షలకు చేరువలోనే ఉందిఅటు వెండి ధర భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటిందిఅమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఎనర్జీ స్టోరేజ్ రంగంలోకి ఓలా ఎంట్రీ?

దిల్లీ: ప్రముఖ విద్యుత్తు వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్లోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. ఈ మార్కెట్ 2030 నాటికి 30 బిలియన్ డాలర్లు దాటే అవకాశం ఉందని అంచనా. ఈ నేపథ్యంలో ఈ కీలక అంశంపై అక్టోబర్ 17న భారీ ప్రకటన చేయడంపై సంకేతాలిచ్చేలా ఓలా ఎలక్ట్రిక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవీశ్ అగర్వాల్ తాజాగా పోస్టు పెట్టారు. దీంతో ఆ సంస్థ నూతన రంగంలోకి ప్రవేశించనుందనే వార్తలు జోరందుకున్నాయి భారత్‌లో విద్యుత్ రంగం యుటిలిటీ నుంచి డీప్‌టెక్ దిశగా మారుతోందని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో సంస్థ తన ప్రధాన ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారానికి మించి విస్తరిస్తోందనే సంకేతాలు కనబడుతున్నాయి. గృహాలు, వ్యాపారాల కోసం ఓలా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ తయారు చేయొచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇందుకోసం




తమిళనాడులోని ఫ్యాక్టరీలో తయారవుతున్న 4,680 భారత్ సెల్ టెక్నాలజీని ఉపయోగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం బ్యాటరీ విక్రయాల విభాగంలో డిమాండ్ పెరుగుతున్నందున కంపెనీ తీసుకొనే ఈ నిర్ణయం సమయోచితమేనని విశ్లేషకులు భావిస్తున్నారుఈ రంగంలోకి ప్రవేశిస్తే ఓలాకి ఉన్న మౌలిక సదుపాయాల వల్ల ఇతర కంపెనీలతో పోలిస్తే తక్కువ పెట్టుబడితో వేగంగా అభివృద్ధి చెందవచ్చని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇంధన నిల్వ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున ముందుగా అడుగుపెట్టే కంపెనీలకు ఇది పెద్ద అవకాశం కానుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.





### బాలికల సాధికారత, లింగ వివక్షత లపై
# అవగాహన సదస్సు

**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 14:** ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగర వైద్యాధికారి డాక్టర్ పిఎస్ఎస్ డి రత్నకుమారి ఆధ్వర్యంలో మండలం లోని అంగర శ్రీ సిద్ధార్థ జూనియర్ కాలేజీ లో మంగళవారం లింగ వివక్షత, బాలికల సాధికారత అనే అంశాలపై అవగాహన కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగర ఎంపీహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, డిప్యూటీ హెచ్ఇఒ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, ఎం.ఎల్.హెచ్.పి .ఎన్ దేవి, ఆరోగ్య కార్యకర్తలు వెన్నేటి వెంకటేశ్వర్లు, సిహెచ్. దుర్గ ఆశా కార్యకర్తలు, కాలేజీ కరస్పాండెంట్ వి. పరమేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బాలిక కుటుంబానికి వెలుగు భావితరం అభివృద్ధికి పునాది అని సమాజంలో సమాన అవకాశాలు కల్పించకపోతే సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని బాలికల హక్కులు ఆరోగ్యము భద్రతపై అవగాహన కల్పించాలని భేటీ హై తో ,దేశ్ హై అని వివరించారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం, రక్తహీనత నివారించడం, వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కర్తవ్యం అని పోషకాహారం అందించడం ఐసిడిఎస్ యొక్క ప్రధాన కర్తవ్యం అని, ఆరోగ్యంతో పాటుగా మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని తెలియ జేశారు.

### జగ్గంపేటలో బాణసంచా దుకాణాల వద్ద
# అధికారుల తనిఖీలు




**జగ్గంపేట,(మనసులోమాట)అక్టోబర్ 14:** కాకినాడ జిల్లా జగ్గంపేటలో దీపావళి వేడుకల సందర్భంగా బాణాసంచా విక్రయాలు సురక్షితంగా జరగాలన్న ఉద్దేశ్యంతో అధికారులు దుకాణాలను పరిశీలించారు.పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు,సి.ఐ వై.ఆర్.కె. శ్రీనివాస్, ఎం.ఆర్.ఓ రమేష్‌ల ఆధ్వర్యంలో బాణాసంచా షాపులను తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దుకాణదారులు ప్రభుత్వం సూచించిన భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనుమతి లేని ప్రదేశాల్లో బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అధికారుల తనిఖీలతో స్థానిక దుకాణదారులు సైతం జాగ్రత్తలు మరింతగా పాటించేలా ఏర్పాట్లు చేశారు.

# పాఠశాలల్లో చేరిన డీఎస్సీ ఉపాధ్యాయులు



**కపిలేశ్వరపురం (మనసులో మాట)అక్టోబర్ 14:** మెగా డీఎస్సీ ఎగ్జామ్స్ 2025 ద్వారా ఉపాధ్యాయ అర్హత సాధించిన ఉద్యోగులు మండల స్థాయిలో 18 మంది ఉపాధ్యాయులు వారి వారికి కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరారు. అందులో భాగంగా కపిలేశ్వరపురం మండలం నారాయణలంక స్కూలుకు ఒక ఉపాధ్యాయు డు, అద్దంకి వారి లంక 1, కాలేరు 1, అంగర 1, టేకి 3 , మాచర 4 , వాకతిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విధుల్లో చేరారు. ఈ మేరకు నియామక పత్రాలను మండల విద్యా శాఖాధికారి కదలి తాతారావు అందజేశారు. ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో జాయిన్ కాగా ఆయా గ్రామాల పెద్దలు, పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.



# బాలుడు ఆచూకీ తెలపండి

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 14:** గొల్లపాలెం లో అదృశ్యమైన బాలుడు ఆచూకీ తెలియజేయాలని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ కోరారు. మంగళవారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై మోహన్ కుమార్ ఒక ప్రకటనలో తెలుపుతూ ఆదివారం మధ్యాహ్నం నుండి తూటే నాగ దినేష్ తండ్రి గోవింద రాజు వయస్సు 15 సంవత్సరాలు అని గొల్లపాలెం లో ప్రస్తుతం 10 వ తరగతి చదువుతున్నాడనీ ఇంటి నుండి వెళ్ళేటప్పుడు పింక్ రంగు కాలర్ లేని టీ షర్ట్ మరియు బ్లాక్ కలర్ జీన్ ప్యాంటు మరియు తెలుపు రంగు మోడల్ చెప్పులు కలిగి ఉన్నాడన్నారు ఆచూకీ తెలిసిన వారు వెంటనే ఈ క్రింది నెంబర్లకుసమాచారం తెలుపగలరన్నారు. 9440796559, 9154875360, 9652123228, 7815807922

# పౌర సేవా నాణ్యతపై దృష్టి సారించాలి

- సంక్షేమ హాస్టళ్లలో నీటి నాణ్యత, పారిశుద్ధ్యంపై నిరంతర తనిఖీలు జరపాలి
- ఇకపై ప్రతి నెలా 7న క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
- పునరావృత ఫిర్యాదులపై విశ్లేషణ చేసి పరిష్కార మార్గం చూపాలి
- జేసీ మేఘా స్వరూప్




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** పౌర సేవా నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుండి జిల్లా , క్షేత్ర స్థాయి విభాగాధిపతులతో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ వై మేఘా స్వరూప్..పీజీఆర్, వ్యవసాయ అనుబంధ రంగాల్లో యూరియా, ఎరువులు వినియోగం, స్వామిత్వ, పన్ను వసూళ్లు, గ్రామ వార్డు సచివాలయం, సంక్షేమ వసతి గృహాలు, దీపావళి పండుగ షాపులు అనుమతులు ఇవ్వటం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలపై జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ ఆధ్వర్యంలో సంయుక్తంగా సమగ్ర విశ్లేషణ జరిపామని తెలిపారు. మొత్తం జిల్లా లో 2,500 రెవెన్యూ సంబంధిత అర్జీలలో 1,957 ఒకసారి ఇచ్చిన అర్జీలు ఉన్నాయన్నారు. పునరావృతం కేటగిరీలో 162 రెండు సార్లు, కొన్ని మండలాల్లో మూడు సార్లు, కొందరు వ్యక్తులు నాలుగు నుండి పదహారు సార్లు వరకూ పునరావృతంగా అర్జీలు సమర్పించిన ఘటనలు ఉన్నాయని వివరించారు.

రాజమండ్రి రూరల్, కోరుకొండ, దేవరపల్లి, అనపర్తి, గోపాలపురం, నల్లజర్ల, ఉండ్రాజవరం మండలాల్లో ఇటువంటి సందర్భాలు నమోదైనట్లు గుర్తించినట్లు తెలిపారు. ఒకే వ్యక్తి నుంచి పునరావృతంగా అర్జీలు వస్తున్న సందర్భాల్లో ఆర్డీవోలు వ్యక్తిగతంగా పిలిపించి వాస్తవ పరిస్థితులు నిర్ధారించాలని, పరిష్కారం సాధ్యమైన చోట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీని చదివి అర్థం చేసుకుని, వాస్తవ భూస్థితి ఆధారంగా పరిష్కారం చూపితే ఫలితాలు తక్షణమే లభిస్తాయని అన్నారు. ప్రజా సేవలను “ట్రూ స్పిరిట్” లో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం మరింత పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలపై కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు జారీ చేస్తూ రబీ, ఖరీఫ్ సీజన్లలో యూరియా, ఎరువుల వినియోగం ప్రణాళిక సిద్ధం చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో రైతు వారీగా పంటల దశల ప్రకారం ఎరువుల వినియోగ సమయ పట్టిక సిద్ధం చేయాలని, యూరియా సరఫరా సజావుగా సాగుతోందని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సమర్థ ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ల్యాండ్ పార్సెల్ డేటా ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని జేసీ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 59 శాతం పూర్తి అయినట్లు ఆయన వివరించారు. పన్నుల వసూళ్లపై కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో అభ్యంతరాలు వచ్చినా, భూమి విలువ, భవన నిర్మాణ స్థాయిని అనుసరించి పారదర్శకంగా పన్నులు విధిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పన్నుల విధానం, ప్రమాణాలపై స్పష్టత కల్పించడం అవసరమని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా, శుభ్రత, శానిటేషన్ వ్యవస్థలపై క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిపి ప్రతి నెల 7వ తేదీకి శాంపిల్ టెస్టింగ్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. తాగునీటి వనరులు, డ్రెయినేజ్ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంకుల సమీపత వంటి అంశాలు నీటి కాలుష్యానికి దారితీసే అవకాశాలు ఉన్నందున భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ ప్రజల అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించడం ఉద్యోగ బాధ్యతలో సంతృప్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వులను క్షేత్ర స్థాయిలో అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్ ఆధారంగా ప్రజాభిప్రాయ సేకరణ మూడు అంశాలపై జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కారం చూపాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని వాటి విషయంలో పరిష్కార మార్గం ఉన్న యెడల వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.

**దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు, భద్రత చర్యలపై..**

దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు, భద్రత చర్యలపై కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ దీపావళి హోల్ సేల్ స్టాక్ ఉన్న షేడ్స్, షాపులు, తాత్కాలిక స్టాళ్లకు సంబంధించిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో రెవెన్యూ, పోలీసు, ఫైర్ శాఖ అధికారులతో కూడిన మూడు సభ్యుల కమిటీ ద్వారా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. షాపుల్లో ఎలక్ట్రికల్ ఇన్సులేషన్, సర్టిఫికేషన్ విద్యుత్తు సంస్థ అధికారుల ద్వారా భద్రతా ప్రమాణాలు నిర్ధారణ చేసి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. తాత్కాలింగా దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాల్స్ ఐరన్ షేడ్స్ తో ఏర్పాటు, క్లాత్ పరదాలు ఉపయోగించకుండా చూడటం, విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వంటి లోపాలు లేకుండా భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రజా భద్రతకు విఘాతం కలగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇంటి వద్ద భారీ సంఖ్యలో టపాసుల నిల్వ చేస్తున్న వారిపై నిఘా పెట్టడం, అటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో టీ సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, సీపీఓ ఎల్ అప్పలకొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, డీసీఓ ఎం వెంకటరమణ, డిపివో వి. శాంతమణి, డ్వామా పీడీ ఏ నాగ మహేశ్వరరావు, డీబీసీడబ్ల్యువో బీ శశాంక, డీటీడబ్ల్యుఓ కేవన్ జ్యోతి, డీఎస్ఓ వీ పార్వతి, ఏడీ మైన్స్ డీ ఫణి భూషణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

### బాలికలు అన్ని రంగాలలో
# అవకాశాలు అందిపుచ్చుకోవాలి

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు






**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా స్థాయిలో మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్త్రీ సంక్షేమ శాఖ పీడీ టీ శ్రీదేవి అధ్యక్షత వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టీ శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు పొందుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని తెలిపారు. విద్య అనే ఆయుధంతో ప్రతి బాలిక ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి స్ఫూర్తిదాయ కంగా నిలవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పుస్తక పరిజ్ఞానం సాధించి జీవితంలో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపుని చ్చారు. జిల్లా విద్యా శాఖాధికారి కే వాసుదేవరావు మాట్లాడుతూ బాలికలు విద్యలో రాణించడమే కాకుండా ఆత్మ విశ్వాసంతో ప్రతి రంగంలో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే సమాజంలోని అన్ని రంగాలలో విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. మహిళలు, బాలికలు స్వీయ రక్షణ నైపుణ్యాలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కేఎన్ జ్యోతి మాట్లాడుతూ బాలికలు భద్రత, రక్షణ, ఆరోగ్యం, పౌష్టికాహారం మీద అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి మహిళ తన ఆత్మస్థైర్యం పెంపొందించుకుని జీవిత సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సాధన ద్వారా సమాజంలో స్థిరమైన స్థానం పొందాలని సూచించారు. సైబర్ క్రైమ్ సెల్ అధికారి వైఎస్వీ సురేష్‌బాబు మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ వినియో గంలో జాగ్రత్తలు తీసుకోవాలని, సోషల్ మీడియాలో నిర్లక్ష్యం వల్ల సైబర్ క్రైమ్ ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరిం చారు. అనుమానాస్పద ఏపీకే ఫైళ్ళను ఓపెన్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్ లైన్ నెంబర్లను తెలుసుకోవా లని విజ్ఞప్తి చేశారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీ శశాంక మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఆడపిల్లలు శారీరక, మానసిక దృఢత్వం అలవర్చుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. విద్యతో పాటు ఆత్మరక్షణలో నైపుణ్యం పెంపొందించు కోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ పీ కోమల, డీపీఎంఓ కే శ్రీవల్లి, బాలికల చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డీ ఎస్తేరు రాణి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాల సుబ్బారావు, సిడిపీవోలు, బాలికలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కాంతితో మెరిసిన అనఘా అష్టమి వ్రతం

అనపర్తి ఔదంబర దత్తపీఠంలో భక్తి సంద్రం





అనపర్తి, మనసులో మాట అక్టోబర్ 14, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఆర్కే ఎగ్ గోడౌన్ సమీపంలోని, ఔదంబర దత్తపీఠంలో అనఘా అష్టమి వ్రతం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా భక్తి భావంతో జరుగుతున్న ఈ పూజా కార్యక్రమాలను హోమియో వైద్య నిపుణులు డాక్టర్ మల్లిడి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాహకులు శ్రద్ధగా నిర్వహించారు. ఈసారి వ్రతాన్ని అర్చకులు బాలాజీ శర్మ వైభవంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదమంత్రాల మధ్య భక్తుల నామస్మరణతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది. పూజ అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.

### కోరుమిల్లి లో తరచూ
# స్కూల్ - చర్చ్ వివాదం...





**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 14 :** కపిలేశ్వరపురం మండలం లోని కోరుమిల్లి గ్రామంలో ఒకే బిల్డింగ్ లో క్రైస్తవ చర్చ్,స్కూల్ నిర్వహించడం వల్ల తరచూ గ్రామం లోమత [illegible] చేసుకుంటున్నాయి.మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకుల తెర వెనుక రాజకీయాలతో కోరుమిల్లి గ్రామంలోని చర్చి - స్కూల్ వివాదం మళ్ళీ మొదటికి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కోరుమిల్లి గ్రామం లో మదర్ థెరిస్సా ప్రవేటు పాఠశాల ఆవరణలో క్రైస్తవ చర్చి నిర్వహించడం వల్ల, హిందువుల మనోభావాలను దెబ్బతింటున్నాయని ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద హిందూ పరిరక్షణ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సంబంధిత చర్చి యజమానికి వారం రోజుల లోపు వాటికి సంబంధించిన పత్రాలను చూపాలని పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మండల విద్య శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించిన అధికారులు చర్చి నిర్వహకులు క్రైస్తవ సంఘ పెద్దలతో చర్చి విషయం పై చర్చలు జరిపారు. ఈ గతం లో వివాదం సర్దుమనిగింది అనుకునే లోపు, ఈ నెల 12వ తేదీ ఆదివారం మదర్ థెరిస్సా స్కూల్ వద్ద క్రైస్తవ ప్రార్ధనలు చేస్తున్నారనే విషయం గ్రామస్తులకు తెలియడంతో కొంతమంది అక్కడకి వెళ్లి అడుగగా, ఇరు మతల వారి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ విషయం పై వారు పంచాయతీ కార్యదర్శి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. స్కూల్ వద్ద క్రైస్తవ చర్చి ని తొలగించాలంటే గ్రామంలోని హిందూ దేవాలయాలు అన్నీ కూడా తొలగించాలని ,చర్చి నిర్వాహకులు అన్నట్లు, హిందూ పరిరక్షణ సభ్యులు మీడియా ముందు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఈ విషయం పై నిర్లక్ష్యం వహించడం వల్లే తరచూ ఈ వివాదాలు గ్రామంలో చోటుచేసుకున్నాట్లుగా బహిరంగం గా ప్రజలు విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు హిందూ మత సంఘ పెద్దలు ఇచ్చిన పిర్యాదు మేరకు అంగర పోలీసులకు సమాచారం ఇచ్చారు.గ్రామం లో శాంతి భద్రతలకు ఎటువంటి విఘతాలు కలగకుండా ఉండేందుకు అంగర పోలీసు పికెట్టును ఏర్పాటు చేసారు. గ్రామం లో మత ఘర్షణలు చోటు చేసుకోకుండా అధికార్లు చర్యలు తీసుకోవాలని కోరుమిల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం




**అమలాపురం (మనసులో మాట) అక్టోబర్ 14:** కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన గెడ్డం రాంబాబుకు అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గ సీనియర్ వైసిపి నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో రమణారావు రూ.20 వేలు చెక్ ను రామ్మోహన్ రావు అతని తల్లి వెంకటలక్ష్మి కి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గెడ్డం సుబ్బారావు,పరమట పండు,కాట్రు మధు, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను,నేలపూడి సుగంధ కుమార్,గంటా లక్ష్మీ ప్రసాద్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జీవన ఎరువులతో అధిక లాభాలు




**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 14 :** జీవన ఎరువులతో నాణ్యమైన పంటతో పాటు అధిక లాభాలుకలుగుతాయని పెద్దాపురం ఏరువాక కేంద్ర సమన్వయకర్త డాక్టర్ ఏ. సీతారామ శర్మ అన్నారు.మంగళవారం కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ ఆధ్వర్యంలో జీవన ఎరువులు ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం సమన్వయకర్త డాక్టర్ ఏ సీతారామ శర్మ పాల్గొని జీవన ఎరువులు వాడే విధానం, లాభాలు వివరించారు. అంతేకాకుండా జీవనఎరువులు అయినటు వంటి అజోస్పిరిల్లం, ఫాస్ఫరస్ సొల్యూలైజింగ్ బ్యాక్టీరియా మరియు పొటాష్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా మొదలైన జీవన ఎరువుల వాడకం వలన సుమారుగా 25% రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు భూసారాన్ని, భూ ఆరోగ్యాన్ని, రైతుకు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ సర్పంచ్ యాళ్ళ మాణిక్యంబ ఆంజనేయ ప్రసాద్ , వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస వర్మ ప్రశాంత్ వ్యవసాయ సహాయకులు సత్యదేవి, సాహిత్య,సౌమ్య రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనడం జరిగింది.

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం
# డొక్కాసీతమ్మ కాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబర్ 14 :** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు.డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- నైపుణ్యంతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధ్యం
- తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో "వికాస" ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన జాబ్ మేళాలో వీఎంఎస్ (వాయుపుత్ర మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీ తరఫున ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం ఇంటర్వ్యూలో పాల్గొన్న 30 మందిలో 5 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం సాయంత్రం స్వయంగా ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ
నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యాలతో ప్రభుత్వం చేపట్టిన పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, న్యాక్, వికాస వంటి విభాగాల ఆధ్వర్యంలో నిరంతరం జాబ్ మేళాలు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ఉద్యోగం రాకపోయినా అభ్యర్థులు నిరాశ చెందవద్దని, ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టి, త్వరలోనే వారికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.
"అవకాశాలు మన వద్దకు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది," అని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకుంటూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కే లచ్చారావు, వికాస్ స్టాఫ్ బాబు, వీఎంఎస్ కంపెనీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు, రేపు.. నన్నయలో ఆహార మహోత్సవ ప్రదర్శన

బ్యానర్ ఆవిష్కరించి అకాడమిక్ ఈవెంట్స్ ప్రారంభించిన వీసీ




**రాజానగరం (మనసులో మాట), అక్టోబరు 14:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 15, 16 తేదీలలో నిర్వహిస్తున్న ఆహార మహోత్సవ ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భవనంపై నుండి వరల్డ్ ఫుడ్ డే ఆహార మహోత్సవం 2025 బ్యానర్ ను వీసీ ఆవిష్కరించి ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించిన అకాడమిక్ ఈవెంట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఈ నెల15, 16 తేదీల్లో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వ విద్యాలయం పరిధిలోని ఆసక్తి గలవారు వంటలు సిద్ధం చేసుకుని యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ప్రదర్శించవచ్చునని చెప్పారు. ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ భాగస్వామ్య సర్టిఫికెట్టును అందిస్తామని తెలియజేశారు. ఆధునిక జీవితంలో ప్రపంచీకరణ ప్రభావంతో ఆత్మీయతలు, అనుబంధాలు మాయమై సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని, తరాల మధ్య సంబంధాన్ని చాటి చెప్పేందుకు చక్కని కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. మన సంప్రదాయాలను, ఆహారపు అలవాట్లను, వంటకాలను ఆరోగ్యకరమైన జీవితాన్ని, గోదావరి జిల్లా వంటల గొప్పతనాన్ని తెలియజేయాలనే ప్రయత్నమే మెగా ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యం అన్నారు. 1960 కి ముందు అమ్మమ్మ, నాన్నమ్మలు వండిన వంటలు, 1980 కి ముందు వచ్చిన, తర్వాత వచ్చిన కొత్త కొత్త వంటలు, 2001 నుండి ఈ మధ్య కాలంలో వచ్చిన కొత్త కొత్త ఆహారపు అలవాట్లు, వంటలు వీటన్నిటిని సమీక్షించేందుకు నన్నయ వర్సిటీ మెగా ఫుడ్ ఫెస్టివల్ వేదిక అవుతుందన్నారు. తర్వాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భవనంలో మెగా ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించి క్విజ్, డిబేట్, పోస్టర్ ప్రజెంటేషన్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంతో పాటు వివిధ కళాశాలలో నుండి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రపంచ ఆహార భద్రతలో ఆహార నియంత్రణ పాత్ర వంటి అంశాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డీ కళ్యాణి, అధ్యాపకులు ఎంఎం కృష్ణవేణి, కే సింధుజ తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

-సీతంపేటలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక సీతంపేట ప్రాంతంలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైయ్యస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్ గా నిలుస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒక వైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరో వైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని వివరించారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని కితాబిచ్చారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్డీఐను సాధించడం ఇదే తొలిసారన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనుందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుంది. గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభ పరిణామమన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతోందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్యా రంగాలు మెరుగుపడతాయన్నారు. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్‌బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందన్నారు. ఈ సబ్ సీ కేబుల్ నెట్ వర్క్ ను అంతర్జాతీయ నెట్‌వర్క్ కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుందని.... దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు. ఈ హబ్లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూ ట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయన్నారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశ వ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా కడుపు మంటతో గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు.

# కార్పొరేట్ తాయిలాలు మాకొద్దు

- అక్రమ కేసులు బనాయించి, మిఠాయిలు పంచుతారా
- అస్సాగో కంపెనీ బహుమతులను వెనక్కి ఇచ్చిన గుమ్మళ్ళదొడ్డి గ్రామస్థులు






**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 14 :** పచ్చని తమ గ్రామాన్ని కాలుష్య కారకంగా మార్చిన అస్సాగో కంపెనీ యాజమాన్యం ఇచ్చిన బహుమతులు తమకు వద్దని గుమ్మళ్ళదొడ్డి గ్రామస్తులు మంగళవారం కంపెనీ వద్ద సెక్యూరిటీ సిబ్బందికి వెనక్కి తిరిగి ఇచ్చారు. సుమారు సంవత్సరం క్రితం గోకవరం మండలం బొమ్మల దొడ్డి గ్రామంలో ఎంతో ఆర్భాటంగా గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అస్సాగో కంపెనీ వల్ల తాము అనేక ఇబ్బందులను శాంతియుత నిరసన రూపంలో ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసే క్రమంలో తమ గ్రామస్తులు పై అక్రమ కేసులు బనాయించి, ఇప్పుడేమో ఇంటికి మిఠాయిలు తేవడం చాలా దారుణమని గ్రామస్తులు మండిపడ్డారు. అస్సాగో కంపెనీ యాజమాన్యం గత రెండు రోజులుగా గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో గ్రామస్తులను ప్రసన్నం చేసుకోవడానికి మిఠాయి తాయిలాలను ఎరగా వేసే ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. చాలామంది వీటిని తీసుకోవడానికి నిరాకరించారు. అయితే ఇంటిదగ్గర తాము లేని సమయంలో ఇవ్వడం పట్ల గ్రామానికి చెందిన పలువురు మంగళవారం కంపెనీ వద్దకు వెళ్లి వాటిని సెక్యూరిటీ సిబ్బందికి అందజేశారు. పచ్చని పల్లె వాతావరణాన్ని నాశనం చేస్తున్నారని, విపరీతమైన దుర్వాసనలతో కంపెనీకి ఆనుకుని ఉన్న పలువురు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , కొందరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం నాలుగు గ్రామాలకు చెందిన ప్రజానీకం తీవ్ర అవస్థలు ఎదుర్కొంటుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల పేరిట ప్రచార ఆర్భాటాలు తప్పా, తమ గ్రామాలకు ఈ కంపెనీ వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని స్థానికులు ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి, కంపెనీ నుండి వస్తున్న దుర్వాసనను అరికట్టాలని గుమ్మళ్ళదొడ్డి గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి చెందిన పలువురు అస్సాగో బహుమతులు తీసుకోవడానికి నిరాకరించగా, చందాసి చిన్నబాబు తదితరులు మంగళవారం కంపెనీ వద్ద బహుమతులను వెనక్కి ఇచ్చిన వారిలో ఉన్నారు.

# పని భారం తగ్గించాలంటూ రిలే నిరాహార దీక్ష



**తణుకు (మనసులో మాట), అక్టోబరు 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ తణుకు డిపోలో యాజమాన్యం కొత్తగా పెట్టిన పని భారం పెరిగిన రెస్ట్ ఆఫ్ డ్యూటీల యొక్క టైము మరియు కిలోమీటర్లు తగ్గించమని డ్రైవర్ గారపాటి రామారావు అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని, వెహికిల్ కండిషన్ ను మెరుగు పరచాలని, మరియు డిపోలోని మిగిలిన ఇతర సమస్యలపైన తణుకు డిపో నేషనల్ మజదూర్ అసోసియేషన్ మంగళవారం నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్షలో మొదటి రోజు లో భాగంగా తణుకు డిపో డ్రైవర్ లు దూపగంట్ల రాంబాబు, ముదునూరి జగన్నాధ రాజు , పుట్టా వెంకట నాగసుబ్రమన్యం వేల్పూరి రాంబాబు, గారపాటి రామారావు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్ష శిబిరం ను నేషనల్ మజదూర్ యూనిటీ అసోసియేషన్ డిపో సెక్రటరీ బయ్యే సుబ్బారావు, ప్రెసిడెంట్ సరిదే ఏసుబాబు ప్రారంభించారు. ఎం.ఎం.యూ. ఎ డిపో చైర్మన్ తులసి శ్రీనివాసరావు నిమ్మరసం ఇచ్చి శిబిరం లో పాల్గొన్న వారిని అభినందించారు. ఎస్.డబ్ల్యూ.ఎఫ్ మరియు బహుజనసమాజ్ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

# ఎస్పీ ఆధ్వర్యంలో వాహనాల విస్తృత తనిఖీలు



**యానాం(మనసులో మాట), అక్టోబర్ 14:** యానాం బైపాస్ రహదారిలో మంగళవారం రాత్రి ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అటు అమలాపురం వైపు, ఇటు కాకినాడ వైపు వెళ్లే ద్విచక్రవాహనాలు, ఆటోలు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా ఇటీవలి కోనసీమ జిల్లా రాయవరంలో బాణాసంచా ప్రమాదం, పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. యానాం నుంచి దీపావళి సందర్భంగా బాణాసంచా సామాగ్రి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడంపై నిఘా పెంచినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై పునీత్ రాజ్, ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల వ్యసనమే

# ప్రాణాలు తీసాయి...

- నా తండ్రి హత్య లో నిజాలను బయటకు తీయడం లేదని కుమారుడు అంజి ఆరోపణ..
- ప్రభుత్వం తన తండ్రి వెంకటేశ్వర్లు హత్య వెనుక దాగి ఉన్న కుట్రను సంపూర్ణంగా దర్యాప్తు చేయాలి...



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 14:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణానికి చెందిన వల్లూరి రాజా రమేష్ కు కోళ్లను పెంచి కోడిపందాలు ఆడే అలవాటు ఉంది. ఈ నేపథ్యంలో బోదిరెడ్డి వెంకటేశ్వర్లకు కోడిపందాలు ఆడే అలవాటు ఉండటంతో (రాజా రమేష్ వెంకటేశ్వర్లు) వీరీ మధ్య కోడిపందాల ఆటలలో స్నేహం ఏర్పడింది. దీంతో రాజా రమేష్ వెంకటేశ్వర్లు వద్ద పది లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించక పోవడంతో పదేపదే వెంకటేశ్వర్లు అప్పు ఇమ్మని అడగడంతో వెంకటేశ్వర్లను హత్య చేసేందుకు రాజా రమేష్ పెద్ద కుట్రపన్నాడని పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు మంగళవారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ లో నిర్వహించి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల మూడవ తేదీన నర్సీపట్నం మండలం లో కోడిపందాలు ఉన్నాయని ముద్దాయి రాజా రమేష్ వెంకటేశ్వర్లను నమ్మబలికి ఒక కారు లో తీసుకుని వెళ్ళాడు. ముందుగా హత్యకు అనుకున్న పథకం ప్రకారం అతడికి ఒక కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి ఇచ్చాడు. వెంకటేశ్వర్లు స్పృహ కోల్పోవడంతో అతడిని ఎవరు లేని నిర్మానుష్యమైన ప్రాంతమైన కొయ్యూరు మండలం బురద రాళ్ల పెదవలస మధ్య ఉన్న ఘాటి వద్ద హత్య చేసి సాక్ష్యాలను చెరిపే ప్రయత్నం చేశాడని చెప్పారు . మృతుడు వెంకటేశ్వర్లు వద్ద ఉన్న నగదును బంగారాన్ని దోచుకెళ్లినట్లు ముద్దాయి రాజా రమేష్ వివరించినట్లు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు తెలిపారు. అయితే నిజం ఎక్కడ బయట పడుతుందో అని రాజా రమేష్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడితే రాజా రమేష్ తన సోదరుడు ఆస్పత్రిలో చేర్పించారు. ఈ నెల 13వ తేదీ సోమవారం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అవ్వగా అతడిని ప్రత్తిపాడు సిఐ అప్పారావు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు డిఎస్పి శ్రీ హరి రాజు మీడియాతో తెలిపారు.

ఇది ఇలా ఉండగా మృతుడు బొదిరెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు బోదిరెడ్డి అంజి మాట్లాడుతూ తన తండ్రి వెంకటేశ్వర్లు వద్ద ఆరుకాసులు బంగారు నగలు లక్ష రూపాయలు క్యాష్ ఉందని వీటితోపాటు రాజా రమేష్ తన తండ్రికి 10 లక్షలు అప్పుగా తీసుకుని ఇవ్వకపోవడం నిజమేనని అంత మొత్తంలో క్యాష్ తీసుకున్న తర్వాత స్నేహం మధ్య ఎటువంటి విరోధం ఏర్పడకుండా ఇద్దరు కూడా మంచి సత్సంబంధాలు కలిగి ఉండే వారిని అంజి ఆరోపించారు. అయితే తన తండ్రి బలిష్టమైన వ్యక్తినని ఆయనను చంపాలంటే ఒక్కరి వల్ల కాదని ఈ అచ్చ వెనక పెద్ద కుట్రే దాగి ఉందని అంతేగాక తన తండ్రి హత్యలో నలుగురైదుగురు కలిసి ఉంటారని అయితే పోలీసులు ఆ విషయాన్ని రాబట్టకుండా రాజా రమేష్ ను అరెస్టు చేసి జైలుకు పంపడంలో తమకు అనుమానాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి హత్య వెనక రాజకీయ కుట్ర కూడా జరుగుతుందని అంజి ఆరోపించారు. తన తండ్రి హత్య వెనక ఉన్న కుట్రను పోలీసులు వెలిగికి తీయకపోతే తన తన తల్లితోపాటు చెల్లి కూడా పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వెల్లడించారు. తన తండ్రి బోదిరెడ్డి వెంకటేశ్వర్లు హత్య వెనుక ఉన్న



కుట్ర ని జిల్లా ఉన్నత పోలీసు అధికారులు ప్రభుత్వం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర హెూం మంత్రి ఆదేశాలతో వెలికి తీసి ఆ కుట్ర వెనక దాగి ఉన్న వ్యక్తులను కూడా వెంటనే అరెస్టు చేసి నిజాలను నిర్భయంగా వెల్లడించాలని వెంకటేశ్వర్లు కుటుంబం ఈ సందర్భంగా డిమాండ్ చేసింది.

## కంబాల ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రతి నెల

# ఉచితంగా బియ్యం పంపిణీ





**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 14 :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గలోని వేలాది మంది ప్రజలకు విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందిస్తున్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం అయన చేసే దాన ధర్మాలు అనేకం. అయన చేసే సేవా కార్యక్రమంలో బియ్యం పంపిణీ కార్యక్రమం ఒకటి. ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే సంకల్పంతో ప్రతి నెల ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాలలోని నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల వారి కుటుంబ సంఖ్యను బట్టి 10, 15, 20, 25 కేజీల చొప్పున బియ్యాన్ని నేరుగా వారి ఇంటికి తీసుకువెళ్లి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత ఏడాదిగా ప్రతి నెల క్రమం తప్పకుండా పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అక్టోబర్ నెలకు సంబంధించి 200 మంది పేదలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కంబాల శ్రీనివాసరావు సిబ్బంది, బియ్యాన్ని పంపిణీ చేశారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రభుత్వ గుత్తేదారుల సమస్యలు పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సబ్కా కమిటీ**

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** ప్రభుత్వ గుత్తేదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (సబ్కా) తూర్పు గోదావరి జిల్లా కమిటీ తరఫున మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ చాలా కాలంగా పెండింగ్ లో బిల్లులు చెల్లింపులు చేసేందుకు ట్రెడ్స్ విధానం అమలు పరచాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 మే 5న విడుదల చేసిన జీఓ ఎమ్ఎస్ నెంబర్ 71 ను పరిగణలోనికి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బిల్లులు చెల్లింపు విధానంలో ఫిఫో పద్ధతి పాటించాలని, ఇందుకు సదరు అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. ప్రభుత్వం ద్వారా బిల్లులు ఎప్పటికప్పుడు సక్రమంగా చెల్లించే విధంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ గుత్తేదారులను ఆదుకోవాలని కోరారు. జిల్లా కమిటీ చెప్పిన సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ కీర్తి చేకూరి చాలా సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు మద్దాల ధర్మాజీ రావు, సబ్కా స్టేట్ జాయింట్ సెక్రెటరీ ముత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తణుకులో సి.పి ఆర్. విధానంపై విద్యార్థులకు అవగాహన



**తణుకు (మనసులో మాట), అక్టోబరు 14:** తణుకు పట్టణంలోని చిట్టూరి ఇంద్రయ్య డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సమన్వయకర్త పెండ్యాల సూర్య. రెడ్ క్రాస్ సొసైటీ కోచ్ డాక్టర్ ధర్మ ఆధ్వర్యంలో సి.పి ఆర్. విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.గుండె ఆగిపోయినప్పుడు సి. పి ఆర్.గురించి అవగాహన సదస్సు కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ .హెచ్.ఏడుకొండలు. అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ కోడూరి ఆంజనేయులు. చీకటి శ్రీనివాస రావు. ట్రైనింగ్ కోచ్ సాయి. పాల్గొన్నారు.

## చిన్నపాటి నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదు

**- ఇళ్ళల్లో దీపావళి బాణసంచా సామాగ్రి నిల్వ, తయారు చేసినా కఠిన చర్యలు**
**- నిస్సందేహంగా కేసులు నమోదు చేస్తాం**
**- మండపేట రూరల్ సీఐ దొరరాజు**



**మండపేట (మనసులో మాట), అక్టోబరు 14:** దీపావళికి సంబంధించి మందుగుండు సామాగ్రి విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదని మండపేట రూరల్ సీఐ దొర రాజు హెచ్చరించారు. మండపేటలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇళ్ళల్లో దీపావళి బాణసంచా సామాగ్రి నిల్వ చేసినా, తయారు చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిస్సందేహంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్కడైనా నిల్వలను గుర్తిస్తే చుట్టు పక్కల వారు సమాచారం అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. జనావాసాలు మధ్య ఎవరైనా సొంతానికి మతాబులు, చిచ్చుబుడ్లు ఇతర దీపావళి క్రాకర్స్ తదితర చిన్న వైనా పెద్ద వైనా ఎటువంటి బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ ఉంచినా ప్రమాదమేనని అన్నారు. వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మనకెందుకులే అనుకుంటే పక్కింటి ఇళ్లకే పెను ప్రమాదం ఏర్పడుతుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. జనావాసాల మధ్య చిన్నపాటి నిల్వలు ఉంచినా కేసులు నమోదు తప్పదన్నారు. పరిసర ప్రాంతాల్లో నిల్వలు ఏమైనా గుర్తిస్తే సమీప ప్రజలు తనకు సమాచారం ఇవ్వాలన్నారు. (సీఐ 94407 96537 లేదా డయల్ 112) కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లో తప్ప ఇంకెక్కడా రిటైల్ అమ్మకాలు సాగించకూడదన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందకరంగా దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత కంటే ముందుగా మేల్కోవాలని సీఐ హితవు పలికారు.

# ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

**వైద్య విద్య రంగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ సమరభేరి**





**అనపర్తి ( మనసులో మాట) అక్టోబర్ 14,** పేద వైద్య విద్యార్థుల ఆశయాలకు విఘాతం కలిగించే కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలనీ రాష్ట్రంలో వైద్య, విద్య రంగాలను ప్రైవేటు వలల్లోకి నెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనపర్తి వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడాతూ, పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని వై యస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేసి వేల కోట్లు దోచుకునే యత్నం చేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత వైయస్ జగన్ పిలుపుతో కోటి సంతకాల ఉద్యమాన్ని చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17 నుంచి సత్యదీక్షలు ప్రారంభం

**600 మంది గిరిజనులకు దీక్షావస్త్రాలు, మాలలు అందజేత**



**అన్నవరం, ( మనసులో మాట ) అక్టోబర్ 14:** అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి శ్రీసత్యదేవుని దీక్షలు ప్రారంభం కానున్నాయి. కార్తీకమాసంలో సత్యదేవుని మాలాధారణ ఎంతో విశిష్టమైనది. వేలాదిగా భక్తులు సత్యదీక్షలు చేపట్టి స్వామి కృపాకటాక్షాలు పొందుతారు. ఈనెల 17 నుంచి వచ్చేనెల 13 వరకూ 27 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో సత్యదీక్షలు చేపట్టాలని దేవస్థానం అధ్వర్యంలో ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏదైనా కారణాలతో 27 రోజులు దీక్ష చేపట్టలేని వారికి 18 రోజులు, 9 రోజుల దీక్షలు కూడా చేపట్టే అవకాశం ఉందని దేవస్థానం వైదిక కమిటీ సభ్యులు తెలిపారు. వారికి కూడా సమయ నిర్దేశ సూచనలు ఇప్పటికే జారీ చేసారు. 18 రోజులు దీక్ష చేపట్టేవాళ్ళు ఈనెల 26న, 9 రోజులు దీక్షకు వచ్చే నెల 4న మలాధారణ చేయాలి. దీక్షా విరమణ మాత్రం అందరూ వచ్చే నెల 13న ఉంటుందని వెల్లడించారు. సత్యదేవుని దీక్షలు చేపట్టాలనే ఆసక్తి ఉన్న ఏజెన్సీలోని 11 మండలాలకు చెందిన 600 మంది గిరిజనులకు సోమవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల.సుబ్బారావు దంపతులు సత్య దీక్ష మాలలు, వస్త్రములు, పూజ విధానపుస్తకాలను అడ్డతీగల పవనగిరి స్వామిజీ సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా ఈవో వీర్ల.సుబ్బారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతవాసులు ఈ మహాదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోష పరిణామమన్నారు. వీరికి సత్యదేవుని ప్రత్యేక దర్శనం, భోజన సదుపాయం, స్వామి ప్రసాదం అందజేస్తామన్నారు. గిరిజన ప్రాంతాలలో దేవస్థానం తరపున అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రచారం నిమిత్తం భక్తులకు పంచుటకు బ్రోచర్లను విడుదల చేసారు. కార్యక్రమంలో పవనగిరి స్వామీజీ, గిరిజనప్రాంత నాయకులు, దేవస్థానం సిబ్బంది తాటిపాక రాంజ్, పసుపులేటి మహేష్, దాసరి నరసింహారావు పాల్గొన్నారు.

# తగ్గించిన పన్నుల విధానాన్ని వినియోగించుకోవాలి



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 14:** పట్టణం లోని 20వ వార్డులోపన్నులు తగ్గింపు పై ప్రచార నిమిత్తం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పన్నుల తగ్గింపు అంశాలపై తణుకు 20 వార్డులో కూటమి నాయకులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది వార్డు పరిధిలో ర్యాలీగా నినాదాలు చేస్తూ వినియోగించే వస్తువుల పై పన్నుల ధరలు తగ్గాయో ఆ అంశాలకు చెందిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలకు తెలియజేశారు. పన్నులు తగ్గించటం ప్రజలకు ఉపయోకకరం అని పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ తాతపూడి మారుతీ రావు, గమిని రాము, విత్తనాల సాయి, త్రాసుల నాని, అడ్మిన్ సెక్రటరీ గణేష్, సుహేల్, సుభాని, శేఖర్, సులోచన, సోనీ, ఆర్.పి శ్రీదేవి, శేషవాని, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై మహా సంప్రోక్షణ

**లోక కల్యాణార్థం 15 వరకు సత్యదేవుని సన్నిధిలో వైదిక కార్యక్రమాలు**



**అన్నవరం, (మనసులో మాట) అక్టోబర్ 14:** అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో లోక కల్యాణార్థం సత్యదేవుని మహాసంప్రోక్షనాది కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 15వరకు మూడు రోజుల నిర్వహించే కార్యక్రమాల్లో దేవస్థానం ప్రధానార్చకులు కోట సుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారము ఆశ్వయుజ బహుళ సప్తమి రోజున దర్బారు మండపంలో ఉదయం 8.56 గంటలకు గణపతి పూజా. పుణ్యాహవచనము, పంచనవ్యప్రాశన, ఋత్విగ్వరుణలు, మంటపారాధనలు, కళశ స్థాపన ఇత్యాధి వైధిక కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల హెూమం అనంతరం శాంతి ప్రారంభించారు. 15న బుధవారం బుధవారం ఉదయం 11గంటలకు శాంతిహెూమం, పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగుస్తాయని ఆలయ ప్రధానార్చకులు కోట.సుబ్బయ్య తెలిపారు. సంప్రోక్షనాది కార్యక్రమాల్లో వేదపారాయణలు, మాన్యుసూక్తపారాయణ, చండీ పారాయణ, మహావైకుంఠ నారాయణోపనిషత్ పారాయణలు, హెూమం వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకుడు కోట.సుబ్బయ్య తెలిపారు.

# రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పల్లా సురేష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



**పిఠాపురం, (మనసులో మాట), అక్టోబరు 14:** పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిఠాపురంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న పల్లా సురేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్, తాడేపల్లి, అమరావతి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భముగా ఆర్ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిఠాపురం లో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరు కేశవరావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పల్లా సురేష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సహజంగా అందరిలో కలిసిపోయే మనిషి, ఎవరికి ఏ సహాయం కావాలన్నా తాను ముందు నిలబడే సురేష్ కుమార్ రాష్ట్ర స్థాయి పోస్టుకు ఎంపిక కావటం కళాశాలకు గర్వకారణమే కాక ఏపీ ఇంటర్మీడియట్ బోర్డు కు కూడా చాలా మంచి జరుగుతుందని, ఎంప్లాయిస్ సంక్షేమమే ధ్యేయంగా సురేష్ కుమార్ తన పదవికి వన్నె తేవాలని తన పూర్వ శిష్యుడు, ప్రస్తుత ఆఫీస్ హెడ్ పల్లా సురేష్ కుమార్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీని ప్రిన్సిపాల్ కోరారు.ఆయన సేవలు మరింత విస్తృత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షించారు,
కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో కల్తీ మద్యం ఆనవాళ్ళు లభించలేదు..

**- నాటుసారా తయారీ, అక్రమ విక్రయాల అరికట్టడంలో ప్రజా సహకారం ముఖ్యం**
**- జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సీహెచ్ లావణ్య**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 14:** రంగంపేట, కొవ్వూరు, నిడదవోలు, దేవరపల్లి, కోరుకొండ ప్రొహిబిషన్-ఎక్సైజ్ స్టేషన్లకు, జిల్లా ఎక్సైజు అధికారులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వచ్చి ఈ నెల 13న నకిలీ మద్యం అరికట్టాలంటూ వినతి పత్రాలు అందజేశారని జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి సీహెచ్ లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.
ఈ విషయమై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ద్వారా వివరాలు తెలియజేశామన్నారు. ప్రజారోగ్యం, సామాజిక శాంతి, భద్రత పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలు, నాటుసారా, కల్తీ కల్లు, అనుమతిలేని మద్యం విక్రయ కేంద్రాలపై నిరంతర దాడులు నిర్వహిస్తూ, వాటిలో పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలియజేశారు. జిల్లాలోని 7 ప్రొహిబిషన్- ఎక్సైజ్ స్టేషన్లు, ఈఎస్ టాస్క్ ఫోర్స్, ఎన్ ఫోర్స్ మెంట్ టీములు సమన్వయంతో అన్ని ఏ4 మద్యం షాపులు, బార్లు, పర్మిట్ రూములు, ఇండస్ట్రియల్ ఏరియాలు, పాడుబడ్డ భవనాలు, మారుమూల ప్రాంతాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో నకిలీ మద్యం తయారీ లేదా విక్రయాల కార్యకలాపాలు లేవని నిర్ధారణ అయిందన్నారు. ప్రొహిబిషన్ -ఎక్సైజ్ శాఖ నిరంతర పర్యవేక్షణలో జిల్లాలోని 138 మద్యం దుకాణాలు, 20 బార్లలో నాణ్యత తనిఖీలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు 574 శాంపిళ్లు సేకరించి, రీజనల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ల్యాబ్‌కు పంపగా ఎక్కడా కల్తీ మద్యం ఆనవాళ్లు లభించలేదని లావణ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో విడుదలైన "ఏపీ ఎక్సైజు సురక్ష" యాప్ ద్వారా మద్యం కొనుగోలు చేసే వారు బాటిల్ మూతపై ఉన్న సీల్ ను స్కాన్ చేసి, అది నిజమైనదా లేక నకిలీదా తెల్సుకోవచ్చు. నకిలీదని అనిపించిన పక్షంలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 14405 కి సమాచారం అందించగలరని ఆమె విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నాటుసారాయి తయారీ, అక్రమ విక్రయాల అరికట్టడంలో ప్రజల సహకారం అత్యవసరం. అనుమానాస్పద మద్యం తయారీ లేదా రవాణా గురించిన సమాచారం ఉన్నపక్షంలో సమీప ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌కి లేదా టోల్ ఫ్రీ నంబర్ 14405 కి తెలియ జేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటువంటి సమాచారం ఇచ్చిన వారి వివరాల విషయంలో గోప్యత పాటిస్తామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సీహెచ్ లావణ్య తెలియజేశారు.

## బదిలీపై వెళ్తున్న జేసీ రాహుల్ మీనాకు ఘన వీడ్కోలు..



**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 14:** రాజమహేంద్రవరం నగర పాలక సంస్థకు కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు జిల్లా అధికారి యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం రాత్రి కాకినాడ కలెక్టరేట్లో జేసీ రాహుల్ మీనా కు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జీ బిందు మాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ మనీష, ఆర్డీవోలు ఎస్ మల్లిబాబు, ఎం శ్రీరమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, ఇతర జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు ఈ సందర్భంగా రాహు మీనాను ఘనంగా సత్కరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా 16 నెలల పాటు ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు.

## వంట గ్యాస్ లీకై ముగ్గిరికి తీవ్ర గాయాలు..



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబర్ 14,** పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో ఓ ఇంట్లో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు వంట గ్యాస్ లీక్ అయి మంటలు చాలా రేగిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి, మల్లం గ్రామ నివాసి మల్లిపాముల వీర నాగేశ్వరరావు అతని భార్య నాగలక్ష్మి, సోదరుడు లోవరాజు తీవ్రంగా గాయపడ్డారు, సంఘటన ప్రాంతంలో మంటలను కొంతమేర అదుపు చేశారు, అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు, గాయపడ్డ క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్సులో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు..



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబర్ 14,** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో యూ కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది అన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వేల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించింది అని తెలియజేసారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11 న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగింది అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేడుకలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరగనున్నాయని ఈ సమావేశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటల పోటీలు నిర్వహించి వారికి అధికారులచే బహుమతులు అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.సారమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని , విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాలవైపు మరలకూడదని తెలియజేసారు, బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు, బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవలని చెప్పారు, ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి .దుర్గారాణి , ఐసిడియస్ సూపర్వైజర్ వి. సారమ్మ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.వి కృష్ణ మూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు ఎం. రమణమ్మ, ఎస్.ధనలక్ష్మి, సి.హెచ్ సత్యవతి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.




# అవసరమైతే నన్ను టార్గెట్ చేయండి..

## హర్షిత్ రాణాపై ట్రోలింగ్.. స్పందించిన గంభీర్

: త్వరలో ఆస్ట్రేలియా, భారత్ మధ్య 3 వన్డేలు, 5 టీ20ల సిరీస్ జరగనుంది. ఈ రెండు సిరీస్‌లకు టీమ్ఇండియా యువ పేసర్ హర్షిత్ రాణా ను ఎంపిక చేశారు. హర్షిత్ ప్రధాన కోచ్ గంభీర్ కావున కోచ్ తాలుకా ప్లేయర్ అని రెండు సిరీస్‌లకు ఎంపిక చేశారంటూ మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ విమర్శించాడు. సోషల్ మీడియాలోనూ రాణాను ట్రోల్ చేస్తున్నారు. వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసిన అనంతరం గంభీర్ విలేకరులతో మాట్లాడాడు. ఈ క్రమంలో హర్షిత్‌పై జరుగుతున్న ట్రోలింగ్ గురించి స్పందించాడు. 23 ఏళ్ల కుర్రాడిని టార్గెట్ చేయడం సిగ్గుచేటని, అవసరమైతే తనని లక్ష్యంగా చేసుకోవాలంటూ ఫైరయ్యాడు'యూట్యూబ్ ఛానల్‌ని నడపాలనుకొనే ఓ వ్యక్తి 23 ఏళ్ల కుర్రాడిని టార్గెట్ చేయడం సిగ్గుచేటు. సోషల్ మీడియాలోనూ ట్రోలింగ్ జరుగుతోంది. అలాంటివారి మనస్తత్వాన్ని ఊహించుకోండి. మీరు నన్ను టార్గెట్ చేయాలనుకుంటే చేసుకోండి. నేను దానిని హ్యాండిల్ చేస్తా. కానీ, మీ యూట్యూబ్ వ్యూస్ కోసం యువ ఆటగాడిని ట్రోల్ చేయడం సిగ్గుమాలిన చర్య. అతను తన సొంత అర్హతతో క్రికెట్ ఆడుతున్నాడు. ఇలాంటి యువ క్రికెటర్లను టార్గెట్ చేయకండి' అని గంభీర్ పేర్కొన్నాడరోహిత్ శర్మ,

విరాట్ కోహ్లి 2027 ప్రపంచ కప్ ఆడతారా? అని గంభీర్‌ను ప్రశ్నించగా.. "ప్రపంచ కప్‌నకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. కాబట్టి.. ఇప్పుడేం జరుగుతుంది అనే దాని గురించి ఆలోచించాలి. కోహ్లి, రోహిత్ నాణ్యమైన ఆటగాళ్లు. వీరిద్దరూ ఆస్ట్రేలియా పర్యటనలో రాణిస్తారని ఆశిస్తున్నాం' అని సమాధానమిచ్చాడు. ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్న రో-కో ద్వయం ఆసీస్‌తో ఈనెల 19 నుంచి జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికైన సంగతి తెలిసిందే. కంగారులతో టీ20 సిరీస్ అక్టోబర్ 29 నుంచి మొదలుకానుందిఆసీస్‌తో మూడు వన్డేలకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్ఐదు టీ20లకు భారత జట్టు: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్‌వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్, కుల్‌దీప్, హర్షిత్ రాణా, సంజు శాంసన్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.



## కోహ్లి మూడు మ్యాచ్‌ల్లో రెండు సెంచరీలు చేస్తాడు: హర్భజన్ సింగ్

: టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికినస్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి రోహిత్ శర్మ త్వరలో ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌తో రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ ఆడాలనుకుంటున్న రో-కో ద్వయానికి ఆసీస్ సిరీస్ కీలకం కానుంది. ఈ నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ (%ఝతీఎష్ఘుయిఝఅ ాఱఅస్త్రష్ట%) మాట్లాడాడు. రోహిత్ కోహ్లి ఆటను చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. ఫిట్‌నెస్ విషయంలో విరాట్‌కు తిరుగులేదన్నాడు.'కోహ్లి ఫిట్‌నెస్ గురించి ఎటువంటి ఆందోళన అవసరం లేదు. ఈ విషయంలో అతను ఎంతో పర్‌ఫెక్ట్. ప్రస్తుతం అతనితో కలిసి ఆడుతున్న వారిలో చాలా మంది కంటే ఫిట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లి ఫిటెస్ట్ ప్లేయర్ అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అతని ఆట కోసం ఎదురుచూస్తున్నా. విరాట్ మరింత కాలం వన్డేల్లో కొనసాగాలని కోరుకుంటున్నా. ఆస్ట్రేలియా కోహ్లికి ఇష్టమైన ప్రదేశం. అక్కడ టన్నుల కొద్దీ పరుగులు రాబట్టాడు. మరోసారి రాణిస్తాడని నమ్మకంగా ఉన్నా. మూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు సెంచరీలు చేస్తాడని ఆశిస్తున్నా. రోహిత్ కూడా మంచి ప్రదర్శన చేసి జట్టు విజయానికి తోడ్పడాలని కోరుకుంటున్నా' నని భజ్జీ పేర్కొన్నాడు.ఆస్ట్రేలియా గడ్డపై కోహ్లి 29 వన్డేలు ఆడిన విరాట్ 51.03 సగటుతో 1,327 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు, ఆరు అర్ధ శతకాలున్నాయి.

## అతడు టీమ్ఇండియా భవిష్యత్తు.. 'ధ్రువ్'తార అవుతాడా?

టీమ్ఇండియా (ఇటీవల అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన మొదటి మ్యాచ్‌లో ధ్రువ్ జురేల్ సెంచరీతో రాణించాడు. భారత జట్టు ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌లో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 162 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా 448/5 వద్ద తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తర్వాత తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ టీమ్ 146 పరుగులకే కుప్పకూలింది.సత్తా చాటి..ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా బ్యాటర్లు కేఎల్ రాహుల్ (100బీ 197 బంతుల్లో, 12 ఫోర్లు) ధ్రువ్ జురేల్ (125బీ 210 బంతుల్లో, 15 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (104బి, 176 బంతుల్లో, 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) సెంచరీలు చేయడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో ధ్రువ్ జురేల్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడికి టెస్ట్ కెరీర్‌లో ఇదే తొలి శతకం. రిషభ్ పంత్‌స్థానంలో జట్టులోకి



వచ్చిన ధ్రువ్ జురేల్.. సూపర్ సెంచరీతో సత్తా చాటాడు. అలాగే ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్‌గా నాలుగు క్యాచ్‌లు ఒడిసిపట్టాడు.పంత్ గైర్హాజరీలోఇటీవల ఇంగ్లాండ్‌తో అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీ సమయంలో రిషభ్‌పంత్ పాదానికి తీవ్ర గాయమైంది. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్యబృందం సూచించింది. దీంతో అతడు ఆసియా కప్‌లో పాల్గొనలేదు. ప్రస్తుతం వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లోనూ ఆడటం లేదు. అతడి స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్‌గా ధ్రువ్ జురేల్‌కు సెలెక్టర్లు అవకాశమిచ్చారు. పూర్తి ఆత్మవిశ్వాసంతో..వెస్టిండీస్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో జురేల్.. పూర్తి ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. తన ఇన్నింగ్స్‌లో మూడు అద్భుతమైన సిక్స్‌లు కూడా బాదాడు. ఇటీవలే ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్‌లు ఆడాడు. అవి అతడిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. కోచ్ గౌతమ్ గంభీర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రోత్సాహమూ జురేల్‌ను ముందుకునడిపిస్తున్నాయి. తనను తాను సిద్ధం చేసుకుంటూ.. టీమ్ఇండియా యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురేల్ తనను తాను సిద్ధం చేసుకుంటూ, పక్కా ప్రణాళికతో ముందుకుసాగుతున్నాడు. 'ప్రత్యర్థి జట్టు స్క్వాడ్‌ను పరిశీలించా. అందులో ఎంతమంది సీమర్లు, స్పిన్నర్లు ఉన్నారో గమనించా. వాళ్ల ప్లాన్ ఏమిటా.. అని ఆలోచించా. దానికి తగ్గట్లు నన్ను నేను సిద్ధం చేసుకుంటున్నా. సీనియర్ల విలువైన సలహాలు, సూచనలు తీసుకుంటున్నా. వాళ్ల అనుభవం నాకు మార్గనిర్దేశనం చేస్తోంది' అని ధ్రువ్‌జురేల్ వెస్టిండీస్‌తో మ్యాచ్‌కు ముందు అన్నాడు.ఆసీస్ టూర్‌కు ఎంపిక.అక్టోబర్ 19 నుంచి టీమ్ఇండియా ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. వన్డే జట్టుకు ధ్రువ్ జురేల్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. ఆసీస్ గడ్డపై అతడు వన్డేల్లోనూ రాణించి, నిలకడగా పరుగులు రాబట్టగలిగితే, భవిష్యత్తులో టీమ్ఇండియా స్టార్ క్రికెటర్‌గానూ ఎదిగే అద్భుత అవకాశముంది.ధ్రువ్ జురేల్ ఇప్పటివరకు టీమ్ఇండియా తరఫున 6 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 47.5 సగటుతో 380 పరుగులు చేశాడు. 4 టీ20ల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. వన్డే క్రికెట్‌లో అతడు ఇంకా అరంగేట్రం చేయాల్సిఉంది. 42 ఐపీఎల్ మ్యాచుల్లో 153.8 స్ట్రైక్ రేట్‌తో 680 పరుగులు చేశాడు.




## 17.2 ఓవర్లలో.. ముగిసిన లాంఛనం




దిల్లీ :ఓ లాంఛనం ముగిసింది. స్వల్ప లక్ష్యాన్ని పెద్దగా శ్రమపడకుండా ఛేదించిన టీమ్ఇండియా.. రెండో టెస్టులో వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా కాస్త పోరాడడం కరీబియన్ జట్టుకు ఊరటనిచ్చే విషయం. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇదే తొలి టెస్టు సిరీస్ విజయంనాటకీయతేమీ లేదు. అనుకున్నట్లే టీమ్ఇండియా ఆఖరి రోజు తేలికగా పని ముగించింది. చివరిదైన రెండో టెస్టులో 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై ఘనవిజయం సాధించింది. 121 పరుగుల స్వల్ప లక్ష్యఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 63/1తో ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్.. మరో రెండు వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కేఎల్ రాహుల్ (58 నాటౌట్‌బీ 108 బంతుల్లో 6ఐ4, 2ఐ6) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చేజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ 248 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ 390 పరుగులు చేసింది. జాన్ క్యాంప్‌బెల్ (115), షై హోప్ (103)ల అద్భుత పోరాటంతో మ్యాచ్‌ను విండీస్ అయిదో రోజుకు తీసుకెళ్లగలిగింది. కుల్‌దీప్ యాదవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. జడేజా 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా ఎంపికయ్యాడు. సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసినప్పటికీ ప్రపంచ టెస్టు ఛాంపియషిప్ టేబుల్‌లో టీమ్ఇండియా (61.9 శాతం) ఇప్పటికీ మూడో స్థానంలోనే ఉంది. సిరీస్‌లో భారత బ్యాటర్లు అయిదు శతకాలు చేశారు. అయితే టీమ్ఇండియాకు అసలు పరీక్ష వచ్చే నెలలో ఉంది. బలమైన దక్షిణాఫ్రికాతో నవంబరులో భారత్ సొంతగడ్డపై రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఆ సిరీస్‌కు ఫ్లాట్ పిచ్‌లను తయారు చేస్తారా.. స్పిన్‌కు బాగా అనుకూలించే వికెట్లు సిద్ధం చేస్తారా అన్నది ఆసక్తికరంఅలవోకగా..: గెలవాలంటే నాలుగో రోజు మరో 58 పరుగులు అవసరమైన టీమ్ఇండియా.. అలవోకగా పని పూర్తి చేసింది. రాహుల్ (ఓవర్‌నైట్ 25), సాయి సుదర్శన్ (ఓవర్‌నైట్ 30) ఉదయం ఇన్నింగ్స్‌ను కొనసాగించారు. సాయి సుదర్శన్ (39బీ 76 బంతుల్లో 5ఐ4) మరో 9 పరుగులు మాత్రమే జోడించి ఔటయ్యాడు. చేజ్ బౌలింగ్‌లో ఓ పేలవ డ్రైవ్ ఆడిన సుదర్శన్.. హోప్ అందుకున్న చక్కని క్యాచ్‌కు నిష్క్రమించాడు. ఇక కెప్టెన్ గిల్ (13) ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించాలనే తొందరను ప్రదర్శించాడు. చేజ్ ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. మరో బంతిని ముందుకొచ్చి ఆడి, గ్రీవ్స్ అందుకున్న కళ్లుచెదిరే క్యాచ్‌కు వెనుదిరిగాడు. రాహుల్ మాత్రం చాలా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. పియర్ ఓవర్లో లాంగాన్‌లో సిక్స్, స్క్వేర్ లెగ్‌లో ఫోర్ కొట్టిన అతడు.. వారికన్ బౌలింగ్‌లో స్లాగ్‌స్వీప్‌తో మిడ్‌వికెట్లోకి సిక్స్ దంచేశాడు. ధ్రువ్ జురెల్ (6 నాటౌట్)తో కలిసి రాహుల్ లక్ష్యాన్ని పూర్తి చేశాడు. లాంఛనాన్ని ముగించడానికి భారత్‌కు గంటకు కాస్త ఎక్కువ సమయం పట్టిందంతే. వెస్టిండీస్‌పై భారత్‌కు ఇది వరుసగా పదో టెస్టు విజయం.

భారత్ తొలి ఇన్నింగ్స్: 518/5 డిక్లేర్డ్

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 248

వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: 390

భారత్ రెండో ఇన్నింగ్స్: యశస్వి జైస్వాల్ (సి) ఫిలిప్ (బి) వారికన్ 8బీ రాహుల్ నాటౌట్ 58బీ సాయి సుదర్శన్ (సి) హోప్ (బి) చేజ్ 39బీ శుభ్‌మన్ గిల్ (సి) గ్రీవ్స్ (బి) చేజ్ 13బీ ధ్రువ్ జురెల్ నాటౌట్ 6బీ ఎక్స్‌ట్రాలు 0 మొత్తం: (35.2 ఓవర్లలో 3 వికెట్లకు) 124బీ వికెట్ల పతనం: 1-9, 2-88, 3-108బీ బౌలింగ్: సీల్స్ 3-0-14-0బీ వారికన్ 15.2-4-39-1బీ ఖారీ పియర్ 8-0-35-0బీ చేజ్ 9-2-36-2



## ప్రపంచకప్.. రెండున్నరేళ్లుంది

దిల్లీస్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనే పట్టుదలతో ఉన్నారు. కానీ ఆ టోర్నీలో ఆడిస్తామనే గ్యారెంటీ మాత్రం వాళ్లకు దక్కట్లేదు. టీమ్ఇండియా కోచ్ గంభీర్ కూడా రో-కో భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వడానికి నిరాకరించాడు. ప్రపంచకప్‌నకు ఇంకా 2.5 ఏళ్ల సమయముందని, వర్తమానంపై దృష్టిపెట్టడం అవసరమని అన్నాడు. "50 ఓవర్ల ప్రపంచకప్‌నకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. వర్తమానంలో ఉండడం చాలా ముఖ్యం. వాళ్లిద్దరు నాణ్యమైన ఆటగాళ్లు. ఆస్ట్రేలియా పర్యటనలో వాళ్ల అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుంది. రోహిత్, కోహ్లి అక్కడ విజయవంతమవుతారని ఆశిస్తున్నా" అని గంభీర్ చెప్పాడు. ఆ ఇద్దరు క్రికెటర్ల భవిష్యత్తు గురించి అడిగినప్పుడు అతడిలా స్పందించాడగిల్ పరీక్ష నెగ్గాడుకెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఇప్పటికే తన అతి పెద్ద పరీక్షను ఇంగ్లాండ్‌లో పాసయ్యాడని గంభీర్ అన్నాడు. సరైన పనులు చేయడం ద్వారా అతడు సహచరుల గౌరవాన్ని పొందుతున్నాడని చెప్పాడు. ఇటీవల వన్డే కెప్టెన్‌గా కూడా నియమితుడైన గిల్‌తో ఎలా వ్యవహరిస్తున్నారు అన్న ప్రశ్నకు గిల్ బదులిస్తూ.. "తాను తనలా ఉండేలా వీలు కల్పిస్తున్నా. గిల్‌ను టెస్టు కెప్టెన్ లేదా వన్డే కెప్టెన్‌ను చేయడం ద్వారా ఎవరూ అతడికి సహాయం చేయలేదు. కెప్టెన్సీకి అతడు సంపూర్ణ అర్హుడు. గిల్ ఎంతో కష్టపడ్డాడు. కెప్టెన్‌గా ఇప్పటికే తన అతి పెద్ద పరీక్షలో అతడు నెగ్గాడు. ఇంగ్లాండ్‌లో కఠిన పరిస్థితుల్లో అతడు జట్టును నడిపించాడు" అని అన్నాడు. "ఇంగ్లాండ్ పర్యటన ఎంతో కష్టమైంది. నాణ్యమైన ఇంగ్లాండ్ జట్టుతో రెండున్నర నెలల కాలంలో అయిదు టెస్టులు ఆడారు. ఇంతకంటే పెద్ద పరీక్ష గిల్‌కు ఏముంటుంది?" అని గంభీర్ చెప్పాడు. "కొన్నిసార్లు మనం ఒక్క కెప్టెన్ గురించి మాత్రమే మాట్లాడతాం. ఇంగ్లాండ్‌లో జట్టంతా కూడా గొప్పగా స్పందించింది. గిల్ కెప్టెన్సీతో పాటు అది కూడా చాలా ముఖ్యం" అని అన్నాడు. గిల్‌కు సహకరించడం కోసం మెంటల్ కండిషనింగ్ కోచ్ ఉండాలని కోరుకుంటున్నారా అన్న ప్రశ్నకు గంభీర్ సరదాగా స్పందించాడు. "అందరికన్నా ముందు నాకు ఆ కోచ్ అవసరం" అని అన్నాడుఆ ఆటగాళ్లు రంజీల్లో ఆడాదక్షిణాఫ్రికాతో సిరీస్‌కు ముందు టెస్టు స్పెషలిస్టులు బెంగళూరులోని సీఓఏలో శిక్షణ పొందే బదులు తమ తమ రాష్ట్రాల తరఫున రంజీ మ్యాచ్‌లు ఆడాలని కోరుకుంటున్నానని గంభీర్ అన్నాడు. దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ నవంబరు 14న కోల్‌కతాలో మొదలవుతుంది. ఆస్ట్రేలియాలో టీమ్ ఇండియా పరిమిత ఓవర్ల పర్యటన నవంబరు 9న ముగుస్తుంది. "సీఓఏకు వెళ్లి, అక్కడ నైపుణ్యం పెంచుకోవడంపై దృష్టి పెట్టడానికి బదులు టెస్టు స్పెషలిస్టులు దేశవాళీ క్రికెట్లో ఆడడం చాలా చాలా ముఖ్యం. వాళ్లు ఎంత ఎక్కువ ఆడితే జట్టుకు అంత మంచిది" అని గంభీర్ చెప్పాడు. ప్రస్తుతం భారత టెస్టు జట్టులో ఉండి, ఆస్ట్రేలియాకు వెళ్లబోని ఆటగాళ్లలో సాయి సుదర్శన్, జడేజా, రిజర్వ్ బ్యాటర్ పడిక్కల్, రిజర్వ్ వికెట్‌కీపర్ జగదీశన్ రంజీ ట్రోఫీలో ఆడతారని భావిస్తున్నారు. గాయం నుంచి కోలుకున్న పంత్ కూడా ఆడే అవకాశముంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఇప్పుడు దీపికాను సమర్థించడం అవసరమా షాలిని..?

%అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్‌గా కెరీర్‌ను ఆరంభించిన షాలిని పాండే ఎంట్రీతోనే అదరగొట్టింది. సౌత్‌లో అంతకు ముందు వరకు ఏ హీరోయిన్ పెట్టని లిప్ లాక్ సీన్స్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. షాలిని పాండే ఖచ్చితంగా బాలీవుడ్ పీస్ అంటూ చాలా మంది కామెంట్స్ చేశారు. అంతే కాకుండా సోషల్ మీడియాలో ఒక్కసారిగా ఆమెకు మంచి డిమాండ్ పెరిగింది. కానీ అర్జున్ రెడ్డి విజయం ఆమె కెరీర్‌ను టర్న్ చేయలేక పోయింది. ఆ సినిమా హిట్ అయింది, సినిమాలోని ఆమె పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆమె మాత్రం ఇండస్ట్రీలో బిజీ కాలేక పోయింది. అర్జున్ రెడ్డి వల్ల కొన్ని సినిమా ఆఫర్లు వచ్చాయి. కానీ అవి పెద్దగా ఆమె కెరీర్‌ను నిలబెట్టలేక పోయాయి. ప్రస్తుతం ఆఫర్ల కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడు తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో చర్చనీయాంశం అయ్యాయిదీపికా పదుకునే 8 గంటల పని నిబంధబాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే ఇండస్ట్రీలో హీరోయిన్స్ ఖచ్చితంగా 8 గంటల పని సమయం రూల్ ను పాటించాలని చెబుతూ వస్తుంది. ఆ రూల్ కారణంగానే దీపికా కొన్ని సినిమాలను సైతం వదులుకుంది అనే వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రభాస్‌తో సందీప్ వంగ దర్శకత్వంలో రూపొందుతున్న 'స్పిరిట్' సినిమాతో పాటు, ప్రభాస్ కల్కి 2 సినిమా నుంచి కూడా 8 గంటల వర్కింగ్ రూల్ కారణంగానే దీపికా తప్పుకుందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌ను లెక్కకు మించి గంటలు వర్క్ చేయిస్తున్నారు. అలా చేయడం వల్ల మానసిక సమస్యలు తలెత్తడంతో పాటు, ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే సినిమాల షూటింగ్ ను కేవలం 8 గంటలకు పరిమితం చేయాల్సిందే అంటూ ఆమె ఒక ఉద్యమంను మొదలు పెట్టిన విషయం తెల్సిందబాలీవుడ్ హీరోయిన్స్‌లో మారుదీపికా పదుకునే చెబుతున్న 8 గంటల షూటింగ్ ను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. ఇతర పనుల విషయంలో 8 గంటల సమయం అనేది వర్కౌట్ అవుతుంది. కానీ షూటింగ్ విషయంలో అలా సాధ్యం కాదని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 8 గంటల సమయంలో కనీసం రెండు నుంచి మూడు గంటల షూటింగ్ కూడా జరగదు అని, అందుకే ఎక్కువ సమయం విశ్రాంతిలోనే నటీనటులు ఉంటారు కనుక వారు 8 గంటల పని నిబంధన పాటించాల్సిన అవసరం లేదు అనేది చాలా మంది వాదన. కానీ హీరోయిన్ దీపికా పదుకునే మాత్రం తాను ఇప్పటికే ఆ నిబంధన పెట్టుకుని ప్రారంభించడం మొదలు పెట్టింది. ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్స్ సైతం ఆ నిబంధనను పాటించేందుకు సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. అందులో ఒకరుగా అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలిని పాండే నిలువబోతున్నాషాలిని పాండే వ్యాఖ్యలు సమర్థనీయం కాదఇటీవల షాలిని పాండే ఒక చిట్ చాట్‌లో మాట్లాడుతూ... తనకు దీపికా పదుకునే అంటే చాలా అభిమానం. స్కూల్ డేస్ నుంచి ఆమెను చూస్తూనే ఉన్నాను. ఆమెను హీరోయిన్‌గా చాలా అభిమానిస్తాను, అంతే కాకుండా ఆమెను వ్యక్తిగతంగా కూడా ఆరాధిస్తాను. అందుకే ఆమె తీసుకు వచ్చిన 8 గంటల పని సమయంను తాను సమర్థిస్తున్నాను. ఆమె తీసుకున్న నిర్ణయం అందరికీ ఉపయోగదాయకంగా తాను భావిస్తున్నాను అంది. అంతే కాకుండా కేవలం 8 గంటలు మాత్రమే వర్క్ చేస్తాను అని చెప్పడం ఆమె హక్కు, అది మానసిక ఆరోగ్యంను దెబ్బ తీయదు అని నేను నమ్ముతున్నాను. అందుకే నేను ఆ 8 గంటల పని సమయం నిబంధన పాటించడంలో తప్పు లేదు అనిపిస్తుందని చెప్పుకొచ్చింప్రతి మనిషికి విశ్రాంతి అవసరం అనేది ఆమె అభిప్రాయం. దాన్ని మనం సమర్థించాల్సిందే అని మరో నటి కొంకనా సేన్ శర్మ అన్నారు. పెద్దగా ఆఫర్లు లేని షాలిని పాండే ఈ సమయంలో 8 గంటల నిబంధన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇలా అయితే ఆఫర్లు ఎలా వస్తాయంటూ ఆమెను ప్రశ్నిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. మరి దీనికి షాలిని ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

## ఇంటిమేట్ సీన్లపై పేరెంట్స్ సలహా.. ఖంగుతిన్న సోనమ్ బజ్వా!



పంజాబీ బ్యూటీ సోనమ్ బజ్వా ముద్దు సన్నివేశాలపై తన పేరెంట్స్ స్పందించిన తీరును వెల్లడిస్తూ.. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ముద్దు సన్నివేశాలను చేయడానికి నేను నిరాకరించాను.సినిమా ఇండస్ట్రీలోకి వచ్చే చాలామంది హీరోయిన్లు కొన్ని కండిషన్లు పెట్టుకొని ఇండస్ట్రీకి వస్తారు. అయితే ఇండస్ట్రీకి వచ్చే ముందు తమ తల్లిదండ్రులు ఇంటిమేట్ సన్నివేశాలు, ముద్దు సన్నివేశాల్లో నటించకూడదు అని కండిషన్స్ పెడుతుంటారని చెబుతూ ఉంటారు. వారి పేరెంట్స్ కండిషన్స్ మేరకే సినిమాల్లో 'నో కిస్ పాలసీ' ని ఫాలో అవుతూ ఉంటామని చెబుతూ ఉంటారు. అంతేకాదు కొంతమంది పేరెంట్స్ ఏమీ అనకపోయినా అలాంటి ఇంటిమేట్ సన్నివేశాలలో చేసినప్పుడు పేరెంట్స్ తో కలిసి ఆ సినిమా చూస్తే ఎలా ఉంటుందోనని మొహమాటపడి అలాంటి సీన్స్ చేయడానికి ఒప్పుకోరు. అయితే వాళ్ళు పెట్టుకున్న కండిషన్ల వల్ల ఎన్నో హిట్ సినిమాలు కూడా మిస్ అవుతూ ఉంటారు. అయితే తాజాగా అలాంటి ఒక విషయం గురించే ప్రస్తావించింది నటి సోనమ్ బజ్వా.. కిస్ సీన్స్, ఇంటిమేట్ సన్నివేశాల గురించి తన పేరెంట్స్ స్పందించిన తీరుకి షాక్ అయ్యాను అంటూ అందరూ ఆశ్చర్యపోయే విషయం చెప్పింది.మరి ఇంతకీ ముద్దు సన్నివేశాలపై సోనమ్ బజ్వా ఏమన్నారో ఇప్పుడు తెలుసుకుందాం.పంజాబీ బ్యూటీ సోనమ్ బజ్వా ముద్దు సన్నివేశాలపై తన పేరెంట్స్ స్పందించిన తీరును వెల్లడిస్తూ.. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ముద్దు సన్నివేశాలను చేయడానికి నేను నిరాకరించాను.దానివల్ల ఎన్నో హిట్ సినిమాల్లో ఛాన్స్ వదిలేసుకున్నాను.సినిమాల్లోకి వచ్చినప్పుడే ఇలాంటి సీన్స్ చేయకూడదని ఫిక్స్ అయ్యాను. ఎందుకంటే మా పేరెంట్స్ తో కలిసి ఆ సినిమాలు చూసినప్పుడు అలాంటి ఇంటిమేట్ సీన్స్ వస్తే కాస్త అసౌకర్యంగా ఉంటుందని ముందే ఆ సీన్స్ చేయకూడదని కొన్ని సినిమాలు రిజెక్ట్ చేశాను. అయితే ఈ కారణంగా ఎన్నో పెద్ద సినిమాల్లో ఛాన్స్ మిస్ చేసుకున్న తర్వాత ఒకసారి మా పేరెంట్స్ తో ఈ విషయం గురించి చర్చించినప్పుడు "ఇదంతా యాక్టింగ్ లో భాగమే.. నటిగా రాణించాలంటే ప్రతి ఒక్క సీన్ చేయగలగాలి.అందులో పెద్ద తప్పేముంది" అని స్పందించారు. వాళ్ళ రియాక్షన్ కి నేను కూడా షాక్ అయ్యానువాళ్లను బాధపెడుతుంది అనే కారణంతో నేను ఇన్ని సంవత్సరాలుగా ఎన్నో సినిమాలు మిస్ చేసుకున్నాను అని అనిపించింది. అయితే ఇలాంటి సీన్స్ ఒప్పుకోక పోవడానికి నా పేరెంట్స్ తో పాటు పంజాబీ ప్రేక్షకులు ఏమనుకుంటారో అని కూడా భయం ఉండేది. బాలీవుడ్ లో ఎన్నో పెద్ద సినిమాల్లో ఆఫర్స్ వచ్చాయి.కానీ వాటిలో కిస్ సన్నివేశాలు ఉండేవి.అలాంటి సన్నివేశాల్లో నటిస్తే పంజాబ్ ప్రేక్షకులు నన్ను అంగీకరిస్తారా.. ఒకవేళ ఆ సీన్స్ చేస్తే కుటుంబ కథా ప్రేక్షకులు నన్ను తిట్టుకుంటారు కావచ్చు అని నాకు నేనే ఫీల్ అయ్యి చాలా పెద్ద పెద్ద సినిమాల్లో అవకాశాలు మిస్ చేసుకున్నాను.ఆ తర్వాత నా పేరెంట్స్ రియాక్షన్ చూసి మంచి ఛాన్స్ మిస్ చేసుకున్నానని బాధపడ్డాను. అంటూ పంజాబీ బ్యూటీ సోనమ్ బజ్వా చెప్పుకొచ్చిందిసోనమ్ బజ్వా పంజాబ్, హిందీ సినిమాల్లోనే కాకుండా తెలుగులో కూడా కొన్ని సినిమాలు చేసింది. అలా అక్కినేని సుశాంత్ నటించిన ఆటాడుకుందాం రా సినిమాతో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత దగ్గుబాటి వెంకటేష్ తో బాబు బంగారం సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో మెరిసింది. ఇక చివరిగా సోనమ్ బజ్వా హౌస్ ఫుల్ 5 అనే సినిమాలో కనిపించింది. ప్రస్తుతం హర్షవర్ధన్ రాణే తో కలిసి 'ఏక్ దివానీ కి దివానియత్' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సోనమ్ బజ్వా తన వ్యక్తిగత విషయాలని పంచుకుంది.

## మీసాల పిల్లతో అదరగొట్టిన మెగాస్టార్




సాంగ్ లో భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, ఉదిత్ నారాయణ, శ్వేతా మోహన్ వాయిస్, భాస్కర భట్ల సాహిత్యం అన్నీ అదిరిపోయాయి.మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా సినిమాల్లో మన శంకరవరప్రసాద్ గారు ఒకటి. టాలీవుడ హిట్ మిషన్ అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా నయనతార ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా మన శంకరవరప్రసాద్ గారు ప్రేక్షకుల ముందుకు రానుండగా, అప్పుడే చిత్ర ప్రమోషన్స్ ను మేకర్స్ వేగవంతం చేశారుమీసాల పిల్ల ప్రోమోకు అదిరిపోయే రెస్పాన్స్ఆల్రెడీ రిలీజైన పోస్టర్లు, ఫస్ట్ లుక్, గ్లింప్స్ మెగా ఫ్యాన్స్ తో పాటూ సాధారణ ఆడియన్స్ ను కూడా విపరీతంగా ఆకట్టుకోగా, రీసెంట్ గా దసరా సందర్భంగా మీసాల పిల్ల అనే ఫస్ట్ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. ఆ ప్రోమోకు కూడా ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ రాగా, ఇప్పుడు మేకర్స్ మీసాల పిల్ల ఫుల్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారుమరోసారి అదరగొట్టిన భీమ్సాంగ్ లో భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, ఉదిత్ నారాయణ, శ్వేతా మోహన్ వాయిస్, భాస్కర భట్ల సాహిత్యం అన్నీ అదిరిపోయాయి. విజువల్స్ కూడా చాలా బావున్నాయి. సాంగ్ విన్నాక సినిమాలో చిరంజీవి, నయనతార భార్యాభర్తలుగా కనిపించనున్నారని అర్థమవుతుంది. తనపై అలిగిన నయనతారను బుజ్జగించే సందర్భంలో ఈ సాంగ్ ను తెరకెక్కించినట్టు తెలుస్తోందివింటేజ్ గ్రేస్ తో చిరసాంగ్ లో మెగాస్టార్ ఎంతో ఈజ్ తో మరింత గ్రేస్ తో స్టెప్పులేయగా, ఆయన వేసిన స్టెప్పులు వింటేజ్ చిరూని గుర్తుకు తెస్తున్నాయి. ఫ్యామిలీ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమాలో చిరూ క్యారెక్టర్ గ్యాంగ్‌లీడర్, ఘరానా బుల్లోడు సినిమాల తరహాలో ఉండనుందని ఆల్రెడీ టాక్ వినిపిస్తోంది. చాలా రోజుల తర్వాత ఉదిత్ నారాయణ, చిరూ కాంబినేషన్ లో వచ్చిన పాట ఇది. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ రాగా ఇప్పుడు వచ్చిన మీసాల పిల్ల కూడా ఆ లిస్ట్ లో నిలుస్తుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని పాట విన్నాక కచ్చితంగా చెప్పొచ్చుఅప్పుడు రమణ గోగుల.. ఇప్పుడు ఉదిత్..ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ సినిమాను అందుకున్న అనిల్ రావిపూడి నెక్ట్స్ ఇయర్ సంక్రాంతికి భారీ ప్లానే వేసి, అందులో భాగంగానే చాలా ముందుగానే సినిమాకు ప్రమోషన్స్ ను మొదలుపెట్టారు. ఇక భీమ్స్ విషయానికొస్తే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తన సత్తా ఏంటో మొదటి సాంగ్ తోనే నిరూపించుకున్నారు. గోదారి గట్టు మీద పాట కోసం చాలా కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న రమణ గోగులను తీసుకొచ్చిన భీమ్స్- అనిల్, ఇప్పుడీ సినిమా కోసం ఉదిత్ నారాయణ ను రంగంలోకి దింపి, ఈసారి కూడా మొదటి పాటతోనే తన నుంచి ఏ రేంజ్ ఆల్బమ్ రాబోతుందో ముందుగానే క్లారిటీ ఇచ్చారు. చూస్తుంటే చిరూ కి కూడా భీమ్స్ సంక్రాంతికి వస్తున్నాం



## ఏంటీ ఏజెంట్ మిర్చి?

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో దూసుకెళ్తోంది హీరోయిన్ శ్రీలీల. స్టార్స్, టాప్ హీరోల సరసన నటిస్తూ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్‌గా ఉన్న శ్రీలీలకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ ఉంది. అయితే, ఈ యువ కథానాయకి ఇప్పుడు అభిమానులు సంభ్రమాశ్చర్యానికి గురయ్యే సర్‌ప్రైజ్ ఇచ్చింది. తాజాగా శ్రీలీల సోషల్‌మీడియా వేదికగా ఓ క్రేజీ పోస్టర్‌ను పంచుకుంది.అందులో ఈ బ్యూటీ 'ఏజెంట్ మిర్చి' అనే సరికొత్త స్టన్నింగ్ లుక్‌లో కనిపిస్తోంది. స్టలిష్ బ్లాక్ అవుట్‌ఫిట్, కూల్ గాగుల్స్, చేతిలో గన్‌తో ఉన్న శ్రీలీల.. ఇందులో మునుపెన్నడూ కనిపించని లుక్‌లో కట్టిపడేస్తోంది. అయితే, అక్టోబర్ 19న అసలు సీక్రెట్ రివీల్ అవుతుందంటూ వ్యాఖ్యను జోడించింది శ్రీలీల. అభిమానులు ఇది కొత్త సినిమా పోస్టరా..? లేక, వెబ్‌సిరీస్ ప్రమోషనా..? అంటూ కామెంట్ బాక్స్‌లో గెస్ గేమ్ ఆరంభించేశారు.ఇది మరో హిందీ ప్రాజెక్టా.. ఏదైనా ఓటీటీ షోనో తెలియక తికమక పడుతున్న వారంతా మిగతా వివరాల కోసం అక్టోబర్ 19 వరకు ఆగాల్సిందేనని తెలుస్తోంది. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె రవితేజ సరసన నటిస్తున్న 'మాస్ జాతర' ఈ నెల 31 విడుదల కావాల్సి ఉంది. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఇంకా తమిళంలో శివ కార్తికేయన్‌తో 'పరాశక్తి', బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్‌తో మరో సినిమాలో నటిస్తోంది. రెడ్ డ్రెస్‌లో మెరుపులు కురిపిస్తోంఈసారి రియా రెడ్ డ్రెస్‌లో అందంగా కనిపించింది. క్లీ వేజ్ షో చేస్తూ, నడుము అందాలను చూపించడం ద్వారా రియా చూపు తిప్పనివ్వడం లేదు%తెలుగు సినిమా 'తూనీగా తునీగా'తో ఇండస్ట్రీకి పరిచయం అయిన రియా చక్రవర్తి బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తున్న సమయంలో అనూహ్యంగా హీరో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం కారణంగా కెరీర్ తలకిందులు అయింది. రియా చక్రవర్తి ఆ కేసు కారణంగా దాదాపు మూడు నాలుగు ఏళ్ల ఇండస్ట్రీలో కనిపించలేదు. తిరిగి ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా సోషల్ మీడియాలో మునుపటి ఉత్సాహంతో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. ఇటీవల వరుసగా రియా చక్రవర్తి ఫోటో షూట్స్ గురించి సోషల్ మీడియాలో చర్చ జరుగుతున్న విషయం తెల్సిందే. ఇటీవలే మనం కూడా ఆమె అందాల ఆరబోత ఫోటోల గురించి మాట్లాడుకున్నాం. ఇంతలో మరోసారి తన అందమైన ఫోటో షూట్ కారణంగా రియా చక్రవర్తి సోషల్ మీడియాలో, వార్తల్లో నిలిచింది.రెడ్ డ్రెస్‌లో అందాల రియా చక్రవర్తిఈసారి రియా రెడ్ డ్రెస్‌లో అందంగా కనిపించింది. క్లీ వేజ్ షో చేస్తూ, నడుము అందాలను చూపించడం ద్వారా రియా చూపు తిప్పనివ్వడం లేదు. రెడ్ డ్రెస్‌లో నెటిజన్స్ హృదయాల్లో మెరుపులు మెరిపిస్తున్న ఈ అమ్మడు సినిమాల్లో ఖచ్చితంగా గట్టి రీ ఎంట్రీ ఇవ్వడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇలాంటి అందమైన ఫోటోలను ఫిల్మ్ మేకర్స్ చూస్తే గతంతో సంబంధం లేకుండా ఖచ్చితంగా వరుస సినిమా ఆఫర్లు ఇవ్వడం ఖాయం అని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఆ సంఘటన జరిగి ఉండకుంటే ఖచ్చితంగా బాలీవుడ్‌లో ఇప్పటి వరకు టాప్ హీరోయిన్స్ జాబితాలో నిలిచేది అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి రియా చక్రవర్తి రెడ్ హాట్ డ్రెస్ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారుసుశాంత్ సింగ్ రాజ్‌పూత్ మృతితో...ఈ అందాల ఫోటో షూట్‌ను నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. ఫోటోలకు వేలల్లో లైక్స్ కొడుతున్నారు. సన్నగా నాజూకుగా ఉన్న రియా చక్రవర్తి ఇప్పటికీ యంగ్ హీరోలకు జోడీగా నటించేంత అందంగా, స్లిమ్‌గా, చిన్న ఏజ్ అమ్మాయిగా కనిపిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## అవతార్ 3: రిలీజ్ కు ముందు ఓ దెబ్బ.. ఏం పర్లేదు!



గ్లోబల్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ క్రియేట్ చేసిన 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' సినిమాను, రాబోయే 'ఫైర్ అండ్ యాష్' కోసం బజ్ పెంచడానికి డిస్నీ మళ్లీ థియేటర్లలోకి తీసుకురావడం పెద్ద ప్లానే. కానీ, ఈ రీ రిలీజ్ కనీసం 5 కోట్లు కూడా కలెక్ట్ చేయలేక ఘోరంగా ఫ్లాప్ అయ్యిందనే కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఫెయిల్యూర్ చూసి, డిసెంబర్ రిలీజ్ పై టెన్షన్ పడాల్సిన అవసరం లేదని చెప్పవచ్చు. ఎందుకంటే, ప్రేక్షకులు అంత త్వరగా, అంటే సినిమా చూసి కేవలం మూడేళ్లు మాత్రమే అయిన తర్వాత, మళ్లీ అదే విజువల్స్ కోసం థియేటర్‌కు రారనేది సింపుల్ లాజిక్. ఈ రీ రిలీజ్ అనేది కేవలం ప్రమోషనల్ టూల్ మాత్రవేరీ రిలీజ్ ఎందుకు వర్కౌట్ కాలేదురీ రిలీజ్ వర్కౌట్ కాకపోవడానికి ప్రధాన కారణం.. ఇది మరీ త్వరగా రావడం. ఒక క్లాసిక్ సినిమా అయితే, మళ్లీ చూడాలనే ఆసక్తి ఉంటుంది. కానీ, 'అవతార్ 2' విజువల్స్ అందరి మనసుల్లో ఇంకా ఫ్రెష్‌గా ఉన్నాయి. అందుకే, కొన్ని అన్‌సీన్ క్లిప్స్ ఉన్నా, 200 పెట్టి మళ్లీ థియేటర్‌కు వెళ్లాలనే ఆసక్తి ప్రేక్షకులకు కలగలేదు. అందుకే ఈ రీ రిలీజ్ ప్రభావం.. రాబోయే 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా కలెక్షన్లపై ఏమాత్రం చూపకపోవచ్చు. ఎందుకంటే, రాబోయేది పూర్తిగా కొత్త కంటెంట్‌జక్కన్నతో ప్లానింగ్‌డిస్నీ ఇప్పుడు కొత్త సినిమా కోసం మార్కెట్ స్ట్రాటజీని పక్కాగా సిద్ధం చేస్తోందనేది తాజా సమాచారం. 'ఫైర్ అండ్ యాష్' ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ఇండియాలో నెవ్వర్ బిఫోర్ అనేలా స్క్రీన్ కౌంట్ పెంచుతున్నారు. దీనికి తోడుగా, రాజమౌళి లాంటి గ్లోబల్ డైరెక్టర్‌ను ప్రమోషన్స్‌లో వాడుకునే అవకాశం ఉంది. %వారావీదీ%29 (మహేష్ బాబు-రాజమౌళి) సినిమా టీజర్‌ను లేదా ఏదైనా ఎక్స్‌క్లూజివ్ ఫుటేజ్‌ను ఈ సినిమాతో జత చేసి, హైప్ క్రియేట్ చేయాలని చూస్తున్నారురాజమౌళి స్వయంగా జేమ్స్ కామెరూన్‌తో కలిసి సినిమాను ప్రమోట్ చేసే అవకాశం ఉంది. జక్కన్న బ్రాండ్ ఇమేజ్, అవతార్ ఫ్రాంచైజ్ క్రేజ్‌ను తిరిగి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించవచ్చు. ఎలా చూసుకున్నా, ఈ రీ రిలీజ్ ఫెయిల్యూర్ అనేది రాబోయే సినిమా విజయాన్ని అస్సలు దెబ్బతీయదుఫైనల్ పాయింట్ ఏంటంటే, 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమాకు టాక్ బాగుంటే, కలెక్షన్లు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*